RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :155 సోమవారం , సెప్టెంబర్ 22, 2025, పేజీలు -20 వెల :5/-




### రేపటి నుంచి గ్రూప్ 2

## సర్టిఫికెట్ వెరిఫికేషన్

### షెడ్యూల్ ప్రకటించిన టిజిపిఎస్సి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) రాష్ట్రంలో గ్రూప్ 2 పోస్టులకు నాలుగో విడత సర్టిఫికెట్ వెరిఫికేషన్ తేదీలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ నెల 23, 24, 25 తేదీలలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నాంపల్లిలోని సురవరం ప్రతాప్‌రెడ్డి వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు కమిషన్ తెలిపింది. అభ్యర్థులకు ఏదైనా సమస్యలు ఉంటే ఈ నెల 25న రిజర్వ్ డే ఉంటుందని పేర్కొంది. ఎంపికైన అభ్యర్థుల జాబితాను, అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ మెటీరియల్‌ను కమిషన్ వెబ్‌సైట్ https://www.tspsc.gov.in లో అందుబాటులో ఉంచినట్లు తెలిపింది.

### వేయి స్తంభాల గుడిలో

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు




డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభించారు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) వరంగల్ వెయ్యి స్తంభాల ఆలయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పూల జాతరకు భారీగా మహిళలు తరలివచ్చారు. బతుకమ్మ సంబరాల నేపథ్యంలో అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రకృతి పండగ బతుకమ్మని.. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని కోరుకుంటున్నాని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మహిళలు దీవించాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమంలో అందరినీ ఏకం చేసింది బతుకమ్మ పండుగ అని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. 'గతంలో మన సంస్కృతిని గుర్తించలేదు, ధ్వంసం చేశారు. బతుకమ్మకు రెండు వందల ఏళ్ల చరిత్ర ఉంది' అని జూపల్లి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని మహిళలు దీవించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. మహిళలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తోందని తెలిపారు. - మిగతా2లో

### ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపునకు

## తెలంగాణ వ్యతిరేకం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపునకు తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకమని తెలంగాణ ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఆల్మట్టి డ్యాం పై సుప్రీంకోర్టులో కేసు నడుస్తుందని చెప్పిన ఉత్తమ్.. ఢిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యాం పెంపుపై వ్యతిరేకమని వాదనలు వినిపిస్తానని 2లో

### బిఆర్ఎస్ కూలిపోయే కాళేశ్వరం కట్టింది ఉత్తమ్

ఆల్మట్టి డ్యామ్‌పై ఢిల్లీకి వెళ్లి వాదనలు వినిపిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లో ఆయన పర్యటించారు. పాలకవీడు మండలంలో జవహార్ జాన్‌పహాడ్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. - మిగతా2లో

### ఆర్ఆర్ఆర్ భూ నిర్వాసితులకు

## అండగా ఉంటాం : కోదండరాం




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) భూ నిర్వాసితులకు తమ పార్టీ అండగా ఉంటుందని టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అన్నారు. ఆదివారం ఆర్ఆర్ఆర్ భూ నిర్వాసితులు హైదరాబాద్‌లోని టిజెఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంను కలిసి తమకు అండగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వారు కోదండరాంకు వినతిపత్రాన్ని సమర్పించారు. నష్టపోతున్నారని తెలిపారు. వారిని ఉద్దేశించి కోదండరాం మాట్లాడుతూ భూ నిర్వాసితులకు తమ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. → - మిగతా2లో

## దేశ ప్రజలకు ప్రధాని గుడ్ న్యూస్

## జిఎస్టితో 'వన్ నేషన్–వన్ ట్యాక్స్' కల సాకారం

- ఇక జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం
- జిఎస్‌టి సంస్కరణలతో వృద్ధి వేగవంతం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) సోమవారం నుంచి కొత్త జిఎస్‌టి శ్లాబ్ రేట్లు అందుబాటులోకి రానున్న వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. తన ప్రసంగంలో ఆయన మొదటిగా దేశ ప్రజలకు దేవీ నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు. "రేపటి నుంచి కొత్త చరిత్ర ప్రారంభం అవుతుంది. రేపటి నుంచి జిఎస్టి ఉత్సవ్ ప్రారంభం అవుతుంది. జిఎస్టి మార్పులతో పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరిగింది. దేశమంతా సంతోషపడే జిఎస్టి సంస్కరణలు అమల్లోకి వస్తున్నాయి. జిఎస్టి 2.0 సంస్కరణలు భారత వృద్ధిరేటుకు మరింత ఊతమిస్తాయి. కొత్త జిఎస్టి వల్ల ఉత్పత్తిదారులకు, వినియోదారులకు ఇద్దరికీ ప్రయోజనమే. జిఎస్టి సంస్కరణలు ఆత్మ నిర్భర్ భారత్‌కు ఊతమిస్తాయి. జిఎస్టి సంస్కరణలతో పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుంది" అని మోడీ అన్నారు. గతంలో దేశంలో రకరకాల పేర్లతో ఎన్నో పన్నులు ఉండేవని ప్రధాని మోడీ అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని రకాల పన్నులను రద్దు చేసి జిఎస్టిని తీసుకువచ్చామని పేర్కొన్నారు. "జిఎస్టి సంస్కరణలతో ప్రజల పొదుపు పెరుగుతుంది. ప్రజలను గందరగోళం నుంచి జిఎస్టి బయటపడేసింది. పన్నుల సంస్కరణలతో వృద్ధిరేటు స్థిరంగా కొనసాగుతోంది.- మిగతా2లో



### కెఎ పాల్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కెఎ పాల్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. తనను లైంగికంగా వేధించాడంటూ కెఎ పాల్ పై ఓ యువతి పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. నైట్ షిఫ్ట్‌లో పని చేస్తున్నప్పుడు తనని అసభ్యకరంగా తాకాడని యువతి ఫిర్యాదులో పేర్కొంది. వాట్సాప్‌లోనూ అసభ్యకర మెసేజ్‌లు పంపాడంటూ స్క్రీన్‌షాట్స్ అందజేయడంతో పాటు ఆధారాలతో షీ–టీమ్‌ని ఆమె సంప్రదించింది. యువతి ఇచ్చిన ఆధారాలతో పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. గత 15 రోజులుగా బాధితురాలు అమెరికన్ కో–ఆర్డినేటర్‌గా కెఎ పాల్ వద్ద పని చేస్తున్నారు.

### గాజులరామారంలో 275 ఎకరాల భూమిని

## స్వాధీనం చేసుకున్నాం: రంగానాథ్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలను తొలగిస్తున్నామని హైడ్రా కమిషనర్ రంగానాథ్ తెలిపారు. రెవెన్యూ అధికారులు, పోలీసుల సాయంతో ఆక్రమణలు తొలగించామని, రూ.13 వేల కోట్లకు పైగా విలువు ఉన్న 275 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు. 2లో




### గాజులరామారంలో భూకబ్జా చేసింది ఎంఎల్ఎ వివేకానందనే: కూన శ్రీశైలం గౌడ్

వివరాలు2లో

### రెయిన్ ఎలర్ట్.. భాగ్యనగరంలో దంచికొడుతున్న వర్షం




(తెలంగాణపత్రికప్రతినిధి)

భాగ్యనగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది. ఓయూ, తార్నాక, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో వాన కురుస్తోంది. ఉరుములు, మెరుపులతో కూడిన వాన - మిగతా2లో




### ఎవరి ఆంక్షలకు భయపడేది లేదు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) మనం తెలంగాణ వాళ్లమని.. ఎవరి ఆంక్షలకు భయపడేది లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఎర్కొన్నారు. ఎవరికీ ఈ అడ్డా జాగీరు కాదని చెప్పుకొచ్చారు. ఈ నా జన్మభూమి భవిష్యత్తులో కర్మ భూమి కావచ్చని పేర్కొన్నారు. సిద్దిపేట రావాలంటే కొందరు ఇదేదో ప్రైవేట్ ప్రాపర్టీగా, కేజీఎఫ్ అడ్డాగా భావిస్తున్నారని తెలిపారు. చింతమడక కేసీఆర్‌ను కన్న గడ్డ అని.. ఇక్కడ ఎవరి ఆంక్షలు చెల్లవని చెప్పుకొచ్చారు. 2లో



### వరద బాధితులకు సాయం అందించడంలో

## ప్రభుత్వం విఫలం: హరీష్ రావు

### సీఎం రేవంత్ బరితెగించి మాట్లాడుతున్నారు



(తెలంగాణపత్రిక ప్రతినిధి) వరద బాధితులకు సాయం అందించడంలో రేవంత్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రాంగోపాల్ పేట్‌లోని వరద ప్రాం తాల్లో హరీష్ రావు పర్యటించారు. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో వరదముంపుకు గురైన 1500 కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరి ఆయన హెూదాను తగ్గించే విధంగా ఉందని, వరద బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. - మిగతా2లో

### కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశంసల జల్లు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: కరెంట్ బిల్లుల భారం నుంచి విముక్తి కలిగిస్తూ పేద బడుగు బలహీన వర్గాల జీవనంలో వెలుగులు నింపుతున్న ఉచిత కరెంటు పథకం తో ప్రజలు ఆనందభాష్పాలు కారుస్తున్నారు ప్రతి ఇంటిని వెలుగులతో ముంచెత్తిన ఈ చారిత్రాత్మక నిర్ణయం వల్ల కూలీలు రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు నూతన ఆశలతో ముందుకు సాగుతున్నారు.ఉచిత కరెంటు అందించడంతో తమ పాలన పేదల సంక్షేమం కోసం అనే విషయాన్ని మరోసారి చాటిచెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం - మిగతా2లో

### ఇందిరమ్మ చీరలతో

## సిరిసిల్ల నేతన్నలు బిజీ బిజీగా

తెలంగాణ పత్రిక ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ కానుకగా ప్రతి ఆడబిడ్డకు రెండు చీరలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించడంతో సిరిసిల్ల నేతన్నలు తొందరగా ప్రభుత్వానికి ఇచ్చిన ఆర్డర్లను అప్పజెప్పాలనే ప్రయత్నంలో బిజీ బిజీగా డే నైట్ వర్క్ ప్రతి ఇంట్లో చకచకా పవర్ లూమ్స్ చప్పుడు రాత్రింబవళ్లు కష్టపడి చీరలు నేస్తూ ప్రతి నెల నేతన్నలు ఆదాయం 25000 వేలకు పైననే సంపాదించుకుంటున్నారు. - మిగతా2లో



## బిఆర్ఎస్ కూలిపోయే కాళేశ్వరం కట్టింది

**-మొదటిపేజీ తరువాయి:** ఆల్మట్టి డ్యామ్‌పై ఢిల్లీకి వెళ్లి వాదనలు వినిపిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లో ఆయన పర్యటించారు. పాలకవీడు మండలంలో జవహర్ జాన్‌పహాడ్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకమని అన్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో కూలిపోయే కాళేశ్వరం కట్టారని పేర్కొన్నారు. దీనిపై విచారణ జరుగుతోందని.. అది పూర్తయ్యాక చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ వాటా సాధించి తీరుతామని స్పష్టం చేశారు.

## ఆర్ఆర్ఆర్ భూ నిర్వాసితులకు అండగా ఉంటాం: కోదండరాం

**-మొదటిపేజీ తరువాయి:** ఈ కార్యక్రమంలో టిజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పల్లె వినయ్ కుమార్, ఆశప్ప, భూ నిర్వాసితుల నాయకులు భీమగాని మహేష్ గౌడ్, పల్లె శేఖర్ రెడ్డి, పల్లె పుష్పారెడ్డి, గుండె మల్లేశం, సుర్వి రాజు, నడికుడి అంజయ్య, బద్దుల వెంకటేష్, వర్ధన్ నాగార్జున, గంట కృష్ణారెడ్డి, గుండె జంగయ్య, గాజుల భగత్, భాస్కర్ రెడ్డి, సుర్కంటి కార్తీక్ రెడ్డి, వడ్డేపల్లి స్వామి, సుర్కంటి శశికళ, చంద్రకళ, పల్లె పుల్లారెడ్డి, కొలను మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశంసల జల్లు

**-మొదటిపేజీ తరువాయి:** కరెంట్ బిల్లుల భారం నుంచి విముక్తి కలిగిస్తూ పేద బడుగు బలహీన వర్గాల జీవనంలో వెలుగులు నింపుతున్న ఉచిత కరెంటు పథకం తో ప్రజలు ఆనందభాష్పాలు కారుస్తున్నారు ప్రతి ఇంటిని వెలుగులతో ముంచెత్తిన ఈ చారిత్రాత్మక నిర్ణయం వల్ల కూలీలు రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారులు నూతన ఆశలతో ముందుకు సాగుతున్నారు. ఉచిత కరెంటు అందించడంతో తమ పాలన పేదల సంక్షేమం కోసం అనే విషయాన్ని మరోసారి చాటిచెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రశంసల జల్లు కురుస్తోంది. కరెంట్ బిల్లు చెల్లించాలన్న భయం లేకుండా జీవితం సుఖంగా సాగుతోంది. మాకు అండగా నిలిచిన రేవంత్ రెడ్డి సర్కార్ నిజమైన ప్రజా ప్రభుత్వం అంటూ ప్రజలు కృతజ్ఞతలతో కేరింతలు కొడుతున్నారు. పేదల గృహాల్లో వెలుగులు నింపిన ఉచిత కరెంటు ప్రతి కుటుంబం హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ సర్కార్ కు బ్రహ్మరథం పడుతున్న తెలంగాణ ప్రజలు.

## ఇందిరమ్మ చీరలతో సిరిసిల్ల నేతన్నలు బిజీ బిజీగా

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ కానుకగా ప్రతి ఆడబిడ్డకు రెండు చీరలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించడంతో సిరిసిల్ల నేతన్నలు తొందరగా ప్రభుత్వానికి ఇచ్చిన ఆర్డర్లను అప్పజెప్పాలనే ప్రయత్నంలో బిజీ బిజీగా డే నైట్ వర్క్ ప్రతి ఇంట్లో చకచకా పవర్ లూమ్స్ చప్పుడు రాత్రింబవళ్లు కష్టపడి చీరలు నేస్తూ ప్రతి నెల నేతన్నలు ఆదాయం 25000 వేలకు పైననే సంపాదించుకుంటున్నారు. గతంలో నిరాశలో మగ్గాలను మూసివేసిన నేతన్నలు ఇప్పుడు మళ్లీ వెలుగులు నింపుకుంటున్నారు. ప్రభుత్వ ఆర్డర్లతో కుటుంబాలంతా పవర్లూమ్స్ వర్కు చేస్తున్న యువకులు, వృద్ధులు అందరూ తమ వంతు పని చేస్తూ చీరలు తయారు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రశంసల జల్లు కురిపిస్తున్న సిరిసిల్ల నేతన్నలు ఇందిరమ్మ చీరలు సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి మాత్రమే కాదు ఆశలు నింపిన పండుగ కూడా అయ్యాయి.

## భారీ బతుకమ్మ.. మహాద్భుతం..



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) పూలను దేవుడిగా కొలువడం తెలంగాణ ప్రత్యేకతని.. బతుకమ్మ పండుగ ప్రత్యేకతను చాటేల భారీ 'బతుకమ్మ' రూపొందించి ఆవిష్కరించుకోవడం మహాద్భుతమని మాజీ ఎంపీపీ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గ దామోదర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి చెందిన కవ్వంపల్లి సరోజన రామచంద్రం దంపతులు మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య కృషితో రూపొందించిన భారీ బతుకమ్మను ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గ దామోదర్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

# వేయి స్తంభాల గుడిలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**-మొదటిపేజీ తరువాయి:** ఏడాదికొకసారి వచ్చే బతుకమ్మకు చాలా చరిత్ర ఉందని మంత్రి సీతక్క అన్నారు. 'కాకతీయుల కాలం నుంచి బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నాం. చెరువులకు మొక్కుకునే ఆనవాయితీ మనది. ఆడబిడ్డలు కష్టసుఖాలు పంచుకునే సందర్భం బతుకమ్మ. మన పండుగలకు సైంటిఫిక్ రీజన్ ఉంది. పూర్వీకులు ఇచ్చిన ఆచారాలు, సంప్రదాయాలు కాపాడుకుందాం' అని సీతక్క అన్నారు.తెలంగాణ పచ్చగా ఉండాలని మహిళలు దీవించాలని మంత్రి కొండా సురేఖ కోరారు. కనివిని ఎరుగని రీతిలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నామని మంత్రి చెప్పారు. ఈ సందర్భంగా కొండా సురేఖ 'చిత్తూ చిత్తూల బొమ్మ' అంటూ బతుకమ్మ పాట పాడగా.. మంత్రి సీతక్క, ఎంపీ కావ్య, మేయర్ గుండు సుధారాణి, గద్దర్ కూతురు వెన్నెల, మహిళలు కోరస్ ఇచ్చారు.

# ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపునకు తెలంగాణ వ్యతిరేకం

**-మొదటిపేజీ తరువాయి:** ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపునకు తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకమని తెలంగాణ ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఆల్మట్టి డ్యాం పై సుప్రీంకోర్టులో కేసు నడుస్తుందని చెప్పిన ఉత్తమ్.. ఢిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యాం పెంపుపై వ్యతిరేకమని వాదనలు వినిపిస్తానని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎంక్వయిరీ జరుగుతుందని, ఎంతటి వారైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. తుమ్మిడి హట్టి, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నది జలాలలో తెలంగాణకి రావాల్సిన వాటా కోసం ఏ రాష్ట్రంతోనైనా పోరాడుతామని కూడా ఉత్తమ్ తేల్చి చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో కృష్ణానది, గోదావరి నది జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాలో అన్యాయం జరిగిందని ఉత్తమ్ ఆరోపించారు.

# జిఎస్టితో 'వన్ నేషన్-వన్ ట్యాక్స్' కల సాకారం

**-మొదటిపేజీ తరువాయి:** జిఎస్టితో 'వన్ నేషన్-వన్ ట్యాక్స్' స్వప్నం సాకారమైంది. ఒక నగరం నుంచి మరో నగరానికి వస్తు రవాణా సులభమవుతోంది. రాష్ట్రాల మధ్య వస్తు రవాణా కూడా ఇకపై చౌకగా మారుంది. నిత్యావసర వస్తువులపై కేవలం 5 శాతం మాత్రమే పన్ను. జిఎస్టి కొత్త సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ మరింత పరుగులు పెడుతుంది. పేదలు, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే అనేక వస్తువులపై సున్నా శాతం జిఎస్టి ఉంటుంది. కొన్ని వస్తువులపై 5 శాతం జిఎస్టి మాత్రమే ఉంటుంది. మధ్యతరగతి ప్రజలపై పన్ను భారం తగ్గించేందుకే రూ.12 లక్షల వరకూ ఐటి మినహాయింపు ఇచ్చాం." అని మోడీ అన్నారు. జిఎస్టి తగ్గింపుతో దుకాణాల యజమానులు కూడా సంతోషంగా ఉన్నారు అని మోదీ పేర్కొన్నారు. "నాగరిక్ దేవోభవ.. నినాదంతో మేం ముందుకెళ్తున్నాం. జిఎస్టి తగ్గించడంతో కుటీర పరిశ్రమలకు ఎంతో మేలు జరుగుతోంది. దేశ ప్రజలంతా స్వదేశీ మంత్రం పాటించాల్సిన అవసరం ఉంది. విదేశీ వస్తువుల వినియోగం తగ్గించాల్సిన అవసరం ఉంది. హెూటల్స్ సేవలపై కూడా జిఎస్టి తగ్గించాం. కొత్త సంస్కరణలు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిస్తాయి. ఎంఎస్ఎంఇలకు అత్యధిక ప్రయోజనం చేకూరేలా మార్పులు చేశాం" అని మోడీ తెలిపారు.

# గాజులరామారంలో 275 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నాం

**-మొదటిపేజీ తరువాయి:** ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నవారిలో రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు ఉన్నారని వెల్లడించారు. 40 ఎకరాల్లో పేదలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని, అధికారులతో స్థానిక నేతలు కుమ్మక్కై పేదల స్థలాలు విక్రయించారని, ఆరు నెలల్లో ఐదుసార్లు స్థానికులతో హైడ్రా, రెవెన్యూ అధికారులు మాట్లాడారని, కబ్జాలను తొలగించి ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకుంటున్నామని రంగానాథ్ వివరించారు. పేదలు నివసిస్తున్న ప్రాంతాలను హైడ్రా తొలగించడంలేదని, వాణిజ్య షెడ్లు, కాంపౌండ్ గోడలు, గదులు నిర్మించిన వాటిని తొలగించామని, కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని వెనక్కి తీసుకొని కంచె ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ధనవంతులకు ఇచ్చిన కొన్ని పట్టాలు నకిలీవని తేలిందన్నారు.

# గాజులరామారంలో భూకబ్జా చేసింది ఎంఎల్ఏ వివేకానందనే

**-మొదటిపేజీ తరువాయి:** గత ప్రభుత్వంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటామని కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల సహకారంతో పదేళ్లుగా విచ్చలవిడిగా ఆక్రమణలు జరిగాయని మండిపడ్డారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న స్థలం వద్దకు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ చేరుకొని ప్రరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మీడియాతో మాట్లాడారు. కుత్బుల్లాపూర్ లో వందల ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జా కావడానికి ప్రధాన సూత్రధారి ఎమ్మెల్యే వివేకానంద అని, పేదలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునేది లేదని, హైడ్రా వచ్చాక కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయం తీసుకెళ్తానని, ఎవరైతే నష్టపోతున్నారో ఆ పేదలకు న్యాయం జరిగేలా చూస్తామని శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్వేనెంబర్ 307 342, 329/1, 348 సర్వే నెంబర్లలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను హైడ్రా అధికారులు ఆదివారం కూల్చివేసిన విషయం తెలిసిందే.

# రెయిన్ ఎలర్ట్.. భాగ్యనగరంలో దంచికొడుతున్న వర్షం

**-మొదటిపేజీ తరువాయి:** భాగ్యనగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది. ఓయూ, తార్నాక, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో వాన కురుస్తోంది. ఉరుములు, మెరుపులతో కూడిన వాన కురుస్తోంది. వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. ఈదురుగాలులతో కూడిన వాన పడుతుండటంతో భారీ వృక్షాలు నెలకొరిగాయి. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్థంభించిపోవడంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. వాన పడుతుండటంతో జీఎచ్ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణ జిల్లాలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## ఎవరి ఆంక్షలకు భయపడేది లేదు: కవిత

**-మొదటిపేజీ తరువాయి:** మాజీ మంత్రి హరీష్‌రావు అడ్డా నుంచి కవిత సంచలన కామెంట్స్ చేశారు. సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామంలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో కవిత పాల్గొన్నారు. రామాలయం నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు బతుకమ్మను తీసుకొచ్చి మైదానంలో ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు కవిత. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు కవిత. తెలంగాణ రాష్ట్రం వస్తుందన్న నమ్మకం ఎవరికీ లేని నాడు గులాబీ జెండాతోపాటు ముందుకు కేసీఆర్ సాగారని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి బాటలు వేసింది చింతమడక అని ఉద్ఘాటించారు. ఈ గడ్డ నుంచి ఒక ఉద్యమం పుట్టిందని, దాని నుంచి దేశ చరిత్ర మారిందని నొక్కిచెప్పారు. ఈ ఏడాది ప్రత్యేక పరిస్థితిలో తాను చింతమడకకి వచ్చానని తెలిపారు. చింతమడక నేర్పిన సంప్రదాయం, ధైర్యంతో తెలంగాణ అంతా తిరిగి బతుకమ్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటానని కవిత ఉద్ఘాటించారు.

## వరద బాధితులకు సాయం అందించడంలో ప్రభుత్వం విఫలం: హరీష్ రావు

**-మొదటిపేజీ తరువాయి:** నాలాల పూడిక తీత పనులు వెంటనే చేపట్టాలన్నారు. అక్కడి జంగ్ సైరన్ ఇక్కడా మోగుతుందా? కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎంఎల్ఎల అంశంపై కూడా ఆయన స్పందించారు. బహిరంగంగా పార్టీ కండువా మార్చుకుని పార్టీ మారడంలేదనడం సిగ్గుచేటు అని చురకలంటించారు. పార్టీ మారమని మారిన నేతలు చెబుతున్నారని, మారలేదని రేవంత్ చెప్పడం సరికాదన్నారు. తెలంగాణ దసరా, బతుకుమ్మ పండుగలను ప్రజలు అంగరంగా వైభవంగా జరుపుకుంటున్నారని, బతుకమ్మ పండుగకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. పండుగ పూట గ్రామాల్లో చెత్త ఎత్తడానికి, ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి డబ్బులు లేవన్నారు. వానాకాలానికి ముందు నాలాలన్నీ క్లీన్ చేయాలని, గతంలో కెసిఆర్ నాయకత్వంలో తలసాని శ్రీనివాస్ యాదవ్, కేటీఆర్ హైదరాబాద్ నగరంలో నాలాలన్నీ క్లీన్ చేయించేవారని, రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా ఉంటూ బస్తీలను పట్టించుకోవడం లేదని, నాలాలు క్లీన్ చేయకపోవడం వల్ల నాలాల నుండి వరద వచ్చిందన్నారు. ఈ వరదలతో ఇంట్లో ఉన్నటువంటి నిత్యావసర వస్తువులు కూడా కొట్టుకుపోయాయని, తినడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందని, రేవంత్ ప్రభుత్వం ఒక్క రూపాయి సహాయం కూడా వరద బాధితులకు చేయలేదని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరంలో 8 మంది నాలాల్లో కొట్టుకుపోయి చనిపోయారని, ఆ చావులకు కారణం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా? అని హరీష్ రావు ప్రశ్నించారు.

# జీతాలు రాక - పూట గడవక







**- పండుగ పూట పస్తులేనా**

గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి )

రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి అరకొర జీతాలతో పంచాయతీ కార్మికులు కాలం వెళ్లబుచ్చుతున్నారు. గ్రామపంచాయతీ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న వారిలో ఎక్కువ సంఖ్య పేద,మధ్యతరగతి కుటుంబీకులే .. సాలిసాలని జీతాలతో సాగుతుంది వారి బతుకు బండి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఏ కార్యక్రమమైన, సమావేశమైన, సభలైన అన్నింటిలో తమ భాగస్వామ్యం తప్పనిసరి. వీధుల పరిశుభ్రత, వీధి దీపాల సుందరీకరణ , చెత్త సేకరణ ఇలా అన్నింటిలో తలలో నాలుక వలే మల్టీ పర్పస్ గా విధులు నిర్వహిస్తున్న తమకు సుమారు మూడు నెలలు గడుస్తున్న నేటికీ నాయా పైసా జీత మెరుగని దుర్భర జీవితాలు మావి.మా గోస వినేది ఎవరంటూ గోడు వెళ్లబుబ్బుకుంటున్నారు వారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మా పెండింగ్, ప్రస్తుత జీతాలు విడుదల చేయాలని మండల గ్రామ పంచాయతీ కార్మికులు కోరుతున్నారు.

## గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీని స్మరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 21 తెలంగాణ పత్రిక

ప్రత్యేక తెలంగాణ కోసం తొలి మలి దశలోనే పోరాటం చేసిన గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్మరించారు. బాపూజీ వర్ధంతి సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ...




మూడు తరాలపాటు అలుపెరగని పోరాటం చేసి తెలంగాణ సాధనకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి బాపూజీ అని కొనియాడారు. జాతికి చేసిన సేవలను భవిష్యత్తు తరాలకు అందించే లక్ష్యంతో పటాన్చెరులో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అదృష్టం తనకే దక్కిందన్నారు. బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## అసంఘటిత కార్మికులందరూ లేబర్ ఐడి కార్డు పొంది ఉండాలి

**-జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు ఐలన్న**

కామారెడ్డి, సెప్టెంబర్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో గల భవన నిర్మాణ అసంఘటిత కార్మికులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియం చేసుకుంటూ ఫలితాలను పొందాలని జిల్లా భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు ఐలన్న సూచించారు అందులో భాగంగాకామారెడ్డి జిల్లా నాయకులు పిట్లం మండల కేంద్రంలో ఆదివారం పర్యటించారు అక్కడ కార్మికులతో కలిసి ప్రతి కార్మికుడు లేబర్ కార్డు చేసుకోవాలని తాపీ మేస్త్రి సెంట్రింగ్ మేస్త్రి పెయింటర్ కార్పెంటర్ ఎలక్ట్రిషన్ పలంబర్ వెల్డర్ టైల్స్ మేస్త్రి పునాదులు తవ్వే వాళ్లు రాళ్లు కొట్టేవాళ్ళు భవన నిర్మాణంలో నిమగ్నమైన కార్మికులు అందరూ తప్పనిసరిగా



లేబర్ కార్డు చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కమల ఐలన్న నాయకత్వం లో ప్రతి కార్మికుడు సభ్యత్వం తీసుకొని సంఘంలో భాగస్వాము కావాలని తెలిపారు ఏవైనా సమస్యలు వస్తే సంఘం నాయకులు ముందుండి నాయకత్వం వహిస్తారని తెలపడం జరిగింది లేబర్ కార్డు ఉన్న కార్మికుని ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వివాహ కానుక (కుటుంబంలో ఇద్దరు కూతుళ్ళ పెళ్లిడి ఒక్కొక్కరికి రూ 30,000/-) ప్రసూతి ప్రయోజనం (కుటుంబంలో ఇద్దరు కూతుళ్ళ రెండు డెలివరీ రూ 30,000/-) సహజ మరణం 2,30,000 ప్రమాదవశాత్తు మరణానికి 10,30,000/- ప్రమాదవశక్తు ఆంగ్ వైకల్యం సహాయం రూ. 5. 300000/-అంగవైకల్యం శాతం బట్టి సహాయం!! నమోదు చేయని కార్మికుల ప్రమాద ఉపశమనం రూ? 50000, లేబర్ కార్డు కావలసిన పత్రాలు, ధరఖాస్తుఫారము, ఆధార్ కార్డ్ జిరాక్స్, రేషన్ కార్డ్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ పాస్బుక్ జిరాక్స్, 2పాస్ ఫోటోలు, ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ధ్యానబోయిన.శ్యామ్, ప్రచార కార్యదర్శి అబ్దుల్ రజక్ స్థానిక నాయకులు మహమ్మద్ నశీర్ మల్లూరు.దత్తు చిల్లరిగి.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ ఇందూర్ హై స్కూల్ లో ఘనంగా అలరించిన బతుకమ్మ పండుగ సంబరాలు







తెలంగాణ పత్రిక: సెప్టెంబర్ 21.

బోధన్ ఆచన్ పల్లి లోని ఉన్న ఇందూర్ హై స్కూల్ ఆవరణలోని విద్యార్థినిలు, మహిళ ఉపాధ్యాయుల బృందం కలిసి బతుకమ్మ పండుగ వేడుకను పుష్పాల అలంకరణ శోభతో పురస్కరించుకొని ఘనంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు, మహిళ ఉపాధ్యాయులు, సంప్రదాయ నూతన వస్త్రాలు ధరించి రంగురంగుల పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను ఆనంద ఉత్సాహంతో పాఠశాలల ఆవరణలో బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో నృత్యాలతో కోలాటంతో ఆడిపాడారు. పాఠశాల ఆవరణలో బతుకమ్మ పండుగ ఉత్సవా సంబరం కను విందుగా కనిపించినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ కిషోర్ కుమార్ బతుకమ్మ పండుగ వేడుకలో పాల్గొని సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా విద్యా సంస్థ కరస్పాండెంట్ మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయకు అద్దం పట్టిన బతుకమ్మ పండుగ మహిళ ప్రజలకు ఒక ప్రతిబింబం అని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు తెలంగాణ సంప్రదాయ గౌరవం విలువలు, పైన ఆచారాలను పరిచయం చేయడం మా పాఠశాల ప్రధాన ఉద్దేశం అని అన్నారు. తెలంగాణల అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని మన ఆచార సంస్కృతికి వారధి బతుకమ్మ పండుగను తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ అత్యంత వైభవంగా జరుపుకునే పండుగలలో మహిళలకు ముఖ్యమైన బతుకమ్మ పండుగని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇందుర్ హై స్కూల్ కరస్పాండెంట్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ స్థానిక రెవెన్యూ ప్రభుత్వం మండల్ పరిషత్ అధికారులు ఖండ్గాం గ్రామ ప్రజల త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలి

తెలంగాణ దినపత్రిక :సెప్టెంబర్ 21.

బోధన్ మండలంలోని ఖండ్గాం గ్రామంలోని త్రాగు నీటి సమస్యతో గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు ఫిల్టర్ వాటర్ బాటిల్ లను పట్టుకుని రోడ్డు పై నిరసనను తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామ యువకులు మిసాలే నాగేష్ మాట్లాడుతు బోధన్ మండలం లోని ఖండ్గాం, భిక్నెల్లి, సిద్దాపూర్ గ్రామాల్లో ప్రజలకి త్రాగు నీటీ సమస్య ఉండడం తో వేరే ఊరికి వెళ్ళల్సిన పరిస్థితి వచ్చింది అని అన్నారు, అదే విదంగా గ్రామానికి పక్కనే మంజీర నది ఉండి కూడా గ్రామంలో త్రాగు నీళ్ళు దొరకని పరిస్థితి ఏర్పడ్డదని తెలిపారు. అలాగే కొప్పర్గ వెళ్లాలంటే రోడ్డు సరిగ్గా లేక వెళ్లే మార్గం గ్రామ ప్రజలకు



కష్టతరంగా మారిందని అన్నారు. ఖండ్గాం నుంచి కల్దుర్కి వెళ్లి నీళ్లు తేవటానికి వెళ్లాలంటే ఐదు కి.మీ దూరం, ప్రయాణం చేయాలని మళ్లీ తిరిగి ప్రయాణం కు పది కి.మీ వెళ్లి రావాలంటే గ్రామ ప్రజలకు సమస్యగ మారింది, గ్రామంలో ఉన్న బోర్ నీళ్లు తాగడం వల్ల ప్రజలకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి అన్నారు. స్థానిక రెవెన్యూ అధికారి సబ్ కలెక్టర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఖండ్గాం గ్రామాన్ని పర్యవేక్షించి ప్రజల తాగునీటి సమస్యలను పరిష్కరించాలని గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ త్రాగు నీటీ సౌకర్యం కల్పించాలని కోరారు లేని పక్షంలో ఖండ్గాం, భిక్నెల్లి, సిద్ధాపూర్ గ్రామ ప్రజలు అందరూ కలిసి రోడ్ల పైన బేటాయించి నిరసన చేసి ఆందోళన కార్యక్రమలు చేపడతాం ఖండ్గాం, గ్రామ ప్రజలు స్థానిక ప్రభుత్వానికి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఖండ్గాం గ్రామ ప్రజలు, భిక్నెల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ మండల నాయకులు




వాంకిడి, సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక బీజేపీ నాయకులు బెల్లం కొండ రాజేశ్వర్, తిరుపతి, రాజేశ్వర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రభుత్వం గత 10 సంవత్సరాలలో మండలంలో అభివృద్ధి పనులు చేయలేదని, కానీ కాంగ్రెస్ పార్టీ కేవలం 2 సంవత్సరాల లోనే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని చెప్పారు. దీంతో ఇతర పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులై చేరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం మాజీ అధ్యక్షుడు దుర్గం జీవన్, వాంకిడి మాజీ ఉప సర్పంచ్ సెల్వట్కార్ పెంటు, సవతి మాజీ ఎంపీటీసీ కొడప మారుతి, సొనాపూర్ మాజీ సర్పంచ్ కినక సోము, యువజన మండల ఉపాధ్యక్షుడు చునర్కర్ కిషన్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో
## కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



కామారెడ్డి , సెప్టెంబర్ 21 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణ కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా కొత్త బస్టాండ్ వద్దగల బాపూజీ విగ్రహానికి పద్మశాలి సంఘం ప్రతినిధులు ఆదివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిరిగద లక్ష్మీనరసింహులు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు స్మరించుకున్నారు. మూడు దశల ఉద్యమాలకు ఊపిరి పోసాడని అలాగే విశాలాంధ్రను తీవ్రంగా వ్యతిరేకించి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని నిజాం నవాబు యొక్క నిరంకుశ పాలనపై అలుపెరగని పోరాటం చేశారని తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక ప్రదర్శించారని ఆయన గూర్చి తెలియజేశారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల కోరిక మేరకు మంత్రి పదవిని కూడా రాజీనామా చేయడం అప్పట్లో సంచలనం సృష్టించిందని గుర్తు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో బొమ్మెర రాజు సబ్బని ధర్మపురి చాట్ల రాజేశ్వర్ సబ్బని శంకర్ సామల శిలా సాగర్ పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఆదర్శనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**-పద్మశాలి సేవా సంఘం భవనము లో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన**

**-అధ్యక్షులు అంకం భూమయ్య**



గొల్లపల్లి సెప్టెంబర్ 21తెలంగాణ పత్రిక

తెలంగాణ ఉద్యమ కారుడు, రాజకీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, నైజాం వ్యతిరేక పోరాట యోధుడు, చేనేత ఉద్యమకారుడు, బీసీల కోసం విశేష కృషి చేసిన వ్యక్తి, ఉద్యమ శిఖరం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ కోసం మూడు దశల ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖ పాత్ర పోషించారని, తెలంగాణ ఉద్యమ పితామహుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు అంకం భూమయ్య, కార్యదర్శి చౌటపల్లి తిరుపతి,ఉపాధ్యక్షులు గాజేంగి హనుమండ్లు, కోశాధికారి అంకం లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి చౌటపల్లి రఘునందం, సంఘసభ్యులు చౌటపల్లి తిరుపతి, అంకం లింబాద్రి, గాజంగి సత్తయ్య, అందే లక్ష్మణ్, వీరస్వామి, సమ్మయ్య, సుదర్శన్, రామస్వామి, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ లో పోషకులకు ఉచిత మెగా వైద్య శిబిరం

పెద్దపల్లి,ఆర్సి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఫార్చ్యూన్ మెడికేర్,విరాజ్,శరత్ మాక్స్ విజన్ ఆసుపత్రుల వారిచే తేది: 22.09.2025, సోమవారం రోజున ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు గాయత్రి విద్యానికేతన్,అమర్ నగర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరంలో గుండె స్కానింగ్ 2డి ఎకో,బిపి,ఇసిజి,షుగర్ పరీక్షలు, కంప్యూటర్ ఆధారిత కంటి పరీక్షలు,దంత పరీక్షలు ఉచితంగా చేయబడును.కావున ఈ సదవకాశాన్ని గాయత్రి విద్యా సంస్థల విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,ఇతరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తమ కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు..

# దుండగులను కఠినంగా శిక్షించాలి



ముధోల్:సెప్టెంబర్21(తెలంగాణ పత్రిక)

లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామంలో బీరప్ప ఆలయ శిఖర ధ్వంసానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని ముధోల్ కురుమ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన ముధోల్ లోని దగ్గర గల్లీ లోని పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, దుండగులను తక్షణమే పట్టుకొని శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘ సభ్యులు మైత్రి సాయినాథ్,దేవోజీ భూమేష్,విట్టల్, శంకర్,నరేష్, మారోతి, శ్రీనివాస్, రాజేందర్, కామాజీ, బీరన్న, పిరజీ, సాయినాథ్, సాయన్న, నగేష్ తదితరులు ఉన్నారు.ద

## నేలకొండపల్లి: ఇసుక ట్రాక్టర్ బోల్తా.. డ్రైవర్ మృతి..

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



నేలకొండపల్లి మండలం బుద్ధారం గ్రామ సమీపంలో ఆదివారం.. తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మృతిచెందాడు..ఇసుకతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడటంతో డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు..సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేశారు..మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

# తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



( తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర పూల పండగ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. నేషనల్ గ్రీన్ కోర్ ఎన్ జి సి -సైన్స్ టీచర్స్ ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బతుకమ్మ పోటీలలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, శోభన,కృష్ణ కళా, గోపమ్మ, ఉమాదేవి, శ్రీదేవి, విజయలక్ష్మి, హనుమంతు, శేష పని, రఘు బాబు, ప్రసాద్ ,శ్యాం కుమార్, హమీద్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గోపిరెడ్డి నగర్ లో ఎంగిలి పువ్వు బతుకమ్మ ఆట,పాట కు సర్వం సిద్ధం

-తులసి, వెంపలి చెట్లకు ప్రత్యేక పూజలు
-గోపిరెడ్డి నగర్ లో ఇంటింటా బతుకమ్మ సందడి షురూ

కోదాడ: సెప్టెంబర్ 21 ( తెలంగాణ పత్రిక )



కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్ లో మహిళలకు అత్యంత ఇష్టమైన పండుగ బతుకమ్మ ఆటపాట ఆదివారం నుండి ప్రారంభమయ్యే ఎంగిలిపువ్వు బతుకమ్మ ఆటపాటకు మైదానం సిద్ధం చేశారు. బతుకమ్మ పండుగ లో భాగంగా తొలి రోజు ఉదయం తులసి వెంపలి చెట్లకు స్థానిక మహిళలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాంప్రదాయపరంగా తొలి రోజు ఈ ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గోపిరెడ్డి నగర్ లో ఇంటింటా బతుకమ్మ పండుగ సందడి నెలకొన్నది. పాఠశాలలకు సెలవులు రావడం బంధువులు మిత్రులతో ఇళ్లలో సందడిగా ఉంది. స్థానిక పెద్దలు బతుకమ్మ పండుగ ఏర్పాట్లకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజంలో మీడియా పాత్ర కీలకమైనది

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
-కత్తి కన్నా కలం గొప్పది
-జిల్లా ఆర్ టి ఎ మెంబర్ శ్రీనివాస్

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 21, తెలంగాణ పత్రిక:







సమాజంలో మీడియా కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... నిజాలను తెలుసుకుని ప్రజలకు జవాబుదారీగా మీడియా వ్యవహరించాలని సూచించారు. ఒకప్పటి మీడియాకు ఇప్పటి మీడియాలో ఎన్నో మార్పులు జరిగాయని పలు ఉదాహరణలతో వివరించారు. ముఖ్యంగా తొందరపాటుతో తప్పడు సమాచారం వలన సమాజాన్ని పక్క దారి పట్టించిన వారు కావద్దని హితవు పలికారు. భారత రాజ్యాంగం ఫోర్త్ ఎస్టేట్ కు ఎంతో ప్రాధాన్యత కల్పించిందన్నారు. జిల్లాలో కొందరు జర్నలిస్ట్ లు మీడియా ద్వారా బయట ప్రపంచానికి చూపుతున్న కథనాలపై స్పందిస్తున్నామని వెల్లడించారు. ప్రజలను ఎప్పటికప్పుడు మీడియా అప్రమత్తం చేయాలని కోరారు. అంతకుముందు పలువురు నాయకులు మాట్లాడుతూ లక్షెట్టిపేటలో ప్రెస్ క్లబ్ భవన్ అనేది ఎన్నో కష్టాలు ఎదుర్కొని జర్నలిస్ట్ లు సాధించారని కొనియాడారు. జర్నలిస్ట్ లకు ఎప్పుడు పార్టీ లకు అతీతంగా అండగా ఉంటామన్నారు. మీడియాకు సమాజంలో ప్రధాన పాత్ర ఉందని గుర్తు చేశారు.జర్నలిస్ట్ లు బాధ్యత యుతంగా పని చేయాలని సూచించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చల్లా నాగభూషణం,మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్, పట్టణ అధ్యక్షులు ఆరీఫ్, తహసీల్దార్ దిలీప్ కుమార్, ఎస్సై సురేష్, సబ్ రిజిస్ట్రార్ సాయి కుమార్, ఎస్టీఓ వసంత్ కుమార్, ఐకేపీ ఏ పీ ఎం భూమక్క ఏ ఓ శ్రీకాంత్, వెటర్నరీ వైద్యులు యాకుబ్ రెడ్డి, ఐక్య వ్యాపార సంఘం అధ్యక్షులు మైలారపు సుధాకర్,సింగల్ విండో చైర్మన్ కాంతయ్య,సురేష్ నాయక్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు అభినయ్,రమేష్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# బీబీ పేటలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

కామారెడ్డి, సెప్టెంబర్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ జాతిపిత కీ,శే, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 13వ వర్ధంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా బిబిపేట మండల పద్మశాల సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ మందిరంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కామారెడ్డి డివిజన్ అధ్యక్షులు తుమ్మ మచ్చేందర్ మాట్లాడుతూ బాపూజీ గారు స్వాతంత్ర సమరయోధులు, బహుజనుల ఆశాజ్యోతి, రాజకీయ మంత్రి పదవులను సైతం త్యాగం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించి అనేక పోరాటాలు చేసిన వీరుడు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జలదృశ్యంలో ఉన్న తన సొంత ఇంటిని తెలంగాణ పార్టీ ఆఫీసు కొరకు ఇచ్చిన మహా త్యాగశీలుడు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ పోరాటంలో తొలి మలి ఉద్యమాలలో పాలుకొన్నాడు 96 సంవత్సరాల వయస్సులో ఢిల్లీలో జంతర్ మంతర్ లో నిరాహార దీక్ష చేశాడు. అతడు అలుపెరుగని ఉద్యమ పోరాట యోధుడు అని అతనిని యువత ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చందుపట్ల విఠల్, మండల ప్రధాన కార్యదర్శి తుమ్మ రవీందర్ మండల ఉపాధ్యక్షుడు తుమ్మ శంకర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు చందుపట్ల జమున,పట్టణ అధ్యక్షుడు అంకాలం నరేందర్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల పురుషోత్తం, గౌరవ సభ్యులు చందువట్ల శ్రీహరి,సిరిగాద బాల్ రాజు, బోడ ఆనందం, శివరాత్రి లక్ష్మీనారాయణ, చింతకింది వేణు, చిలుక భాస్కర్, చింత లింగం, చందుపట్ల సందీప్ అవధూత విఠల్ అత్యధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ మండలం ముక్రా - బి లో జరిగిన ఘటనపై అనుమానాస్పద మృతి కేసు నమోదు

-సోషల్ మీడియా నందు దుష్ప్రచారం చేసిన వారిపై ప్రత్యేక బృందం ద్వారా నిఘా
-బావిలో ఈతకు వెళ్లి మరణించిన వ్యక్తి.
-ఇచ్చోడా సిఐ బండారి రాజు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 21 :-



ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా బి గ్రామం నందు 8 మంది యువకులు ఈతకు వెళ్లగా అందులో ఒక వ్యక్తి మరణించడం జరిగింది. ఈ సంఘటన నందు ఇచ్చోడా పోలీస్ స్టేషన్ లో అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరుగుతుందని ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలియజేశారు. ఈ సంఘటనపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా నందు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన వాట్సాప్ నందు షేర్ చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని వాట్సప్ అడ్మిన్లు విషయాన్ని గమనిస్తూ ఉండాలని ఎలాంటి విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారి సందేశాలను వెంటనే తొలగించాలని సూచించారు.

# గ్రామ గ్రామాన బిజెపిని విజయతీరాలకు చేరుస్తాం

-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం..

పెద్దపల్లి,ఆర్సి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే భారతీయ జనతాపార్టీ అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఉద్ఘాటించారు. ఆదివారం బాధ్యతలు చేపట్టిన ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ,దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపి విజయదుందుభి మోగిస్తోందని, ఆ స్ఫూర్తితో తెలంగాణాలో కమలం జెండా పాతుతామని ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన 6గ్యారెంటీలు, 420హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలం అయ్యిందని,రైతులకు సరిపడా యూరియా అందించడకుండా చేతులెత్తేసిందని ఆరోపించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కోరినంత యూరియాను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సకాలంలో రాష్ట్రానికి సరఫరా చేసిందని,అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ అసమర్థ నిర్ణయాలవల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 30యేళ్ళుగా పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసిన తనను గుర్తించి కీలకమైన జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించడం పట్ల సదానందం ఆనందం వ్యక్తం చేశారు.తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే,జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీసీ సువర్ణ వ్యాలీ కాలనీవాసుల శాంతియుత నిరసన ర్యాలీ: మౌలిక సదుపాయాల కోసం అధికారులకు పిలుపు

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 21 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ సువర్ణ వ్యాలీ కాలనీవాసులు, కాలనీలోని సి సి రోడ్ల నిర్మాణం, డ్రైనేజ్ సమస్యలు వంటి మౌలిక సదుపాయాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. వర్షాకాలం, ఎండాకాలంలోనూ రోడ్ల లోపాల కారణంగా వాహన రాకపోకలకు, ప్రమాదాలకు భాధపడుతున్నామని, సమీప అపార్ట్మెంట్ నుండి కాలనీకి డ్రైనేజ్ నీరు చేరడం వలన ఆరోగ్య, భద్రత సమస్యలు పెరిగాయని వారు తెలిపారు. కాలనీ ప్రతినిధులు ఈ సమస్యలకు తక్షణ పరిష్కారం అందించాల్సిందిగా మున్సిపల్ మరియు సివిక్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సి సి రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలి, కాలనీ లోపలకి డ్రైనేజ్ నీరు ప్రవహించడం ఆపాలి. ఇది మా ప్రాథమిక హక్కు అని వారు అన్నారు.

# “పేదల ఇళ్లపై అధికారుల దండయాత్ర”

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21:

పేదల రక్తం చెమటతో నిర్మించుకున్న గుడిసెలపై, ఇళ్లపై ప్రభుత్వ యంత్రాంగం ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా గాలి పోచమ్మ బస్తీలో ఇళ్లను కూల్చివేయడానికి అధికారులు దూసుకెళ్లారు. ఈ చర్య స్థానిక ప్రజల్లో ఆగ్రహం రగిలించింది. బీజేపీ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని అధికారుల అన్యాయాన్ని నిలదీశారు. కూల్చివేతలను ఆపాలని కఠినంగా డిమాండ్ చేస్తూ ఏసీబీ అధికారులతో



వాగ్వాదానికి దిగారు. అయితే పేదల ఇళ్లను కాపాడటానికి ముందుకొచ్చిన కార్పొరేటర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వారితో పాటు డివిజన్ అధ్యక్షులు సాయినేత, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, బండారి శ్రీధర్, శ్రీనివాస్ పటేల్, నరేష్ గౌడ్, గడ్డమీది భరత్ కుమార్, వీరాచారి, మురళీకృష్ణ తదితర బీజేపీ నాయకులను కూడా అరెస్టు చేశారు. ప్రజల పక్షాన నిలిచిన నాయకులను అరెస్ట్ చేస్తే పేదల గోడు ఎవరు వింటారు? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వమే పేదల మీద ఇళ్ల కూల్చివేతలతో యుద్ధం చేస్తున్నదా? అన్న చర్చ గాజులరామారంలో గట్టిగా వినిపిస్తోంది.

# రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేసిన స్థానిక నాయకులు







-తెల్లాపూర్‌లో గుంతల రహదారికి పరిష్కారం

- ప్రజల హర్షం వెల్లువెత్తింది

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 21 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ నగర్ ఎంఐజి నుండి సిఐఎస్ఎఫ్ క్వార్టర్స్ వరకు ఉన్న రహదారి ఎన్నో ఏళ్లుగా గుంతలతో నిండిపోయి ప్రజలకు నరకయాతన మిగిల్చింది. వర్షాకాలం రాగానే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారేది. ప్రతిరోజూ వందలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు ఈ మార్గం మీద ప్రయాణిస్తూ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కొని స్థానిక మాజీ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి మరియు మాజీ కౌన్సిలర్లు లచ్చిరాం, బాబ్జి సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేశారు. ఒకప్పుడు గుంతలతో నిండిన రహదారి నేడు సాఫీగా మారడంతో ప్రజల హర్షం వెల్లువెత్తింది. స్థానికులు, బిహెచ్ఎల్ ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బంది ఈ పనిని నిజమైన ప్రజాసేవగా అభినందించారు. స్థానిక మహిళలు, వృద్ధులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇన్నేళ్లుగా నరకయాతన అనుభవించాం. నేడు సాఫీ రహదారి చూసి ఊరట కలిగింది. గర్భిణీలు, వృద్ధులు ఎదుర్కొన్న కష్టాలు ఇప్పుడే తీరింది అని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ సోమిరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బిహెచ్ఎల్ యాజమాన్యాన్ని కోరినా ఫలితం రాలేదు. ప్రత్యేక సమావేశం నిర్వహించి అంగీకారం తీసుకున్న వెంటనే మరమ్మత్తులు పూర్తి చేసాము. ఇది పార్టీలకతీతంగా చేసిన పని అని తెలిపారు. అదే సమయంలో మాజీ కౌన్సిలర్ లచ్చిరాం చెప్పారు, మహిళలు, వృద్ధులు పడిన ఇబ్బందులు మాకు తెలుసు. అందుకే ఈ పనికి శ్రీకారం చుట్టాం. సహకరించిన ఎంఐజి కాలనీవాసులు, బిహెచ్ఎల్ ఉద్యోగులకు కృతజ్ఞతలు. విమర్శలు వచ్చినా పట్టించుకోకుండా పని పూర్తి చేశాం. ప్రజల సౌకర్యార్థం పది రోజులపాటు రోడ్డు క్యూరింగ్ సక్రమంగా జరగడానికి సహకరించాలని, ట్రాఫిక్ సమస్యలు రాకుండా వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, బిహెచ్ఎల్ ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంజీరా బ్యారేజ్ ను పర్యాటక పర్యావరణ, కేంద్రంగా మారుస్తాం

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య







-మంజీరా బ్యారేజ్ ను సందర్శించిన కలెక్టర్.

-మంజీరా వైల్డ్ లైఫ్ శాంక్చురి సందర్శన.

సంగారెడ్డి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సంగారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న మంజీరా బ్యారేజ్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా పర్యావరణ పరిరక్షణ విద్య కేంద్రంగా తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. శనివారం సంగారెడ్డి కులబ్ గూర్ సమీపంలో ఉన్న మంజీరా బ్యారేజ్ ను, మంజీరా డ్యాం వైల్డ్ లైఫ్ శాంక్షన్వరి ని జిల్లా కలెక్టర్ సదర్శించారు. ఈ వైల్డ్ లైఫ్ శాంక్చురీ ని హెచ్ఎం డబ్ల్యు ఎస్ - ఎస్ ఎస్ బి నియంత్రణలో ఉన్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా వైల్డ్ లైఫ్ శాంక్చురి ప్రాంతాన్ని కలెక్టర్ పూర్తిగా తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి సి . శ్రీధర్ రావు, నీటిపారుదల శాఖ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జై భీమ్, హెచ్ఎం డబ్ల్యూఎస్ - ఎస్ బి డిప్యూటీ జనరల్ మేనేజర్ అజిజుద్దీన్, ఫారెస్ట్ రేంజ్ అధికారి దేవుళ్ళ సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మంజీరా బ్యారేజ్ నీటిమట్టం పూర్తి స్థాయికి చేరుకున్నదని నాలుగు క్రస్టు గేట్ల ద్వారా నీటిని కిందెల కిందికి విడుదలవుతున్న విషయాన్ని కలెక్టర్ గమనించారు అనంతరం కలెక్టర్ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ - ఎస్ బి పరిధి లోని ప్రాంతాలను పరిశీలించి వృర్థం జలాలను నిలువచేసి శుద్ధి చేయడానికి ఏర్పాటు చేసిన చిన్న చెరువును పరిశీలించారు. మంజీరా బ్యారేజ్ ప్రాంతాన్ని భవిష్యత్తులో పర్యాటక పర్యావరణ విద్యార్థులు సంబంధ విషయ కార్యక్రమాలు నిర్వహించడానికి అనువుగా మార్చేందుకు అవసరమైన ప్రతిపానుల సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# విద్యార్థుల హాజరు శాతం పెంచాలి.- తగినట్లుగా ఉపాధ్యాయులు

-యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోండి

- జిల్లా పరిషత్ సీఈవో దీక్షారైనా

- జీళ్లచెరువు ఉన్నతపాఠశాల సందర్శనలో సూచన

(తెలంగాణ పత్రిక కూసుమంచి, సెప్టెంబర్21)

విద్యార్థుల హాజరు శాతం 90శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు పాటుపడాలని జిల్లాపరిషత్ సీఈవో దీక్షారైనా అన్నారు. శుక్రవారం జీళ్లచెరువు ఉన్నతపాఠశాలను ఆమె ఎంఈవో బీవీ రామాచారి, ఎంపీడీవో రాంచంద్రరావుతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులనుద్దేశించి సీఈవో మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థుల హాజరుశాతం 75శాతం మాత్రమే ఉండడంతో ఆమె 90శాతం ఉండేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకు తగినట్లుగా యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలని



సూచించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో ఏడవ తరగతి చదివే విద్యార్థుల ఆంగ్లభాషా సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి గదిలోని విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఆంగ్ల అక్షరాలన్నింటిని గుర్తించగలగాలి, మూడు అక్షరాల పదాలను చదవగలగాలి, రాయగలగాలి, దీని కొరకు నెల రోజుల యాక్షన్ ప్లాన్



తయారు చేసుకుని దాన్ని అనుసరించి 100శాతం కనీస సామర్థ్యాలు సాధించగలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీడీవో రామచంద్ర రావు, ఎంఈఓ బీవీ రామాచారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం గ్రామంలో పత్తి పంటలో స్టెమ్ అప్లికేషన్(బొట్టు పెట్టు పద్ధతి)ప్రదర్శన

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక



నర్సంపేట మండల పురపాలక సంఘంలో శుక్రవారం రోజున మహేశ్వరం గ్రామంలో పి.జె.టి.ఏ.యు, అగ్రికల్చర్ కాలేజ్, వరంగల్ ఆధ్వర్యంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం మార్గదర్శకత్వంలో మహేశ్వరం గ్రామంలో పత్తి పంటలో స్టెమ్ అప్లికేషన్ (బొట్టుపెట్టు పద్ధతి) ప్రదర్శన నిర్వహించారు. నిపుణులు ఇమిడాక్లోప్రిడ్ మందును నీటితో 1:20 మోనోక్రోటోఫోస్ మందును నీటితో 1:4 నిష్పత్తిలో కలిపి మొక్క కాండంలో ఉపయోగించడం వల్ల తెల్లదోమ, జాసిడ్, ఆఫిడ్స్ వంటి పీడకులను దీర్ఘకాలికంగా నియంత్రించవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా తక్కువ ఖర్చుతో పంట దిగుబడి పెరగడం, మందు వినియోగం తగ్గడం, పర్యావరణానికి మేలు కలుగుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో రైతులు వి.సంజీవ రెడ్డి, మోతె రాజు, కె.రఘుపతి, అగ్రికల్చర్ కాలేజీ విద్యార్థులు వి.రాహుల్, యండి.గణేష్, డి.అభిరామ్, మక్బూల్, వి.మహేష్ తదితరులు ఇక సంఖ్యలో పాల్గొన్నారు...

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం



తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్21

మాజీ చీఫ్ బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ గ్రీన్ ఇండియా తెలంగాణలో అడవుల శాతం పెంచేందుకు హరితహారం పేరుతో కోట్లాది మొక్కలు నాటారని గుర్తు చేశారు తెలంగాణలో నేడు బతుకమ్మ సంబరాలు మొదలవుతున్నాయిని ఆడబిడ్డలు జరుపుకునే ఈ పండగకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి తెలుపుతూ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ బాధ్యతలు గార్లపెలి సతీష్ కోడెం సంపత్ వేణు సదానందం శ్రీధర్ రాకేష్ యాదవ్ సృజన్ కుమార్ వినీల్ రావు సాయి వీరస్వామి పాల్గొన్నారు.

# కుక్కడపు మనోహర్ మృతి బాధాకరం

## ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

-మృతుని కుటుంబానికి 5 లక్షల రూపాయల చెక్కు అందజేత -



కోదాడ : సెప్టెంబర్ 21 ( తెలంగాణ పత్రిక)

ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందిన కుక్కడపు మనోహర్ కుటుంబానికి శనివారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేతుల మీదుగా గణపవరం గ్రామానికి చెందిన బాలుడి కుటుంబ సభ్యులు కుక్కడపు నాగేశ్వరరావు తల్లిదండ్రులకు ప్రభుత్వం నుంచి ఆర్థికంగా 5, లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుక్కడపు మనోహర్ వరద కాలవలో పడి చనిపోవడం చాలా బాధాకరమైన సంఘటనని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మాటి వరప్రసాద్ రెడ్డి, కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండి చినకోటయ్య, దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మా రెడ్డి,మాజీ దేవాలయ చైర్మన్ ఇర్ల నారపరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కాసాని సత్యం, కుక్కడపు తిరపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కందకుర్తి గోదావరి వద్ద మాహాలయ అమావాస్య ప్రత్యేక పూజలు

తెలంగాణ దినపత్రిక బోధన్ సెప్టెంబర్ 21.



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని త్రివేణి సంగమం వద్ద ఈరోజు మహాలయ అమాస్య సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి గంగలో స్నానం చేసి తమ చేసిన పాపాలను దోశాలను వెళ్లిపోవాలని గంగలో పుణ్య స్నానమాచరించిన భక్తులు పిత్రదోష నివారణ పిండప్రధాన పూజ కార్యక్రమాలు నిర్వహించి నదిలో పిండాలను వదిలారు భక్తులు త్రివేణి సంఘంలో ఉన్న స్నానాలు ఆచరించారు తర్వాత శివాలయంలో ప్రత్యేక పూజలు చేయించుకున్నారు.

## గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



పెద్దపల్లి,ఆర్సి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అమావాస్య రోజున అన్న ప్రసాద కార్యక్రమంలో ఆదివారం మహాలయ అమావాస్యలో భాగంగా 27వ మాసాన్ని పురస్కరించుకుని దాతలు వోల్లాల సుమలత – ప్రసాద్ (సప్తవర్ణం ఫ్లెక్సీ) ఆధ్వర్యంలో అవ్వ సులోచన– ఆనందం,అవ్వ గాయత్రి– సందీప్ దంపతుల కోరిక మేరకు నిర్వహించారు.గత 26 నెలల నుండి దాతల సహకారంతో విజయవంతంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతుందని నిర్వాహకుడు కాసనగొట్టు వినయ్ తెలిపారు. ఈకార్యక్రమంలో గాయత్రి సేవ సమితి సభ్యులు రావికంటి రాజు, చిట్టిమల్ల రవి, పైడా నరేందర్, కటకం సత్యనారాయణ, నాగమల్ల శ్రీనివాస్,బొల్లం శ్రీనివాస్,సంకీస ఆంజనేయులు, కముటాల గురుచరణం,బొల్లం ఆంజనేయులు,బొల్లం లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రెండు గొర్రెలు మృతి

డోర్నకల్ సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గిరిపురం గ్రామానికి చెందిన బత్తుల రాంబాబు అనే గొర్రెల కాపరికి చెందిన రెండు(సుడి) గొర్రెలు ఆదివారం విద్యుత్ షాక్ తో మృతి చెందాయి. బత్తుల రాంబాబు గ్రామ సమీపంలోని గొర్రెల మద్దతు మేతకు వెళ్ళగా సింగల్ ఫేస్ తీగలు 11 కెవికి తగలడంతో అవి అక్కడికే మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు. మృతి చెందిన గొర్రెల విలువ సుమారు 40 వేల ఉంటుందని ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని బత్తుల రాంబాబు కోరాడు.

### వర్షానికి పొంగిపొర్లుతున్న వాగు

పాలకీడు సెప్టెంబర్ (21)



పాలకీడు మండలం నర్లింగలగూడెం గ్రామం నుండి గుండెబోయిన గూడెం రహదారి మధ్యలో పొంగిపొర్లుతున్న వాగు ఎన్నో సంవత్సరాల తరబడి ఇబ్బంది పడుతున్న ప్రజలు చిన్నచిన్న వర్షాల కారణంగా పొంగిపొర్లుతున్న బ్రిడ్జి రాకపోకలు బంద్ అత్యవసర సమయంలో అంబులెన్స్ మరియు ఏ ఇతర వాహనాలు రాలేని పరిస్థితి ఇప్పటికైనా లోకల్ మినిస్టర్ ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ స్పందించి ఐ లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని గుండెబోయిన గూడెం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## బతుకమ్మ పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

-మహిళా సోదరీమణులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం లోని. వారి నివాసం నుండి. నియోజవర్గ ప్రజలకు శు భాకాంక్షలు తెలియజేస్తూ.పూలను దేవతగా కొలిచే పండుగ బతుకమ్మ, అని,బతుకమ్మ పండుగ,ప్రజల, మహిళల జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ఔన్నత్యానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని అన్నారు. ఆడబిడ్డలకు ఆత్మగౌరవం పెంచే పండుగ అన్నారు. తొమ్మిది రోజులు మహిళా సోదరీమణులు బతుకమ్మ ఆటపాటలతో ఉత్సాహంగా,వైభవంగా ఆడి పాడాలని,కొత్వాల, అన్నారు.

# ఫాక్స్ సాగర్ నాలాకి రిటర్నింగ్ వాల్ నిర్మించండి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21:

జీడిమెట్ల డివిజన్"షాంగ్రిల్లా విల్లాస్" వాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఫాక్స్ సాగర్ రిటర్నింగ్ వాల్ పాక్షికంగా దెబ్బతిందని, వెంటనే రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.....గత పదకొండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో జీహెచ్ఎంసీ



పరిధిలోని వివిధ డివిజన్ల గుండా వెళ్లే నాలాలకు రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను చేపట్టి ముంపు ప్రాంతాల సమస్యను తగ్గించామని, రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎక్కడైనా రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులు మిగిలిపోయి ఉంటే వాటిని చేపట్టి ముంపు రహిత ప్రాంతంగా కుత్బుల్లాపూర్ ను తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం అధికారులతో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే.... పాక్షికంగా దెబ్బతిన్న రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను వెంటనే మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో షాంగ్రిల్లా విల్లాస్ సొసైటీ సభ్యులు డాక్టర్ భార్గవ్ నారాయణ, చంద్రశేఖర్, హన్మంత్ రావు, శ్రీనివాస్, రాజు, రవి, మాధవ్, మధన్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం

( తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్స్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వెదుళ్ల చెరువు గ్రామంలో శీతాకాల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడమైనది ఈ ప్రోగ్రాం యొక్క ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు ఘనంగా మండల ప్రజా పరిషత్ పాఠశాల వెదుళ్ల చెరువు గ్రామంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఎన్ శ్రీనివాసరావు అధ్యక్షతన ఖమ్మం జిల్లా ఎన్ఎస్ఎస్ డిపిఓ ఎన్ శ్రీనివాసరావు తిరుమలాయపాలెం ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం శీతాకాలంలో గ్రామాలలో తీసుకోవలసిన తగు జాగ్రత్తల గురించి తెలియపరిచినారు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల చేత





పరిసరాల శుభ్రం చేయడం మరియు బతుకమ్మ ఆటపాటలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ వాసిరెడ్డి శ్రీనివాస్ టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రాజ్ ప్రస్తుత జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు ఆత్మ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ ఎంపీపీ ఎస్, ఎన్ హెచ్ ఎం రవి , ఎన్ఎస్ఎస్ పిఓపి నారాయణరావు సీనియర్ లెక్చరర్ చావా వెంకటేశ్వర్లు ఉపేందర్ వోకేషనల్ లెక్చరర్స్ తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతికి చిహ్నాం బతుకమ్మ

-ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 21

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ చిహ్నంగా నిలుస్తుందని ప్రముఖ దంత వైద్యురాలు సిహెచ్. సృజన అన్నారు.ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని గ్రావిటి హైస్కూల్లో వైద్యులు, మహిళలు ఆదివారం తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించే ఈ పూల పండుగలో వైద్యులు,మహిళలు ఉత్సాహంగా ఆడి, పాడి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్బంగా డాక్టర్ సృజన మాట్లాడుతూ ప్రకృతి ఆరాధించే ఈ బతుకమ్మలో ఒక్కొక్క పువ్వు పేర్చి ఎలా కలుపుతామో మహిళలందరు అలానే కలిసి ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. బతుకమ్మ పండుగ స్త్రీల ఆరాధన పండుగగా, ప్రకృతి సంపదను కాపాడే పండుగగా, తెలంగాణ



సాంస్కృతిక చిహ్నంగా నిలుస్తుందన్నారు.గౌరమ్మ పూజ ద్వారా మహిళల ఆధ్యాత్మిక శక్తి, కుటుంబ బంధాలు మరింత బలపడతాయని, తీరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించడం ప్రకృతి పట్ల గల గౌరవానికి ప్రతీకని సృజన వివరించారు.బతుకమ్మ ప్రతి మహిళకు సంబంధించిన పండుగే కాకుండా సమాజాన్ని కలుపుకునే వేదిక అని, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే ఉత్సవమని ఆమే పేర్కొన్నారు. వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఒక చోట ఉంచి వాటి చుట్టు వలయాకారంలో తిరిగి ఆడుతూ సాంప్రదాయాన్ని ప్రతిబింబించారు. జగిత్యాల గొల్లపల్లి రోడ్డు, అరవింద్ నగర్, గోవింద్ పల్లి, విద్యానగర్, జమ్మిగద్దే, బట్టి వాడ, భాగ్యనగర్, శివవీధి, కృష్ణ నగర్, ధరూర్ క్యాంప్, నూకపెల్లి,చందయ్యాపల్లె, బతికేపల్లి, చిన్నాపూర్ తదితర ప్రాంతాల్లో మహిళలు ఎన్నం మంజుల, సార మాధురి, తాటిపర్తి శోభారాణి, తాటిపర్తి రోహిత, వేముల మాధవి,చిట్ల లత, సరళ, వాణి, శైలజా, అక్ష, ఆధ్వి మహిళలు, చిన్నారులు ఎంగిలి పూల బతుకమ్మ పేరుతో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రావిటి స్కూల్ కరస్పాండెంట్ సంధ్య,వైద్యురాళ్లు స్వాతి, మమత, రమ్యకృష్ణ, కావ్య, దీక్షిత, వర్ష రావు, ఎడమల లీనారెడ్డి, రజనీ, జ్యోతి, మౌనిక, నీలిమా, శాంతి, సంజన, వనిత, లావణ్య, అలేఖ్య, రవళి, లహరిక తదితరులు పాల్గొన్నారు.అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేశారు.

# రైతులకు యూరియా కొరతా రాకుండా చర్యలు చేపట్టాలి

-వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన.

-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల నియోజకవర్గం సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు వ్యవసాయ శాఖ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పరకాల నియోజకవర్గంలోని రైతులకు యూరియా కొరత తలెత్తకుండా చూడాలని, రైతులకు అవసరమైన యూరియా ఎరువు సమయానికి అందుబాటులో



ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మండలాల వారీగా డిమాండ్ కు అనుగుణంగా సరఫరా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు.టోకెన్ పద్ధతిలో స్టాక్ ను బట్టి



రైతులకు యూరియా బస్తాలు అందించాలని,ఇప్పటికే మనకు రావాల్సిన కోట వచ్చిందని, రైతులకు అవసరమైన యూరియా సకాలంలో పంపిణీ చేయాలని అన్నారు. కొందరు నాయకులు రాజకీయ లబ్ధికోసం యూరియా పై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.

# సింగరేణి జిఎం నూతన భవనాన్ని పరిశీలించిన మట్టా దయానంద్





సత్తుపల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి సింగరేణి ఆఫీసర్స్ క్వార్టర్స్ నిర్మాణ పనులను ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, ఆశ ఫౌండేషన్ చైర్మన్, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పరిశీలించారు. అనంతరం సింగరేణి కమ్యూనిటీ హాల్ క కిష్టారం ఓసి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి జేవిఆర్ఓసి పిఓ ప్రహ్లాద్, కిష్టారం ఓసి పిఓ నరసింహారావు, సింగరేణి సివిల్స్ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, నరుకుళ్ళ అప్పారావు, రవి ఎన్టీఆర్ ఐ ఎన్ టి యు సి నాయకులు తీగల క్రాంతి, కోటి, మురళి, నరేంద్ర, రఫీ, నాగేషు, రామచంద్రరావు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం

-ఎన్నికల హామీలను విస్మరిస్తున్న పాలకులకు గుణపాఠం చెప్పాలి
-ఎంసిపిఐ(యు) లో చేరిన ప్రజాసంఘాల నాయకులు
-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక





ఎన్నికల హామీలను విస్మరిస్తున్న పాలక పార్టీలకు ప్రజా ఉద్యమాలతోనే గుణపాఠం చెప్పాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఎంసిపిఐ(యు) ఆదివారం రోజు చెన్నారావుపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ గోర్మియా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరుతున్న ప్రజాసంఘాల నాయకులు జన్ను రమేష్ అబ్బదాసి అశోక్ మొగ్రి శ్రీనులకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఎన్నో ఆశలతో సాధించుకున్న రాష్ట్రంలో ప్రజా సమస్యలకు పరిష్కారం లేకపోగా అప్పుల కుప్పగా మారిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అందని ద్రాక్షగా మారాయని గత ప్రభుత్వాల వైఫల్యాలని ఎత్తిచూపుతూ పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో రైతాంగం ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన సరైన విధంగా ఎరువులు అందించకపోవడం, ప్రకృతి వైపరీత్యాలు సైతం సహకరించక రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయి ప్రజల అవస్థలు పడుతున్నారని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని గొప్పగా చెప్పి ఆచరణలో కొద్దిమందికే ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఇలాంటి పరిస్థితుల్లో సమస్యల పరిష్కారానికి ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐక్య ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మండల నాయకులు శ్రీను మెతుకుపల్లి రాజిరెడ్డి అచ్చ తదితరులు పాల్గొన్నారు.

# తొలితరం ఉద్యమంలో కీలక భూమిక కొండ లక్ష్మణ్ బాపూజీ

- నిజాం నిరంకుషానికి ఎదురీగిన పద్మశాలి ముద్దుబిడ్డ లక్ష్మణ్ బాపూజీ
- పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి
- పద్మశాలి సంఘం అధ్యక్షులు వెలిదె వెంకటేశ్వర్లు

ఆత్మకూర్ సెప్టెంబర్ 21, ( తెలంగాణ పత్రిక):



తెలంగాణ రాష్ట్ర లో తొలితరం ఉద్యమకారుడుగా పేరుగాంచిన పద్మశాలి ముద్దుబిడ్డ కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని జరుపుకున్నామని పద్మశాలి మండల అధ్యక్షులు వెలిదె వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పద్మశాలి సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు ఎనలేని అని కొనియాడారు. మూడు దశల ఉద్యమాలకు ఊపిరి పోసాడని అలాగే విశాలాంధ్రను తీవ్రంగా వ్యతిరేకించి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని నిజాం నవాబు యొక్క నిరంకుశ పాలనపై అలుపెరగని పోరాటం చేశారని తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక ప్రదర్శించారని ఆయన గూర్చి తెలియజేశారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల కోరిక మేరకు మంత్రి పదవిని కూడా రాజీనామా చేయడం అప్పట్లో సంచలనం సృష్టించిందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు మార్త రంజిత్ కుమార్, చిమ్మని బిక్షపతి, వెంగళదాసు వెంకట నర్సు, వడ్డేపల్లి ప్రసాద్, పాపాని రవీందర్, చిందం నరేందర్, అల్వాల రవి,కొంపల్లి రవీందర్, మార్త కేదారి, వడ్డేపల్లి వేణుగోపాల్, వెలిదె సుదర్శన్, రాజు, దశరథం రామారావు ,సదానందం, పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొనడం తదితరులు పాల్గొన్నారు.

# కీర్తి చక్ర అవార్డు అందుకున్న జేఎస్కే తులసీదాస్

-హైదరాబాద్ రవీంద్ర భారతి లో అవార్డు ప్రధానం..

ఖమ్మం, సెప్టెంబర్ 21(తెలంగాణ పత్రిక)



ఖమ్మం పట్నానికి చెందిన డాక్టర్ జెట్టి శ్రీకృష్ణ తులసీదాస్ ప్రతిష్టాత్మకమైన కీర్తి చక్ర పురస్కార్ జాతీయస్థాయి అవార్డు శనివారం నాడు హైదరాబాద్ రవీంద్రభారతిలో శ్రీ గౌతమేశ్వర శ్రీ ఆర్యాణి సంస్థలు ఆధ్వర్యంలో డా. జి. వెన్నెల గద్దర్ తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ చేతులు మీదగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారత్ మాతాకు అభినందనలు సంకలన పుస్తక ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. సభ అధ్యక్షులు డా. దూడపాక శ్రీధర్ వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ కలలు సాహిత్యం ప్రాచీన కలలను వెలికి తీసే అందుకు ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం నిర్వహణలో భాగంగా అవార్డులు ప్రధానం చేయడమేనని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు కూచిపూడి నృత్యం ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో డా. వైరాగ్యం ప్రభాకర్ , ప్రముఖ కవి, విమర్శకులు, శతాధిక పుస్తక ప్రచురణ కర్త గుమ్మడి ఉజ్వల ఒమర్ ఏజాస్ ఖాన్ రచయిత, ఢిల్లీజీ తెలంగాణ ఉద్యమ జానపద కళాకారులుడా. దీటి గోపాలకృష్ణయ్య, ప్రముఖ సామాజిక కార్యకర్త, వినాయక ఫౌండేషన్ కుంచాల లావణ్య , ప్రముఖ స్త్రీ అలంకరణ నిపుణురాలు యాదగిరి శ్రీనివాస్ , సేంద్రీయ వ్యవసాయ పరిశోధన నిపుణులుడా. వికె. వికె. కళాధర రావు , ప్రముఖ యోగా గురువులుడా. పారువెల్లి దుర్గ భవాని , ఉజ్వల మణి రాయల్ , కవయిత్రి, ముఖ్య కార్యవర్గ సభ్యులు, ఆర్యాణి ఫౌండేషన్డా. టి. శ్రీధరాచార్యులు . అవిఘ్న ఆర్యాణిత,. అనుజ్ఞద్వైత తెలంగాణ ఏపీ మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు . జె ఎస్ కే తులసీదాస్ కు అభినందనలు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త నిర్మల నిస్వార్థ వాగ్వినయ భూషిత రత్న, నవ మార్గదర్శి, ఉప పీఠాధిపతి మరియు శ్రీ.శ్రీ.శ్రీ కవితమ్మ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జె ఎస్ కే తులసీదాస్ అవార్డు రావడం పట్ల ఖమ్మం శ్రీరామ్ నగర్ వినాయక ఉత్సవ కమిటీ అభినందనలు తెలిపారు. అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో సేవలందిస్తూ ప్రవచనాలు హిందూ సాంప్రదాయ కార్యక్రమాల్లో దుర్గా పాల్గొని కార్యక్రమాలు విజయవంతంలో కళా రంగంలో మరియు సాహిత్య రంగంలో చరిత్ర రంగంలో పురాణ రంగంలో కార్యక్రమాలు చేస్తూ అనేక మన్ననాలు పొందారు. పిల్లలు సాహిత్యం సాంప్రదాయం విలువలు గౌరవం పట్ల ఉండేందుకు చిన్ననాటి నుండే పుస్తకాలు అలవాటు పట్టణం పట్ల అభిరుచులు ఉండే విధంగా పిల్లలకు ఆధ్యాత్మికమైన పుస్తకాలు అందజేస్తూ విద్యారంగంలో విద్యార్థులు ముందడుగు వేయాలని సంకల్పంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

# భవిష్యత్తు తరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించాలి

-బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చల్లానాగులు
-గుడివావరణంలో మొక్కలు నాటిన పార్టీ కమిటీ.

తల్లాడ, తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21



తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో సేవా పక్వాడ భాగంగా తల్లాడ మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో పార్టీ మండల కమిటీతో కలిసి గుడి ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం చల్లా నాగులు మాట్లాడుతూ బిజెపి పార్టీ అధిష్టానం సూచన మేరకు సేవ పక్షంలో భాగంగా వివిధ కార్యక్రమాలు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్తు తరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించిన వాళ్ళము అవుతామని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్యాన్ని తగ్గించాలని మొక్కలు పెంపకం వలన కాలుష్యం తగ్గి సకాలంలో వర్షాలు పడి పంటలకు అనువుగా ఉంటుందని కాలుష్య నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చల్ల నరేష్ ప్రధాన కార్యదర్శి రాయల్ రమేష్ మండల ట్రెజరీ యద్దనపూడి శ్రీనివాసరావు మండల కార్యదర్శి తమ్మిశెట్టి కృష్ణ సొసైటీ మాజీ డైరెక్టర్ మట్ట శీను యువ మోర్చా కటిక నరసింహారావు బిజెపి సీనియర్ నాయకులు వెంకటయ్య ఉదగిరి రామారావు తెలంగాణ ఉద్యమకారులు ఆర్ఎస్ఎస్ కార్యకర్త తొండపు రవి పాల్గొనడం జరిగింది.

# మహాలయ అమావాస్య సందర్భంగా పితృదేవతలకు తర్పణవిధి సమర్పించిన

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక )

మహాలయ అమావాస్య (పిత్ర అమావాస్య) సందర్భంగా,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్, పితృదేవతలకు తర్పణవిధి, సమర్పించారు. ఆదివారం పాత పాల్వంచలోని కొత్వాల, స్వగృహంలో పూజారి పురాణం పవన్ కుమార్ శాస్త్రి, ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పితృదేవతలకు శాంతి కొరకు,తర్పణవిధి, నిర్వహించబడుతున్నదని పూజారి అన్నారు. ఈ సందర్భంగా కొత్వాల తో పాటు ఆయన సతీమణి విమలాదేవి దంపతులు పూజారికి స్వయంపాకం సమర్పించారు.



## పాతులోతు దస్సి చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర రావు

తెలంగాణ పత్రిక /సెప్టెంబర్ 21 /అడవిదేవులపల్లి :





అడవిదేవులపల్లిమండలంలోని గోనియా తండ గ్రామానికి చెందిన పాతులోతు దస్సి ఈనెల 11వ తేదీన యూరియా బస్తా కోసం క్యూ లైన్ లో నిలబడి యూరియా దొరకక జరిగిన తోపులాటలో కింద పడిపోయి తొంటి ఎముక విరిగి ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు.కాగా సంఘటన జరిగిన రోజు వారి కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు చరవాణిలో సంభాషించి,ఆమె మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. ఆదివారం గోనియా తండా గ్రామానికి చేరుకొని పాతులోతు దస్సి చిత్రపటానికి పూలమాలవేసి పూలమాల నివాళులు అర్పించి మాట్లాడారు ఇప్పటికైనా చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి,రైతులు పడుతున్న గోసను చూసైనా యూరియా బస్తా కోసం ప్రాణాలు పోతున్న తరుణంలో వెనువెంటనే అందరికీ యూరియా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు .అలాగే దస్సి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి,వారి కుటుంబ సభ్యులకు తక్షణమే 5 లక్షల ఎక్స్గ్రేషియాను సైతం ప్రకటించి, ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం తక్షణ ఆర్థిక సహాయం 20 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.వారి వెంట మాజీ జడ్పిటిసి కుర్ర సేవ్య నాయక్,మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, పాతులోతు స్వామి నాయక్,కుర్ర బీమా నాయక్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐజేయు జిల్లా కమిటీ సభ్యులను కలిసిన వీణవంక ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు

-నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కమిటీ సభ్యులు



వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 21( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల ప్రెస్ క్లబ్( ఐజేయు ) నూతన కార్య వర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా పడిదెల పాపారావు,నూతన అధ్యక్షునిగా జగన్నాథుల సతీష్, ప్రధాన కార్యదర్శిగా పులాల శంకర్, ఉపాధ్యక్షులుగా ఎంఏ సాజిద్ పాష, పత్తి కొండల్ రెడ్డి, కార్యదర్శిగా ఉయ్యాల పరశు రాములు, కోశాధికారిగా కంకల రమేష్ ను ఎన్నుకోగా, ప్రెస్ కమిటీ ప్రత్యేక సలహాదారులుగా గెల్లు శ్రీనివాస్, మిడిదొడ్డి పరుశరాములు, దాసరపు రాధాకృష్ణ ను ఎన్నుకోగా, ఆదివారం జిల్లా కమిటీ సూచన మేరకు, జిల్లా అధ్యక్షులు గాండ్ల శ్రీనివాస్, కార్యదర్శి చంద్రశేఖర్ తో సమావేశమయ్యారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు, వీణవంక ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, సలహాదారులు, ప్రెస్ క్లబ్ సభ్యులు యారా కుమార్,ముద్దెర శ్రీనివాస్, మండల సంపత్, కదబంద ప్రవీణ్ కుమార్, నాగుల కిరణ్, అయిందల అంజి, ఓరెం సాగర్ తదితరులు పాల్గొన్నారు.ం

## ' తాళం వేసిన ఇల్లే లక్ష్యం దసరా సెలవుల వేల జర జాగ్రత్త

-సదాశివనగర్ ఎస్సై:పుష్ప రాజ్.

సదాశివనగర్, సెప్టెంబర్21(తెలంగాణ పత్రిక):




దసరా పండుగ వేళ సొంతూళ్లకు వెళ్లాలనుకుంటున్నారా?అయితే బీ కేర్?ఫుల్?.మీరలా వెళ్లి,ఇలా తిరిగి వచ్చేసరికి ఇళ్లు గుల్ల అయ్యే ప్రమాదముందని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ అన్నారు.దసరా సెలవుల్లో తాళాలు వేసి ఉన్న నివాసాలే దొంగల టార్గెట్?.రాత్రి సమయాల్లో ఎవరికి కనిపించకుండా దొంగలు వస్తారు.దోచుకుపోతారు అని అందరూ అనుకుంటారు.కానీ గ్రామీణ ప్రాంతాల్లో పక్కింటి వారు ఉన్నారో లేరో అనే సంబంధం లేకుండా ఒకరికొకరు వ్యవహరిస్తుంటారు.దీంతో కాలనీల్లో దొంగలు యథేచ్ఛగా సంచరిస్తూ ఏ ఇంటికి తాళం ఉందో నిఘా వేస్తూ చోరీలకు పాల్పడుతున్నారు.సెలవుల్లో వారంరోజుల పాటు చాలా మంది సొంత ఊళ్లకు పయనమవటం,విహారయాత్రలు,పుణ్యక్షేత్రాలకు ప్లాన్? చేసుకోవటం జరుగుతుంది.ఇదే అదునుగా భావించి ఇతర సమయాలతో పోలిస్తే మండలంలో సెలవు రోజుల్లో దొంగతనాలు అధికంగా నమోదవుతున్నట్లు పోలీసులు హెచ్చరిస్తున్నారు.

తెలంగాణ పత్రిక



## పెనుబల్లి మండల అధ్యక్షుడిని పరామర్శించిన డాక్టర్ మట్టా



సత్తుపల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)

పెనుబల్లి మండల అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు మనుమడు సత్తుపల్లి కిడ్స్ కేర్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ స్వయంగా హాస్పటల్ కు వెళ్లి బాబుని పరామర్శించి డాక్టర్ మౌలాలిని, బాబు కుటుంబ సభ్యులను ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని బాబు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవా పరివార్ జోనల్ లెవెల్ కాన్ క్లేవ్ కార్యక్రమం



కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21.

కోటగిరి మండల కేంద్రంలోని శ్రీసాయి అయ్యప్ప మందిరంలో ఆదివారం అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప సేవా పరివార్ జోనల్ లెవెల్ సమావేశం జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవలో నడవవలసిన విషయాలు, గురు స్వాముల బాధ్యతలు, అయ్యప్ప , మణికంఠ, ధర్మశాస్త్ర సంబంధమైన వివరాలను సంఘ సభ్యులకు వివరించారు, ఈ సమావేశంలో అదిలాబాద్, నిర్మల్, కేరళ, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుండి సమావేశానికి హాజరయ్యారు ఆలయ ధర్మకర్త పోలా విఠలావు గుప్తా , తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గోగినేని హనుమంతరావు, బీర్కూర్ గంగాధర్ గురు స్వామి , రాజా గురుస్వామి , శంకర్ గురుస్వామి, సుబ్రహ్మణ్యస్వామి, బర్ల రమేష్ స్వామి, అంజిబాబు స్వామి, వీరబాబు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

### పాతులోతు దస్సి కుటుంబాన్ని పరామర్శించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్,ఎమ్మెల్సీ శంకర్ నాయక్



తెలంగాణ పత్రిక/ సెప్టెంబర్ 21/ అడవిదేవులపల్లి:

మండల కేంద్రంలోని రైతు వేదిక దగ్గర ఈనెల 11వ తేదీన యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి తొక్కిసలాటలో చనిపోయిన మహిళ రైతు కుటుంబాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్,రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొక్కిసలాటలో మహిళా రైతు మృతి చెందడం బాధాకరమని, మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ తరుపున అలాగే బి ఎల్ ఆర్ బ్రదర్స్ తరపున బాధిత కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సాయం చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ బాలు నాయక్,మండల నాయకులు బండి నాగేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాస్,గోపగాని హనుమంతు, గుండా శ్రీను,చింతల నాగ వీరయ్య, అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు శీలం వీరాంజనేయులు,కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కమిటీ ఆగడాలను అరికట్టాలి

-పీడీ యాక్ట్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి
-రాష్ట్ర కార్యదర్శి విట్టల్ గౌడ్ డిమాండ్...

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21.

కోటగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతా పనివాళ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏ విటల్ గౌడ్ మాట్లాడుతూ..... నిజామా బాద్ జిల్లా ఆర్మూర్ ప్రాంతంలో రోజురోజుకు గ్రామ అభివృద్ధి కమిటీ ( వీడిసి) ఆగడాలు ఎక్కువఅతున్నాయన్నారు. గత మూడు రోజుల కిందట ఎర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీలు గౌడ గీత వృత్తిలపై దాడులు చేయడం జరిగిందన్నారు. గీత వృత్తి తోపాటు అన్నీ కుల వృత్తులపై గ్రామ అభివృద్ధి కమిటీలు రోజురోజుకు ఆగడాలు ఎక్కువ అవుతున్నాయని మండిపడ్డారు. కుల వృత్తులలో ఎక్కువ బీసీ వర్గానికి చెందినవారు



అధికంగా ఉంటున్నారని గుర్తు చేశారు. జిల్లాలలో ఉన్న పెత్తందారులు అగ్ర కుల నాయకులు వారి పెత్తనం కోసం వృత్తిదారులను కార్మికులను బలి చేయడం సరికాదన్నారు. నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నాగచైతన్య వి సి డి ఆగడాలపై వెంటనే స్పందించి సాధారణ స్థితికి తీసుకురావడం చాలా అభినందనీయమని కొనియాడారు. కుల వృత్తులపై దాడి చేస్తున్న వారిపై పీడియాక్ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో గ్రామ అభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని రాజ్యాంగం బుక్కులో పొందుపరచలేదని గుర్తు చేశారు. కొంతమంది రాజకీయ పెత్తందార్ల అవసరం కోసం కుల వృత్తులను వాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో కుల వృత్తిదారులపై దాడులు జరగకుండా అరికట్టాలన్నారు. విషయంపై నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్సీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎంపీ అరవింద్ వెంటనే స్పందించి భవిష్యత్ తరాల్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని వారికి కోరారు. లేని ఎడల బడుగు బలహీన వర్గాల బహుజన బిడ్డలందరూ ఏకమై ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలంగాణ గీత పరివారి సంఘం మండల నాయకులు బి. వెంకట్ గౌడ్ శ్రీధర్ గౌడ్ రాజాగౌడ్ కోటగిరి గీత కార్మికులు కృష్ణ గౌడ్ ప్రకాష్ గౌడ్ సాయి కృష్ణ గౌడ్ గంగా ప్రసాద్ గౌడ్ సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# అంబేద్కర్ కల్పించిన హక్కులను వినియోగించుకోవాలి

-తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 21

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులను అవగాహనా చేసుకొని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు, చురుకలు ఏడిటర్, ఆంధ్రప్రభ జిల్లా బ్యూరో మహమ్మద్ ఇమ్రాన్ అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఇమ్రాన్ పాల్గొని డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో ఘన నివాళ్లు అర్పించి మహానుభావుని సేవలను స్మరించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం,న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను,ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలి అని ప్రతి ఆదివారం అంబేత్కర్ స్మరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ అన్నారు.. అంబేద్కర్ రాజ్యాంగం రాయకుంటే పీడిత వర్గాలు అన్ని అడవుల్లో పశువుల



కాపరులుగా మిగిలిపోయేవారని అన్నారు. ఈ కార్యక్రమానికి మేము ఆహ్వానించగానే ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతంగా ముందుకు తీసుకు వెళ్ళుటకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథి ఎం డి ఇమ్రాన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో అంబేద్కర్ కల్పించిన హక్కులను సాధించుకొనుటకు ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలన్నారు. అవగాహణతో పోరాడి హక్కులను సాధించుకోవాలన్నారు. ప్రతి ఆదివారం రాజ్యాంగ నిర్మాత మహా మేధావి కార్యక్రామ్మన్ని నిర్వాహకులు డిక్కీ కోఆర్డినేటర్ నల్ల శ్యాంకి అభినందనలు తెలిపారు. కార్యక్రమం లో భాగంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేనేని రవీందర్ మాట్లాడుతూ ప్రస్తుతం యువత చెడు మార్గంలో ప్రయాణిస్తూ విలువలు, ఆశయలు లేకుండా జీవితం కొనసాగించడం ఆందోళన కలిగించే అంశామన్నారు. ప్రతి ఆదివారం కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా నిర్విరమంగా కొనసాగుతున్న అంబేద్కర్ స్మరణం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయులను కీర్తించాలని కోరారు. ప్రతి ఒక్కరు గొప్ప ఆశయంతో ముందుకు నడవాలి అని అన్నారు. అనంతరం టి డబ్ల్యు జె ఎఫ్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఆముద లింగారెడ్డి,మాట్లాడుతూ భారత సమాజంలో సామాజిక వివక్షత, మహిళా వివక్షత అనేక వివక్షతలు క్రోడికరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మంచి రాజ్యాంగం అందించారని అన్నారు. అంబేద్కర్ మహనీయుని సేవలు ప్రతి ఆదివారం స్మరించుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ద్యావర సంజీవరాజు, రేణిగుంట శ్రీనివాస్, సహాయ కార్యదర్శి, తెలంగాణ శక్తి ఎడిటర్ ఆనంతుల కాంతారావు మట్టిపూలు ఎడిటర్ తక్కళ్ల దేవయ్య,విజన్ ఆంధ్ర జిల్లా స్థాపర్ మద్రిపల్లి శ్రీనివాస్, ప్రజా తెలంగాణ టీవీ సీఈవో, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అజామ్, డిస్టిక్ బ్యూరో హకీమ్, స్టూడెంట్ అకాడమీ,రిపోర్టర్ ఖలీల్ ఉద్దీన్, మొహమ్మద్ షాహిద్ అలీ,ఎండీ అబ్దుల్లా, ఎండీ నయీమ్, కళావేదిక జిల్లా అధ్యక్షులు పులి గోవర్ధన్,రిటైర్డ్ ఎంఈఓ మద్దెల నారాయణ,జిల్లా ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కాయితి శ్రీనివాస్, ,కంటె అంజయ్య,నల్ల సురేష్,సుమన్, బొట్ల విజయ్,రతన్, సంకె మహేష్, దాసండ్ల కమలాకర్ లక్కం సురేష్, దుమాల గంగాధర్, కండ్లే హన్మంతు, తదితర అంబేద్కర్ వాదులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి ముదిరాజుల జల్లు

-మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో 40 కుటుంబాల చేరిక

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం : పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శక్తి రోజురోజుకి పెరుగుతున్నది. తిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన ముదిరాజు వర్గానికి చెందిన సుమారు 40 కుటుంబాలు ఆదివారం బిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు



దయాకర్ రెడ్డి పార్టీలో చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెంచుకుని వస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రజల మనసులు గెలుచుకుంటున్నాయని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులవుతున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్, నాయకులు జడల రమేష్, చీకటి శ్రీను, బాజా సత్యనారాయణ, నేలమర్రి నాగేందర్, సోమనబోయిన మహేష్, మల్లారపు యాకన్న, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

### కుత్బుల్లాపూర్ విజయదశమి ఉత్సవం ఆత్మీయ వాతావరణంలో శివ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల, వేణుగోపాలపురం బస్తీ లో ఘనంగా నిర్వహించబడింది.

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిహెచ్ఎంసి కార్మిక విభాగానికి చెందిన పోతురాజు సైదులు మాట్లాడుతూ, "సమాజ నిర్మాణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం కీలక పాత్ర పోషిస్తోంది. సేవా కార్యక్రమాల్లో స్వయంసేవకులు చూపుతున్న త్యాగం, క్రమశిక్షణ ప్రశంసనీయమైనది" అని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర క్రీడా భారతి ప్రధాన కార్యదర్శి బి. హనుమంతు గారు మాట్లాడుతూ, "1925లో ప్రారంభమైన రాష్ట్రీయ



స్వయంసేవక్ సంఘం శతాబ్దకాలంగా సమాజ నిర్మాణంలో నిరంతరంగా కృషి చేస్తోంది. పంచపరివర్తన ద్వారా సమాజంలో శాశ్వత మార్పులు తీసుకురావచ్చు" అని ఉద్ఘాటించారు.
ఈ కార్యక్రమంలో నగర సంఘచాలక్ పసుపులేటి నరేంద్ర కృష్ణ గారు, కార్యవాహ ఎన్. బీమ్సేన్ గారు, బస్తీ ప్రముఖ్ రాకేష్ గారు తదితరులు పాల్గొన్నారు.
ఉత్సవం ప్రారంభానికి ముందు విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, భగవద్గీత సామూహిక పారాయణం అందరిని ఆకట్టుకున్నాయి. పూర్తి గణవేష్‌లో (యూనిఫారం) పాల్గొన్న స్వయంసేవకులతో ప్రాంగణం సందడి చేసింది. కాలనీలోని స్థానికులు కుటుంబ సభ్యులతో సహా పెద్ద ఎత్తున హాజరై విజయదశమి ఉత్సవాన్ని మరింత విశిష్టం చేశారు.
-భాస్కర్ ప్రబారి, వేణుగోపాలపురం బస్తీ బాలానగర్
- బోయిన్పల్లి బాగ్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్

# క్రీడాకారులకు నగదు బహుమతి 500 రూపాయలు అందజేసిన

-కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇన్చార్జి బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు కోరపల్లి రాజేష్

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్

క్రీడాకారులకు 5వేల నగదును అందజేసిన కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇంచార్జ్ బి.ఆర్.ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు కోరపల్లి రాజేష్ జయశంకర్ జిల్లా భూపాలపల్లి నియోజకవర్గం తన స్వగ్రామం చల్లగరిగలో బతుకమ్మ దసరా పండుగను పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంటు నిర్వహిస్తున్న సందర్భంగా



క్రీడాకారులకు ఐదువేల నగదును అందజేసిన కోరపల్లి రాజేష్ అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి రాజేష్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి అని చెడు అలవాట్లకు పోకుండా గ్రామంలో ఎలాంటి ఆపద వచ్చినా సహాయం సహకారాలలో మీతో పాటు ముందు వరుసలో నేను కూడా కలిసి సాయం అందిస్తానని క్రీడలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని యువతను ఉద్దేశించి మాట్లాడారు, క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన వారిలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ లు క్రాంతి కుమార్ రెడ్డి,అశోక్ రెడ్డి, మార్క నగేష్, క్రికెట్ టోర్నమెంట్ అధ్యక్షులు ఇంచర్ల రాకేష్, కొత్త శ్రీకాంత్, వేణు, గొల్లపల్లి రాజు, చల్ల శ్రీనివాస్ రెడ్డి దామెర రాజు, గుండెపురెడ్డి రాజు, సంపత్, దేవేందర్, సంపత్, సురేష్ తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

కరీంనగర్, సెప్టెంబర్ 21 తెలంగాణ పత్రిక :

పితృ అమావాస్య సందర్భంగా అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గాంధీరోడ్ లోని ఎస్ఆర్ఆర్ కాంప్లెక్స్ చౌరస్తా వద్ద భక్తిపూర్వకంగా అన్నప్రసాదం పంపిణీ చేశారు.సుమారు 500 మంది దినసరి కూలీలు, చిరు వ్యాపారులకు సమితి సభ్యులు దాతల సహకారంతో అన్నదానం నిర్వహించారు. ప్రతి అమావాస్య రోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు జరుగుతాయి సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు కైలాస కిషోర్, గుండ



రవి, వేణు, జి. శివ, జిల్లా జగదీష్, ఛాటి పల్లి సుభాష్, వెంకటేశం ముప్ప, సామ మహేష్, పి. విజయ్ మిత్రబృందం తో పాటు వాసవి క్లబ్ కపుల్స్ కరీంనగర్ అధ్యక్షుడు జిల్లా జగదీష్, గణేష్



నగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం సభ్యులు గుండ రవి, ప్రముఖ వ్యాపారులు, అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు సహా సుమారు 60 మంది దాతలు ఈ సేవా కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యాదిలో కళాకారుల పాట ఆట

కామారెడ్డి, సెప్టెంబర్ 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కవులు, కళాకారుల పాత్ర పై సాంస్కృతిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో 21 సెప్టెంబర్ 2025న పెన్షనర్స్ భవన్ నిజామాబాదులో కమిటీ సభ్యులు రాధా కిషన్ అధ్యక్షతన సభను నిర్వహించారు. ఈ సభలో అరుణోదయ, ప్రజానాట్యమండలి అరుణోదయ సంస్కృతి సాంఖ్య భాగస్వామ్య సంఘాల నాయకులు దాసు సిరపలింగం, అబ్బుల్, చరణ్, సర్దారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్యను, అమరవీరులను స్మరిస్తూ సాంస్కృతిక సభను ప్రారంభించారు. సభలో గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ లెఫ్టినెంట్ డాక్టర్ మేకల రామస్వామి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కవులు, కళాకారులు చేసిన కృషితోనే ప్రజా చైతన్యం వచ్చిందని, తత్ఫలితంగా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాటం విస్తృతమై నైజాం రాజును ప్రజలు గద్దెదించారని అన్నారు. ఆనాటి తెలంగాణలో నిజాం నవాబుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టి రైతాంగ సాయుధ పోరాటాన్ని 1948 నుండి 52 వరకు నిర్వహించారని, నిజాము ప్రభుత్వ సైన్యాధిపతిగా ఉన్న కాసిం రాజ్వి తెలంగాణ ప్రజలను కమ్యూనిస్టులను సుమారు 2 వేల మందిని చంపారని, వేలాది మంది మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారని తెలిపారు. ఎర్రజెండా నీడలో ప్రజలు జాగృతం చేసి 3000 గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలను





ఏర్పాటు చేసి, 10 లక్షలు ఎకరాల భూమిని ప్రజలు స్వాధీనం చేసుకున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తి భారతదేశాన్ని ఆలోచింప చేసిందని, దేశంలో అనేక ప్రాంతాల్లో పోరాటాలకు మార్గాన్ని సుగుమం చేసిందని ఆయన తెలిపారు. కమ్యూనిస్టులు ప్రజలు తమ త్యాగాలతో నిజాము సర్కారుని వెనక్కి కొట్టగా, భారత ప్రభుత్వం కమ్యూనిస్టులను దెబ్బతీసే కుట్ర చేసిందని ఆయన తెలిపారు. ఈ ఉద్యమంలో బందగి, కవి ప్రాణాలను బలిఇచ్చారని ఇంకా అనేకమంది కళాకారులను హత్య చేశారని ఆయన తెలిపారు. బండి యాదగిరి, సుద్దాల , కృష్ణమాచార్య లాంటి కవులని జైల్లో నిర్బంధించారని ఆయన వివరించారు. ప్రజల కోసం ఆలోచించడం, కవిత్వం రాయడం, పాట పాడడం హిమాలయాల కన్నా ఉన్నతమని ఆయన అన్నారు. నిజామాబాదులో ప్రత్యేకంగా ఈ సభను నిర్వహించినందుకు ఆయన అభినందించారు. ఈ సభలో అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు సిరపలింగం లు మాట్లాడుతూ "కళ కల కోసం కాదని,ప్రజల కోసం అని" అందుకే ప్రజా కళాకారులను యాది చేసుకోవడం ప్రజా కళా సంస్థల బాధ్యతని వారు తెలిపారు. సమాజానికి ఆర్థికం పునాదిగా ఉండి, కళలు సంస్కృతి ఉపరి కట్టడం గా ఉంటాయని, సమాజంలో సమస్యలపై ఉద్యమం రావడానికి, వచ్చిన ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి ప్రజా కళారూపాలు దోహదం చేస్తాయని వారు తెలిపారు. బండి వెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి ఏ బండ్లెలవస్తావు కొడుకో నైజాం సర్కారోడా" పాట నుండి ఇదేనండి ఇదేనండి తెలంగాణ కమ్యూనిస్టు గుండెకాయ కష్టజీవికలల కోనాపాట వరకు ప్రజల్ని కదిలించి ఉద్యమ కర్తవ్యాన్ని నిర్దేశించేటట్లు చేశాయని వారు తెలిపారు. నేటి భారతదేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రకరకాల అంశాలపై ప్రజా కళాకారులుగా స్పందించి కళారూపాలను రూపొందించడం మా సంస్థలు బాధ్యతగా భావించి పనిచేస్తున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డప్పు ప్రదర్శన, డోలు ప్రదర్శన, గొల్లియలు, నృత్యం, తెలంగాణ బ్యాలె దృశ్యాలు, పాండవుల కళాకారుల పాట, భజన కళాకారులు పాల్గొనీ ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. అరుణోదయ కళాకారులు అబ్బుల్, కె.గంగాధర్, నతానియల్, గోపాల్, బండమీది నరసయ్య, పోశెట్టి, మార్క్స్, శ్యామ్, సంజీవ్, డప్పు గంగారం, శివశంకర్, ప్రజానాట్యమండలి కళాకారులు గంగారాం, లక్ష్మన్, ఆర్గాన్ అంజన్న, డోలక్ నర్సింగ్, చంద్రకళ, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామ్ లీలా ఉత్సవాలు జయప్రదం చేయండి

-గంగుల కమలాకర్ కరీంనగర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21:

దసరా ఉత్సవాల్లో భాగంగా చింతగుంట ఎస్సారెస్పీ కెనాల్ వద్ద మొట్టమొదటిసారి రామ్ లీలా ఉత్సవాలను వచ్చే నెల రెండో తారీఖున పెద్ద ఎత్తున నిర్వహించడానికి మంజునాథ యూత్ ఫ్రెండ్స్ గుర్రాల జయప్రకాశ్ రెడ్డి నిర్వహణలో నిర్వహిస్తున్న ఈ ప్రోగ్రాంకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరుతూ ప్రచురించిన వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గంగుల కమలాకర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే పండుగ దసరా పండుగని ఈ పండుగకు చింతకుంట లో మొదటిసారి రామ్ లీలా ఉత్సవాలునిర్వహించడం అభినందన విషయమని దీనికి నిర్వహిస్తున్న నిర్వాహకులు జయప్రకాశ్ రెడ్డి మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఈ ఉత్సవానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు ప్రభుత్వం నుండి నగర పాలక సంస్థ నుండి సహకారాలు అందించాలని కోరారు దీనికి ప్రతి ఒక్కరూ సహకరించి ఈ ప్రోగ్రాం విజయవంతం కోసం కొత్తపల్లి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలతో పాటు కరీంనగర్ నగర ప్రజలు కూడా అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తాను స్వయంగా పాల్గొంటానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు



రవీందర్ రెడ్డి మాజీ కొత్తపల్లి మండల వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్ మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రేకుంట రాజు మండల యూత్ నాయకులు పెరుమళ్ళ కమల్ గౌడ్ టిఆర్ఎస్ నాయకులు బెజ్జంకి సంపత్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు మణికంఠ గౌడ్ సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా కాళోజి కళాక్షేత్రంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 21

హనుమకొండ జిల్లా కాళోజి క్షేత్రంలో కాకతీయ సంస్కృతిలలో పాల్గొన్న నాయిని రాజేందర్ రెడ్డి కొండ సురేఖ స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు.

## ఎల్ఓసి అందించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక, సెప్టెంబర్21(తెలంగాణ పత్రిక):

దుబ్బాక పట్టణానికి చెందిన పడమంటి ఆంజనేయులు తండ్రి పోచయ్య అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి బాధితునికి మెరుగైన చికిత్స కోసం 5 లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును మంజూరు కుటుంబ సభ్యులకు అందించారు. ఆపదలో అండగా నిలిచిన చెరుకు శ్రీనివాస్ రెడ్డికి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నషాముక్త భార త్ పై అవగాహన సదస్సు





( తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

నషా ముక్త భారత్' పై అవగాహన ఎన్ఎస్ఎస్ శీతాకాలపు ప్రత్యేక శిబిరం రెండవ రోజున వెదుళ్ళ చెరువు గ్రామంలో ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా నషా ముక్తి భారత్ పైఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెల్త్ జిల్లా కోఆర్డినేటర్ కరుణాకర్ గారు విచ్చేసి నషాముక్తభారత్ మరియు స్వదేశీ వస్తు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ యువకులు కూడా ఈ ప్రతిజ్ఞ చేశారు .మరో అతిథి దుర్గాప్రసాద్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల లక్షణాలు ,లక్ష్యాల గురించి వాలంటీర్లను ఉత్తేజపరిచారు. ఎన్ఎస్ఎస్ పి ఓ నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమానికి కళాశాల సిబ్బంది చంద్రమౌళి, పరశురాం, ఉపేంద్ర చారి, చామకూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నషాముక్త భార త్ పై అవగాహన సదస్సు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



నషా ముక్త భారత్' పై అవగాహన ఎన్ఎస్ఎస్ శీతాకాలపు ప్రత్యేక శిబిరం రెండవ రోజున వెదుళ్ళ చెరువు గ్రామంలో ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంగా నషా ముక్తి భారత్ పైఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెల్త్ జిల్లా కోఆర్డినేటర్ కరుణాకర్ గారు విచ్చేసి నషాముక్తభారత్ మరియు స్వదేశీ వస్తు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ యువకులు కూడా ఈ ప్రతిజ్ఞ చేశారు .మరో అతిథి దుర్గాప్రసాద్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల లక్షణాలు ,లక్ష్యాల గురించి వాలంటీర్లను ఉత్తేజపరిచారు. ఎన్ఎస్ఎస్ పి ఓ నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమానికి కళాశాల సిబ్బంది చంద్రమౌళి, పరశు రాం, ఉపేంద్ర చారి, చామకూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ గేమ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– తెలంగాణ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపల్ ఇస్మాయిల్..**

**–సెలవుల్లో విద్యార్థులు ఆన్లైన్ గేమ్స్ కి ఎడిట్ కావద్దని విజ్ఞప్తి**

కల్లూరు, సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)



కల్లూరు మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపల్ ఇస్మాయిల్ విద్యార్థుల తల్లిదండ్రులకు దసరా సెలవుల సందర్భంగా పలు సూచనలు చేశారు. విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతిలో ఉంటుందని విద్యార్థుల భవిష్యత్తు కంటే ఏది ముఖ్యం కాదని విద్యార్థులు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వివిధ ఆన్లైన్ గేమ్ లింక్స్ కి సంబంధించిన యాప్స్ కు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు మోటార్ సైకిళ్లు, సెల్ ఫోన్లు ఇవ్వడం అత్యంత ప్రమాదకరమని విద్యార్థుల కోసం అహర్నిశలు శ్రమించి దసరా సెలవుల్లో ప్రత్యేకంగా రూపొందించిన రికార్డ్స్ ఇచ్చామని తెలిపారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తు ఒక ఉపాధ్యాయులుగా తమకెంతో ముఖ్యమని విద్యార్థులను తొందరగా అట్రాక్ట్ చేసే సెల్ ఫోన్స్, ఆన్లైన్ గేమ్స్, రమ్మీ, పబ్జి, ఫ్రీ ఫైర్ వంటి వివిధ ఆన్లైన్ గేమ్స్ ద్వారా విద్యార్థులు మైండ్ డైవర్షన్ కు గురవుతుంటారని మానసికంగా ఆన్లైన్ గేమ్స్ కు ఆసక్తి చూపిస్తారని తల్లిదండ్రులు ఇంటిదగ్గర విద్యార్థుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. విద్యార్థులకు సెల్ ఫోన్స్ దూరంగా ఉంచాలని మీకు మీ పిల్లలు పట్ల ప్రేమ అనురాగం ఉన్నప్పటికీ వారి యొక్క ఉజ్వల భవిష్యత్తుకు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివే దిశగా అడుగులు వేయాలన్నదే తమ లక్ష్యమని అందుకే విద్యార్థుల పట్ల ఆన్లైన్ గేమ్స్, సెల్ ఫోన్స్, మోటార్ సైకిళ్ల కు దూరంగా ఉంచాలని తెలంగాణ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపల్ ఇస్మాయిల్ పేర్కొన్నారు.

# స్మశాన వాటిక నుండి నిమజ్జనం అయిన విగ్రహాలను తొలగించండి



కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21:

చింతకుంట లోని స్మశాన వాటికలో హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా నిమజ్జనంఐనా విగ్రహాలను ఎస్సారెస్పీ కెనాల్ నుండి తొలగించి వాటిని స్మశాన వాటికలో వేశారని ఇది హిందూ ప్రజలను అవమానించడమేనని దీనికి కారకులైన కాంట్రాక్టర్, నగరపాలక సంస్థ అధికారులపై చర్యలు తీసుకొని వెంటనే వాటిని తొలగించాలని,అదేవిధంగా చింతకుంట గ్రామాల ప్రజల కోసం ఉన్న స్మశాన వాటికలో కరీంనగర్ నుండి ట్రాక్టర్ ద్వారా ఆటోల ద్వారా సేకరించిన తడి పొడి చెత్తను డంపింగ్ యార్డ్ లో వేయకుండా స్మశాన వాటికలో వేయడం ద్వారా స్మశాన వాటిక మొత్తం చెత్తమయంగా మారి దుర్వాసనవస్తుంది అని, . దీని వల్ల చింతకుంట ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. కారకులైన సదర్ కాంట్రాక్టర్లు, అధికారులపై తక్షణమే చర్యలు తీసుకొని వాటిని వెంటనే తొలగించాలని చింతకుంట గ్రామానికి చెందిన భూక్య తిరుపతి నాయక్ గుర్రాల జయప్రకాశ్ రెడ్డి పెరుమళ్ళకమల్ గౌడ్ లుక్కా విజయ్ డిమాండ్ చేశారు లేనిపక్షంలో మంగళవారం రోజున చింతకుంట ప్రజల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఎస్ఆర్ఎస్పీ కెనాల్ వద్ద ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఇప్పటికే గ్రామ పంచాయతీని నగరపాలక సంస్థ లో విలీనం కావడంతో సరైన సౌకర్యాలు లైటింగ్ శానిటేషన్ సక్రమంగా లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని దీనిపై జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ కమిషనర్ తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# దేశప్రజల సంక్షేమం కోరుతూ పారిస్ చర్చిలో జనంపల్లి ప్రార్థనలు

కూకట్‌పల్లి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)



కూకట్‌పల్లిలోని రామకృష్ణ స్ట్రీట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆదివారం ఫ్రాన్స్ దేశంలోని పారిస్ పట్టణంలో ఉన్న చర్చిలో ఫాదర్ ను కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో బాగా అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ బాగుండాలని చర్చి ఫాదర్ సీనియర్ పోపును కలిసి పురేందర్ రెడ్డి ప్రార్థించారు. భారతదేశ ప్రజలతోపాటు రామకృష్ణ వీధి కాలనీవాసులకు, బంధుమిత్రులకు దేవుడి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఆశీస్సులు అందించిన పోప్ కు పురేందర్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.

# రేపటి నుంచి సామాన్యులకి పండగే.. పాలు నుండి టీవీ, కారు వరకు ఈ 400 వస్తువుల ధరల తగ్గింపు

సంగారెడ్డి సెప్టెంబర్ 21 (తెలంగాణ వత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సామాన్య ప్రజలకి ఖర్చుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం GST రేట్లను తగ్గించింది. అలాగే తగ్గించిన GST రేట్లను సెప్టెంబర్ 22 నుండి అమలు చేయాలని నిర్ణయించగా.... ఈ నిర్ణయంతో వంటగది నుండి మీ కారు, టీవీ-ఫ్రిడ్జ్, హెూమ్ అప్లియన్సెస్, పాలు-నెయ్యి-వెన్న, జున్ను, బట్టలు-బూట్లు వరకు ప్రతిదాని ధర మారుతుంది. GST రేట్ల తగ్గింపు ప్రయోజనాలను అందించడానికి ఇప్పటికే మదర్ డైరీ, అమూల్, ITC వంటి కొన్ని కంపెనీలు ఉత్పత్తుల ధరలను తగ్గించాయి. సెప్టెంబర్ 22 నుండి : కొత్త GST రేట్లు సెప్టెంబర్ 22 నుండి వర్తిస్తాయి. సెప్టెంబర్ 22 నుండి, GST కేవలం రెండు శ్లాబ్‌లలో 5% లేదా 18% మాత్రమే ఉంటుంది. పనీర్, నెయ్యి, సబ్బు-షాంపూ వంటి సాధారణ నిత్య వస్తువులతో పాటు AC, కారు 0% లేదా 5% GST శ్లాబ్‌లో ఉంచింది. GST రేట్లను మార్చడం ద్వారా పిండి, బియ్యం, పప్పులు, పాలు, నెయ్యి, వెన్న వంటివి కూడా చౌకగా మారతాయి. మొత్తంగా సెప్టెంబర్ 22 నుండి దాదాపు 375 వస్తువుల ధరలు తగ్గుతాయి. GST తగ్గింపుతో చౌకగా లభించే వస్తువుల లిస్ట్ ఇదే: పాశ్చురైజెడ్ పాలు, వెన్న, నెయ్యి, వెన్న నూనె, పాల స్ప్రెడ్‌లు, పనీర్ (చీజ్), పనీర్, రోటీ, చపాతీ, పాపడ్, పాస్తా, నూడుల్స్, కౌస్కాస్, పేస్ట్రీలు, కేకులు, బిస్కెట్లు, కార్న్ ఫ్లెక్స్, స్టీల్ గిన్నెలు, నమ్కీన్, భుజియా, మీక్షర్ (ప్యాకేజ్ చేసినవి), సాస్‌లు, మసాలాలు, మసాలా పొడి, టీ, కాఫీ పౌడర్, షికోరి కాఫీ గింజలు, జామ్, జెల్లీ, మార్మాలాడే, కొబ్బరి నీళ్ల (ప్యాక్ చేసినవి),



కండెన్సడ్ పాలు, టూత్ బ్రష్, డెంటల్-ప్లేట్ బ్రష్, టూత్‌పేస్ట్, పళ్ళ పొడి, టాయిలెట్ సబ్బు, షాంపూ, హెయిర్ ఆయిల్, షేవింగ్ క్రీమ్, షేవింగ్ లోషన్, ఆఫ్టర్ షేవ్, నేప్కిన్లు, పిజ్జా బ్రెడ్, పరాఠా, పరోటా బ్రెడ్, మట్టి గిన్నెలు, సిరామిక్ టేబుల్‌వేర్, కిచెన్‌వేర్, డ్రై ఫ్రూట్స్ ఖర్జూరాలు, అంజూర పండ్లు, పైనాపిల్, అవకాడో, మామిడి (ఎండినవి), సిట్రస్ పండ్లు (నారింజ, మాండరిన్లు, ద్రాక్షపండు, నిమ్మకాయలు) , ఇతర డ్రై ఫ్రూట్స్, గింజల మిశ్రమాలు (చింతపండు తప్ప), బ్రెజిల్ గింజలు, చక్కెర స్వీట్స్, చాక్లెట్, ఇతర బేకర్ల ఉత్పత్తులు, ఐస్ క్రీం, సూప్‌లు, రసం, టమోటా, పుట్టగొడుగుల నిల్వలు, వెనిగర్లో నానపెట్టిన కూరగాయలు, ఈస్ట్, బేకింగ్ పౌడర్, టెక్చ్సరైజ్డ్ వెజిటబుల్ ప్రోటీన్, ఎక్స్ట్రూడెడ్ నమ్‌కీన్, కొబ్బరి వెన్న, కొబ్బరి నూనె,కొబ్బరి పొడి, మాల్ట్-బార్లీ, కూరగాయల రసాలు, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషీన్, టెలివిజన్ సెట్లు (అన్ని సైజులు) , ఎయిర్ కండిషనర్, మైక్రోవేవ్ ఓవెన్, ఇండక్షన్ కుక్కర్, రైస్ కుక్కర్, హీటర్, గ్రైండర్, మిక్సర్, జ్యూసర్, కుట్టు మెషిన్, వాక్యూమ్ క్లీనర్, ఇస్త్రీ పెట్టె, హెయిర్ డ్రైయర్, హెయిర్ స్ట్రెయిట్నర్, ఎలక్ట్రిక్ షేవర్, రూ.2500లోపు ఉన్న చెప్పుల ధర, కార్పెట్, వెదురు, మెటల్ ఫర్నిచర్, చెక్క ఫర్నిచర్, ప్లాస్టిక్ మోల్డెడ్ ఫర్నిచర్, గ్లాస్ గాజులు, కొవ్వొత్తులు, గొడుగులు, హ్యాండ్‌క్రాఫ్ట్ హ్యాండ్‌బ్యాగులు, పౌచ్‌లు, పర్సులు, హ్యాండ్‌బ్యాగులు, షాపింగ్ బ్యాగులు, చేతితో తయారు చేసిన శాలువాలు, టోపీలు, పెన్సిళ్లు, క్రేయాన్లు, పాస్టెల్లు, సుద్ద, రబ్బరు బ్యాండ్లు, ట్రైసైకిళ్లు, స్కూటర్లు, పెడల్ కార్లు, బొమ్మలు, ప్లేయింగ్ కార్డ్స్, చెస్ బోర్డు, క్యారమ్ బోర్డు, ఎడ్యుకేషనల్ టాయ్స్, పేపర్‌బోర్డ్, వ్యక్తిగత ఉపయోగం కోసం అన్ని మందులు, డయాగ్నస్టిక్ కిట్లు, రియాజెంట్లు, ఫీడింగ్ బాటిళ్లు, సర్జికల్ చేతి గ్లవుజులు, కాంటాక్ట్ లెన్సులు, టాల్కమ్ పౌడర్, ఫేస్ పౌడర్, సిమెంట్, జనపనార, వరి పొట్టు, జిప్సం, సిసల్, బాగస్సే, పత్తి కాండాలు, సిరామిక్ బిల్డింగ్ బ్రిక్స్, బ్లాక్స్, టైల్స్, తబలా, మృదంగం, వీణ, సితార్, ఫ్లూట్, షెహనాయ్, ఢోలక్, సైకిల్, డిష్ వాషర్, బైక్స్ (350cc వరకు), స్కూటర్లు, మోపెడ్‌లు, ఆటో, ఈ-రిక్షా,కార్లు (చిన్న ఇంకా మధ్య), విద్యుత్ వాహనాలు, అంబులెన్స్, బస్సులు, ట్రక్కులు, టైర్లు, ట్రాక్టర్ విడి భాగాలు, అగ్గిపుల్లలు ఇంకా కొన్ని ఇతర ఉన్నాయి. దేని ధరలు పెరుగుతాయంటే : పాన్ మసాలా, అన్ని ఫ్లేవర్స్ లేదా స్వీట్ వాటర్, ఆల్కహాల్ లేని పానీయాలు, కార్బోనేటెడ్ పండ్ల పానీయాలు, కెఫిన్ ఉన్న పానీయాలు, మొక్కల ఆధారిత పాల పానీయాలు, ముడి పొగాకు, పొగాకు ఉన్న ఉత్పత్తులు, సిగార్లు, సిగరెట్లు పొగాకు/నికోటిన్ ఉత్పత్తులు, బొగ్గు, బ్రికెట్లు, బొగ్గుతో తయారైన ఘన ఇంధనాలు, లిగ్నైట్, మెంథాల్ ఉత్పన్నాలు, బైక్స్ (350cc పైన), SUVలు, లగ్జరీ కార్లు, రివాల్వర్లు ఇంకా పిస్టల్స్, ప్రైవేట్ జెట్‌లు, వ్యాపార విమానాలు, హెలికాప్టర్లు, షిప్స్ ఉన్నాయి.

# శక్తి సహితమే శివం , శక్తి రహితమే శవం, తాడేపల్లి హనుమత్ ప్రసాద్

**-ఘనంగా ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం..**

**-ప్రశాంత్ నగర్ బస్తీలో కన్నుల పండువగా విజయదశమి ఉత్సవం..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 21,(తెలంగాణ పత్రిక)

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించి 100 వసంతాలు పూర్తయిన సందర్భంగా శేరిలింగంపల్లి నగర్, ప్రశాంత్ నగర్ బస్తీలో శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం విజయదశమి ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ డిబి రావు గారు ముఖ్యఅతిథిగా, వనవాసి కళ్యాణాశ్రమం ప్రాంత సహ కోశాధికారి శ్రీ తాడేపల్లి హనుమత్ ప్రసాద్ గారు ముఖ్య వక్త గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారతదేశం ఎన్నో దాడులను ఎదుర్కొని తట్టుకొని నిలబడగలిగిందని అన్నారు.



స్వాతంత్రోద్యమ సమయంలో మనమంతా ఒక్కటిగా కలిసి పోరాటం చేసేలా సమిష్టి భావన పెంపొందించాలనే ఉద్దేశంతో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించారని అన్నారు. నాటి నుండి నేటి వరకు ఎన్నో ఆటుపోట్లను, పరీక్షలను ఎదుర్కొని ఆర్ఎస్ఎస్ శత వసంతాలను పూర్తి చేసుకున్నదని అన్నారు. ఎక్కడ ప్రకృతి విపత్తులు సంబంవించినా మొదట సేవలో నిమగ్నమయ్యేది స్వయం సేవకులేనని అన్నారు. నాటి దివిసీమ ఉప్పెన ఐనా.. నిన్న మొన్నటి కరోనా విపత్కర పరిస్థితులైనా.. సంఘ కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో బాధ్యతగా వ్యవహరించారన్నారు. శక్తి సహితమే శివం శివం... శక్తి రహితమే శవం శవం... కాబట్టి అందరూ సంఘటితమై ఉండాలన్నారు. అందుకోసం ఐదు అంశాలపై సూచించారు. 1)కుటుంబ విలువలు కాపాడాలి. 2)స్వదేశీ వస్తువులను వాడాలి. 3)పర్యావరణ పరిరక్షణ. 4)పౌర విధులకు కట్టుబడటం. 5) సామాజిక సమరసత అంటే అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉత్సవంలో భాగంగా మొదట ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది గణ వేష ధారి స్వయం సేవకులతో పాటు ఆదర్శనగర్ కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# కేసీఆర్, హరీశ్ రావు కృషితోనే ఆయిల్ పామ్ కర్మాగారం నిర్మాణం

**-మంత్రి తుమ్మల చెప్పింది నిజం కాదు...**

**– మీడియా సమావేశంలో బీ ఆర్ ఎస్ నాయకులు**

నంగునూరు, సెప్టెంబరు 21(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట గ్రామంలో అన్ని హంగులతో దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆయిల్ పామ్ కర్మాగారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు కృషితోనే మంజూరు అయ్యిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఆదివారం నంగునూరులోని బీ ఆర్ ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. బీ ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత రెడ్డి, మాజీ జెడ్పీటీసీ దువ్వల మల్లయ్య, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ(సిద్ధిపేట) వేముల వెంకట రెడ్డి, ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, పీ ఏ సీ ఎస్



ఛైర్మన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లెంకి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాటలను ఖండించారు. నర్మెట గ్రామంలో పామ్ ఆయిల్ కర్మాగారం ఏర్పాటుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు పూర్తి చర్యలు తీసుకున్నారని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు కర్మాగారాన్ని తామే ఏర్పాటు చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీ ఆర్ ఎస్ హయాంలో చేసిన పనిని తామే చేశామని చెప్పడం కాంగ్రెస్ పార్టీ నాయకుల అవివేకానికి నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రాంత రైతులు అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో తెలంగాణ ప్రాంతంలో పామాయిల్ తోటలను పెంచే విధంగా రైతులను ప్రోత్సహించిన ఘనత హరీశ్ రావుకు దక్కుతుందన్నారు. ఆయిల్ పామ్ తోటలను పెంచిన రైతులకు మార్కెట్ సౌకర్యంతో పాటు, నిరంతర ఆదాయం స్థానికంగా ఉండే విధంగా కర్మాగారాన్ని మంజూరు చేశారని, నిర్మాణ పనులు బీ ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మొదలయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ నాయకులు తామే కర్మాగారం ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆరెపల్లి రాజయ్య, అల్లిబిల్లి నర్సింగరావు, కోల మహేందర్ గౌడ్, చింతల రాంరెడ్డి, కరెడ్ల లక్ష్మారెడ్డి, వర్దోలు వేణు చక్రవర్తి, నిమ్మ శ్రీనివాసరెడ్డి, రేకులపల్లి వెంకట్ రెడ్డి, అనగోని పర్శరాములు గౌడ్, మ్యాక కనకయ్య, దేవులపల్లి కనకయ్య, గోనెపల్లి సిద్ధేశ్వర్ గౌడ్, ఉల్లి మల్లయ్య, బడే రాజయ్య, అరవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ఏసుబాబుకు ఘన సన్మానం

(తెలంగాణ పత్రిక ) కూసుమంచి..సెప్టెంబరు 21



కూసుమంచి మండల కేంద్రంలోని సిఎస్ఐ ఇమ్మానియేలు చర్చి పాస్టర్ రెవరెండ్,నక్క ఏసుబాబుకు ఆదివారం సంఘస్తులు ఘన సన్మానం చేశారు.ఈ చర్చిలో గత 16 నెలల పాటు సేవలందించి వైరా మండలం గోవిందపురం చర్చికి బదిలీ కావడంతో ఏసుబాబు,కరుణకమలాకర్ దంపతులకు సన్మానం చేశారు.వారికి శాలువాలు కప్పి,నూతన వస్త్రాలు బహుకరించారు.ఈ సందర్భంగా సంఘస్తులు మాట్లాడుతూ ఏసుబాబు కూసుమంచి పాస్ట్రేట్ కు చేసిన సువార్త పరిచర్య గురించి, చర్చి అభివృద్ధి కి,చేసిన సేవలు,చర్చి నిర్మాణం ఆయన చేసిన కృషిని వివరించారు.ఈ కార్యక్రమంలో సంఘపె ద్దలు,పాస్ట్రేట్ కోశాధికారి సరిత,సంఘస్తులు,అరు ణ,కృపా,గోపాల్,మార్టిన్,కళ్యాణి,అబ్రహం,జాన్ కుమారి,ఉషా, బాను,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 21 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణలోని సంప్రదాయాలకు సంస్కృతికి ప్రతీక బతుకమ్మ. ఈపండుగ వచ్చిందటే ఆడపడుచులకు ఎనలేని ఆనందం పూల పండుగ ప్రారంభమైంది. ఇక ఊరూవాడా మహిళలు బతుకమ్మలతో సందడి చేయనున్నారు. మొదటి రోజు ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఉత్సవాలు తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో ముగియనున్నాయి.ఆదివారం జరిగే ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలకు ఊరూ వాడా ముస్తాబయ్యాయి. తెలంగాణ పల్లె భాషలో చెప్పాలంటే తొలిరోజు ఎంగిలి పడి బతుకమ్మను పేరుస్తుంటారు. ఈ నేపథ్యంలోనే ఎంగిలి పూల బతుకమ్మ అనే పేరు వచ్చిందని పెద్దలు చెబుతుంటారు. తెలంగాణలో బతుకమ్మ పండుగ సందడి షురూ అయింది. ఆడబిడ్డలంతా తమ పుట్టిళ్లకు చేరుకుని తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబురాలు చేసుకునేందుకు సిద్ధమయ్యారు. ఆడపడచుల రాకతో ప్రతి ఇంటా కోలాహలం మొదలైంది. చదువు పేరిట ఇంటికి దూరంగా వెళ్లిన వాళ్లంతా తమ ఊళ్లకు చేరుకున్నారు. బంధువులు, స్నేహితులతో రాష్ట్రంలోని పల్లెలన్నీ కళకళలాడుతున్నాయి. తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ వేడుకల్లో మొదటి రోజు ఎంగిలిపూలు. ఈ ఎంగిలి పూల బతుకమ్మ మహాలయ అమావాస్య రోజున మొదలవుతుంది. ఆ రోజు పెద్దల ఆత్మకు శాంతి కలగాలని అనేక రకాల వంటలు చేసి వారికి తర్పనాలు ఇస్తారు. కొన్ని ప్రాంతాల్లో పెద్దల పేరు మీద బ్రాహ్మణులకు బియ్యం ఇస్తారు. దీన్ని పెత్రామాస అని కూడా అంటారు అలా ఇచ్చిన తర్వాత భోజనం చేసి.తెలంగాణ పల్లె భాషలో చెప్పాలంటే ఎంగిలి పడి బతుకమ్మను పేరుస్తుంటారు. రాష్ట్రంలో ప్రతి ఆడపడుచు బతుకమ్మను స్వయంగా పేరుస్తుంది. వివిధ రకాల పూలతో.. భక్తిశ్రద్ధలతో. పేరుస్తారు. ఎంగిలిపూల బతుకమ్మ అనే పేరు రావడానికి మూడు రకాల కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. అందులో ఒకటి.. బతుకమ్మను పేర్చేటప్పుడు ఆ పూలకాడలను చేతులతో సమానంగా చించి వేస్తారు. కత్తితో కోసినా.. నోటితో కొరికనా ఆ పూలు ఎంగిలి అయినట్లు భావిస్తారు. పూర్వకాలంలో కొందరు మహిళలు నోటితో కొరికి బతుకమ్మ పేర్చడం వల్ల అప్పటి నుంచి పెత్రామాస రోజు ఆడే బతుకమ్మకు ఎంగిలిపూల బతుకమ్మ అనే పేరు వచ్చినట్లు చెబుతున్నారు. మరోకథ ఏంటంటే.. మొదటి రోజున బతుకమ్మను పేర్చడానికి ముందు రోజు రాత్రే పువ్వులు తీసుకొని వస్తారని.. ఆ పూలతో బతుకమ్మను పేర్చడం వల్ల ఎంగిలిపూల బతుకమ్మ అనే పేరువచ్చినట్లు ప్రతీతి. కొన్ని ప్రాంతాల్లో తిన్న తరువాత కూడా బతుకమ్మ పేరుస్తారని అందుకే ఆ పేరు వచ్చిందని చెబుతారు.ఎంగిలిపూలరోజున బతుకమ్మను పేర్చి.. సాయంత్రంపూట స్నేహితులు, బంధువులతో కలిసి ఆడబిడ్డలంతా ఎంతో సంబురంగా ఆడుకుంటారు. బతుకు దెరువు చెప్పే బతుకమ్మ పాటలన్నీ పాడుతూ ఆ పాటల వారసత్వాన్ని తర్వాత తరాలకు పంచుతుంటారు. ఈ పాటల్లో పంటలు సమృద్ధిగా పండాలని వరుణ దేవుణ్ని ప్రార్థిస్తారు. ప్రతి ఇంటా పాడిపంటలతో సుఖసంతోషాలు వెల్లివిరవాలని కోరుకుంటారు. అక్కాచెల్లెళ్లు, అన్నాదమ్ములు, తండ్రీపిల్లు ఇలా అన్ని బంధాల విలువలు తెలిపే రకరకాల పాటలు పాడుతుంటారు. ఎంగిలిపూల రోజున నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు. ఇలా తొమ్మిది రోజులు ఒక్కోరోజు ఒక్కో నైవేద్యాన్ని సమర్పిస్తారు. చీకటి పడే వరకు మహిళలంతా బతుకమ్మ ఆడుకుని.. చీకటిపడుతోందనగా.. బతుకమ్మలను తలపై పెట్టుకుని ఊళ్లో ఉన్న చెరువువైపు ఊరేగింపుగా బయల్దేరుతారు. పాటలు పాడుతూ బతుకమ్మను గంగమ్మ ఒడికి చేరుస్తారు. తర్వాత ఇంటి నుంచి తీసుకొచ్చిన



నైవేద్యాన్ని గౌరమ్మకు సమర్పించి.. ఒకరికొకరు పంచిపెడతారు. బతుకమ్మ పేర్చిన ఖాళీ షిబ్బి, తాంబాలంతో పాటలు పాడుకుంటూ.. బతుకమ్మను గుర్తు తెచ్చుకుంటూ తిరిగి రేపు మళ్లీ వస్తామని చెబుతూ ఇళ్లకు చేరతారు. తొమ్మిది రోజులు జరుపుకునే బతుకమ్మ వేడుకల్లో ఒక్కో రోజుది ఒక్కో ప్రత్యేకత. రోజుకో రకమైన పూలతో. రోజుకో ప్రత్యేకమైన నైవేద్యాన్ని గౌరమ్మకు సమర్పిస్తారు.

**ఎంగిలి పూల బతుకమ్మ:**

బతుకమ్మ పండుగలో మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ తో ప్రారంభమవుతుంది. దీనిని పెత్రమాస అని కూడా పిలుస్తారు. అమ్మవారికి మహిళలు నైవేద్యంగా నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి ప్రత్యేకంగా తయారు చేసిన వస్తువులను తల్లికి సమర్పిస్తారు.

**అటుకుల బతుకమ్మ:**

రెండో రోజు అటుకుల బతుకమ్మ జరుపుకుంటారు. ఆశ్వయుజ మాసంలో వచ్చే శుద్ధ పాడ్యమి నాడు ఘనంగా జరుగుతుంది. అమ్మవారికి నైవేద్యంగా సప్పిడి పప్పు అటుకులు కలిపి ప్రత్యేకంగా తయారు చేసిన పదార్థాన్ని సమర్పిస్తారు.

**ముద్దపప్పు బతుకమ్మ:**

బతుకమ్మ పండుగలో మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ జరుపుకుంటారు. బతుకమ్మ పండుగలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుంది, ఎందుకంటే ఇది ఆడపడుచుల ఉత్సాహాన్ని ఆత్మీయ భక్తిని మరో దశకు తీసుకెళ్తుంది. ఉడికించిన ముద్దపప్పు, పాలు, బెల్లం వంటివి కలిపి, తానీ సూత్రం పూర్వకంగా అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. ముద్దపప్పు బతుకమ్మలో నైవేద్యంగా పెట్టే ఈ పదార్థాలు శుద్ధి, సమృద్ధి, ఆనందాన్ని సూచిస్తాయి.

**నానబియ్యం బతుకమ్మ**

బతుకమ్మ పండుగలో నాలుగో రోజు జరుపుకునే బతుకమ్మను నానబియ్యం బతుకమ్మ అని పిలుస్తారు. బతుకమ్మ పండుగలో ప్రత్యేక స్థానం కలిగినది, ఎందుకంటే ఇది పండుగలోని మధ్య దశలోని ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తుంది. ఆడపడుచులు బతుకమ్మను ఘనంగా పూజించి, అందులో బియ్యం, పాలు, బెల్లం కలిపి తయారు చేసిన పదార్థాలను గౌరమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. నానబియ్యం బతుకమ్మ లో సమర్పించే నైవేద్యం శుద్ధి, సమృద్ధి కుటుంబంలో ఐక్యత ను సూచిస్తుంది.

**అట్ల బతుకమ్మ**

ఐదో రోజు జరుపుకునే బతుకమ్మను అట్ల బతుకమ్మ అని పిలుస్తారు. బతుకమ్మ పండుగలో ప్రత్యేకమైనదిగా గుర్తింపు పొందినది, ఎందుకంటే ఇంతకు ముందు జరిగిన మూడు%-%నాలుగు రోజుల పూజా, నైవేద్యాల తర్వాత ఈ రోజు ప్రత్యేక రీతిలో అట్లు తయారుచేసి అమ్మవారికి సమర్పిస్తారు. ఈ రోజున ఆడపడుచులు అట్లను ప్రత్యేకంగా తయారు చేసిన బతుకమ్మకు నైవేద్యంగా సమర్పిస్తారు. అట్లను తయారుచేసే విధానం



ప్రతి కుటుంబంలో వేర్వేరు ఉండవచ్చు, కానీ ప్రధానంగా మిరియాలు, చక్కెర లేదా బెల్లం కలిపి రుచికరంగా తయారు చేస్తారు. ఈ నైవేద్యం ద్వారా భక్తి, సన్మానం, కుటుంబ శ్రేయస్సు మరియు సంప్రదాయ విలువలను ప్రతిబింబిస్తుంది.

**అలిగిన బతుకమ్మ**

బతుకమ్మ పండుగలో ఆరో రోజు జరుపుకునే బతుకమ్మను అలిగిన బతుకమ్మ అని పిలుస్తారు. ఈ రోజు ప్రత్యేకత ఏమిటంటే, అంతకుముందు జరిగిన రోజుల్లో విధంగా బతుకమ్మకు ఎలాంటి నైవేద్యం సమర్పించవద్దు. అందుకే దీన్ని 'అలిగిన బతుకమ్మ' అని పేర్కొంటారు. ఈ రోజున పండుగలో ప్రధాన ఉద్దేశ్యం ఆడపడుచులు విశ్రాంతి, సాంత్వన పొందడం. నైవేద్యం లేకపోవడం వల్ల భక్తులు, కుటుంబ సభ్యులు పూజ, పాటలలో భాగంగా పండుగను కొనసాగిస్తూ, మిగతా రోజులకన్నా తక్కువ ఉత్సాహంతో జరుపుకుంటారు.

**వేపకాయల బతుకమ్మ**

బతుకమ్మ పండుగలో ఏడో రోజు జరుపుకునే బతుకమ్మను వేపకాయల బతుకమ్మ అంటారు. ఈ రోజు ప్రత్యేకత ఏమిటంటే, బియ్యం పిండిని బాగా కలిపి, చిన్న చిన్న వేప పండ్ల ఆకారంలో తయారు చేస్తారు. ఈ ప్రత్యేకంగా తయారు చేసిన వేపకాయలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. వేపకాయల బతుకమ్మ సందర్భంగా ఆడపడుచులు పండుగ పాటలు పాడుతూ, బతుకమ్మ చుట్టూ రకరకాల నృత్యాలు చేస్తారు. ఇది పండుగలో ఒక ప్రత్యేక దశగా, ముందస్తు పూజా సంప్రదాయాలను కొనసాగించడమే లక్ష్యం.

**వెన్నముద్దల బతుకమ్మ**

బతుకమ్మ పండుగలో ఎనిమిదో రోజు న నైవేద్యంగా నువ్వులు, వెన్న నేయ్యి బెల్లం కలిపి చిన్న వెన్నముద్దలుగా తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు

**సద్దుల బతుకమ్మ**

ఐదు రకాల వంటలు తయారు చేసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. పెరుగు అన్నం,చింతపండు పులిహోర,నిమ్మకాయ అన్నం, కొబ్బరన్నం, నువ్వులన్నం.ఐదు రకాల సద్దులు ఉంటాయి. బతుకమ్మ పండుగలో ఈ తొమ్మిది రోజులు ప్రతిరోజూ ప్రత్యేకమైన నైవేద్యాలతో బతుకమ్మను పూజిస్తారు. బతుకమ్మ సంబురాలంటే ఆడబిడ్డలతో పాటు చిన్నపిల్లలకు ఎంతో ఇష్టం. ఉదయాన్నే తమ తండ్రి, సోదరులతో వెళ్లి బతుకమ్మ పేర్చడానికి కావాల్సిన పూలు సేకరిస్తారు. తల్లి లేదా సోదరి బతుకమ్మను పేరుస్తుంటే ఆసక్తిగా చూస్తుంటారు. ఇంట్లో తమ అక్కాచెల్లెల్లు బతుకమ్మ పండుగ ఆడుకోవడానికి వెళ్తే వారితో పాటే ప్రతిరోజు వెళ్తారు. ఓ పక్కన వారు బతుకమ్మ ఆడుకుంటుంటే.. మరోపక్కన వీళ్లు కేరింతలు కొడుతుంటారు. చివర్లో నైవేద్యం పంచేటప్పుడు అందరు పరుగెత్తుకుంటూ వెళ్లి.. నాక్కావాలంటే నాకు కావాలని అల్లరి చేస్తుంటారు. తొమ్మిది రోజుల పాటు ఎంతో సందడి చేస్తారు.

# వై ఎస్ ఆర్ నగర్ కి కరెంటు సౌకర్యం కల్పిస్తాం



-విద్యుత్ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వి. మోహన్ రావు.

-కృతజ్ఞతలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎండి షబానా.

మణుగూరు సెప్టెంబర్ 21, తెలంగాణ పత్రిక.

విద్యుత్ సౌకర్యం లేకుండా కొన్ని సంవత్సరాలుగా చీకట్లోనే జీవనం కొనసాగిస్తున్న వైయస్సార్ నగర్ గ్రామ ప్రజలకు చీకట్లు తొలిగిపోయి వెలుగు ప్రసాదించే రోజులు దగ్గరకొచ్చే యని చెప్పుకోవచ్చు. రోజు కూలీ నాలి చేసుకొని కుటుంబాలను పోషించుకునే వైఎస్ఆర్ నగర్ గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా దగ్గరుండి వారికి ధైర్యాన్ని అందిస్తూ పెద్దదిక్కుగా వ్యవహరిస్తు,సేవలందిస్తున్న కాంగ్రెస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు ఎండి షబానా వైఎస్ఆర్ నగర్ లో ఉన్న దాదాపు 60 కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం కోసం ఎన్నో మార్లు విద్యుత్ శాఖ అధికారులను కలవడం వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ నేపద్యంలో శనివారం విద్యుత్ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వి. మోహన్ రావు తన సిబ్బందితో స్వయంగా వైయస్సార్ నగర్ ప్రాంతాన్ని సందర్శించి, అక్కడి ప్రజల తో మాట్లాడి సోలార్ లేదా విద్యుత్ లైన్లు వేయుట కొరకు ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు.అనంతరం వారి నుంచి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కృషి పట్టుదల తో



అక్కడి ప్రజలకు విద్యుత్ సౌకర్యం కోసం అహర్నిశలు శ్రమించిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎండి షబానా తో తప్పకుండా విద్యుత్ సౌకర్యం అందిస్తామని విద్యుత్ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ మోహన్ రావు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులకు ఎండి షబానా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భద్రాచలం డి ఈ కే జీవన్ కుమార్,కన్స్ట్రక్షన్ డి ఈ వెంకటేశ్వర్లు,కన్స్ట్రక్షన్ ఏడీఈ, మణుగూరు ఏడిఈ మరియు మణుగూరు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లి పూర్ గ్రామంలో చిట్టి తల్లికి ఆర్థిక సహాయం



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21 దండేపల్లి

దండేపల్లి మండలంలోని అల్లిపూర్ గ్రామం కు చెందిన లింగాల దివ్య(సింధు) మల్లేష్ కూతురు శాన్వి గత 5 స"లుగా గుండె సంబంధిత (హార్ట్ లో హెూల్)తలసేమియా వ్యాధితో బాధ పడుతుంది .వీరిది నిరు పేద కుటుంబం కావున ఆదివారం మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జన్మదినం సందర్భంగా వారికి ఆర్థిక సహాయం ఎవరికి దోచిన సహాయం వారు అందచేసి ఆ పాప ను ఆదుకుంటామని పి ఎస్ ఆర్ అభిమానులు అందరూ ఎంతో కొంత సహాయం చేయగలరు అని నిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి మొత్తం 53,000 వేల రూపాయలు ఆ పాపకు మరియు వారి తల్లి దండ్రులకు అందచేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆర్ జి పి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి మాట్లాడుతూ ప్రజాసేవ నే పరమావధిగా పేదల కోసం పని చేస్తున్న మంచిర్యాల శాసనసభ్యుడు ప్రేమ్ సాగర్ రావు జన్మదినం సందర్భంగా ఒక మన్చి పని చేయాలని సంకల్పంతో ఈ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి ఆర్థికంగా ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించి చిన్నారి కి చేయూతను అందంచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో చైర్మన్ దాసరి ప్రేమచంద్ మాజీ ఎంపీటీసీ లు ముత్యాల శ్రీనివాస్,కంది సతీష్, కొంగల నవీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు లక్కాకుల శ్రుజన్ ,సిరికొండ నవీన్,మాజీ సర్పంచ్ లు లక్ష్మి నారాయణ గౌడ్,కందుల అశోక్,చిరంజీవి నర్సయ్య,సతీష్, డైరక్ట్ ర్ లు కటుకోరి రాజన్న,బండ రాకేష్, ఎంబడి శ్రీనివాస్ సీనియర్ నాయకులు వెంగల్ రావు తదితరులు పాల్గొన్నారు,,.

# అందరికీ ఆదర్శమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ

జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్21(తెలంగాణ పత్రిక)




అందరికీ ఆదర్శమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం నాయకులు అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం జన్నారంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కడార్ల నర్సయ్య మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా నుండి ప్రముఖ స్థానంలో రాజకీయం కొనసాగించిన కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్ర సృష్టించారన్నారు. నేటి తరం కొండా లక్ష్మణ్ బాపూజీ అడుగు జాడల్లో నడుస్తూ,ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా నర్సయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన తొలి,మలి దశ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించాడన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్, మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు అయిలవేణి రవి, మండల పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న, పొన్కల్ మాజీ ఎంపీటీసీ రాగుల శంకర్, శ్రీ రాముల శివ కుమార్, రాగుల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ కనకదుర్గ, కాళిమాత ఆలయ విషయంలో కోర్టు కీలక ఆదేశాలు..

-సందీప్ మహారాజ్ అతని అనుచరులు బండారి వినయ్, గుండె దయానంద్, కే.సంతోష్, కే.అర్చన లు పూజలు చేయరాదంటూ ఆర్డర్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 21,(తెలంగాణ పత్రిక)



మియాపూర్ డివిజన్ పరిధిలోని బస్ బాడీ వద్ద గల కనకదుర్గ కాళిమాత ఆలయాలో సందీప్ మహారాజ్ అనే వ్యక్తి అయన అనుచరులు అమావాస్య రోజు శాశత్రానికి విరుద్దంగా పూజలు నిర్వహించడం మరియు హుండీలో ని 1,30,800, ( లక్ష ముప్పై వేల ఎనిమిది వందల రూపాయలు ) వాడుకోవడం పై ఈనెల 3వ తేదీ రోజు కనకదుర్గ కాళిమాత ఆలయ అధ్యక్షులు రాచమళ్ళ కృష్ణ పటేల్ గౌడ్ ఓఎస్ నంబర్ : 1537 /2025, ద్వారా కోర్టును ఆశ్రయించడంతో, సందీప్ మహారాజ్ మరియు అతని అనుచరులు ఆలయంలో పూజలు చేయరాదని కోర్టు ఆదేశాలు జరిచేయగా, కోర్టు ఆదేశాల పై సందీప్ మహారాజ్ ఓఎస్ నంబర్ : 1712 /2025 ద్వారా కోర్టును ఆశ్రయించగా సందీప్ మహారాజ్ వేసిన కేసు కొట్టివేస్తూ సందీప్ మరియు బి. వినయ్, జి. దయానంద్, కె. సంతోష్, కె. అర్చన ల పై కోర్టు ఇచ్చిన ఇంజక్షన్ కొనసాగుతుంది అని, కనకదుర్గ కాళిమాత ఆలయంలో ఎలాంటి పూజలు చేయరాదని తేది :- 19-09-2025 రోజు ఆదేశాలు జారిచేయడం జరిగిందని అధ్యక్షులు మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేసారు..

## పత్తంగి మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన

-కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్, బత్తుల వీరయ్య.
మాజీ ఎంపీపీ, విజయలక్ష్మి

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.సుజాతనగర్ మండల కేంద్రంలోని అంజనాపురం గ్రామపంచాయతీ చిమ్లా తండ గ్రామంలో మాజీ ఎంపీపీ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా పత్తింగ్రీ మాత అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమం చేసి అనంతరం నంది విగ్రహాన్ని ప్రతిష్ట కార్యక్రమం జరిగినది కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు భూక్య అర్జునాయక్ భూక్య శ్రీరామ్ అతిరం రామారావు బిఆర్ఎస్ యువజన నాయకులు ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి గుడికి విరాళం అందజేత

-వరగంటి స్వర్ణ రమేష్ గుప్త దంపతులు.





శివంపేట/తెలంగాణ పత్రిక 21

శివంపేట మండల కేంద్రంలోని శ్రీ శాస్త్రుల వెంకటేష్ శర్మ ఆధ్వర్యంలో అమావాస్య పర్వదినం పురస్కరించుకొని శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దేవస్థానంలో దర్శించుకొని పూజలు హెూమం నిర్వహించి మరియు శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి గుడికి,వరగంటి స్వర్ణ రమేష్ గుప్త, దంపతులు విరాళం 54,000 వేల రూపాయలు శ్రీ శాస్త్రుల వెంకటేష్ శర్మ కి అందజేశారు.మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్త, ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త,తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్,గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్, బాసంపల్లి పోచగౌడ్, కొవ్వూరి వెంకటేష్, సీనియర్ నాయకులు బాసంపల్లి రామా గౌడ్, దొడ్ల అశోక్,కొత్తపేట శ్రీనివాస్ గౌడ్,పుల్లయ్యగారి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ ఉత్సవాలు తమ్మినేని



కూకట్‌పల్లి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)

బతుకమ్మ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే పూల పండగ అని కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ అన్నారు. ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా టెంపుల్ బస్ స్టాప్ లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ బతుకమ్మను డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తమ్మినేని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఆడపడుచులు ఏటా సాంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకోవడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీధర్ చారి, గిరి నాయుడు, రామక్రిష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే ప్రజావాణి కార్యక్రమం

భిక్కనూర్, సెప్టెంబర్ 21 ( తెలంగాణ పత్రిక )




రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలకు ఉన్నతాధికారులకు ఒక సత్సంబంధాలు నెలకొల్పేలా ఒక మంచి కార్యక్రమం ముందుకు తీసుకువచ్చింది అదే ప్రజావాణి. ఉన్నతాధికారులను ప్రజలు నేరుగా కలిసి తమ యొక్క సమస్యలు తెలియజేసుకునేలా మంచి ఉద్దేశం తోటి తీసుకొచ్చిన కార్యక్రమం ప్రజావాణి. అలాంటి ప్రజావాణి కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదులు ఎంత మేర పరిష్కృతం అవుతున్నాయో తెలియాల్సిన అవసరం కూడా ఉంది. ప్రతివారం జిల్లాస్థాయిలో దాదాపు 60 నుంచి 100 వరకు ఫిర్యాదులు వస్తూ ఉంటాయి ప్రజావాణిలో ఇచ్చినటువంటి ఫిర్యాదు చాలా తక్కువ సమయంలో పరిష్కారించాల్సిన అవసరం చాలా ఉంటుంది కానీ ప్రజలు నేరుగా జిల్లా అధికారులకు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా కానీ కొన్ని కొన్ని ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం అలసత్వం జరుగుతుందని కొందరు బాధితులు వాపోతున్నారు నేరుగా ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన తర్వాత కూడా సరియైన న్యాయం జరగకుండా అపరిష్కృతంగానే మూసి వేయబడుతున్నాయని కొందరి బాధితుల అభిప్రాయం. ప్రజావాణి అనే కార్యక్రమం జిల్లాస్థాయిలో కేవలం కలెక్టర్ కార్యాలయంలోనే కాకుండా మండల స్థాయిలో మండల రెవెన్యూ కార్యాలయంలో కూడా ప్రజావాణి అనే కార్యక్రమం జరుగుతుంది మండల స్థాయిలో తక్కువ ఫిర్యాదులు నమోదు జిల్లా స్థాయిలో ఎక్కువ ఫిర్యాదులు కూడా నమోదు అవుతున్నాయి. మండల స్థాయిలో కూడా ప్రజావాణి కార్యక్రమం ఎంతో ఉన్నతంగా నడుస్తుంది అని అలాగే తమ సమస్యలు మండల స్థాయిలో తొందరగా పరిష్కృతం అవుతాయి అని అభిప్రాయం ప్రజల్లో ఇంకా కలగలేదు ఆ అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే జిల్లా స్థాయిలో ప్రతి వారం ఎన్ని ఫిర్యాదులు నమోదు అవుతున్నాయి చెప్తున్నారు కానీ ఎన్ని ఫిర్యాదులు పరిష్కృతం అయ్యాయి అనే విషయం తెలియటం లేదు ఇది ప్రజలకు తెలిపాల్సిన అవసరం ఎంతైనా ఉంటుంది. త్వరితగతిన పరిష్కృతం అవుతాయి అనే నమ్మకంతోటే ప్రజలు ప్రజావాణికి వస్తారు నమోదవుతున్న ఫిర్యాదులు అలాగే పరిష్కరించిన ఫిర్యాదుల విషయం కూడా బహిరంగపరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మండల స్థాయిలో ప్రజావాణి పైన ప్రజలకు ఇంకా అవగాహన కల్పించాల్సిన అవసరం చాలా ఉంది.

## ఆదివాసి ఇసుకు రాంపులపై పి ఓ ,శంకర్ నాయక్ పెత్తనం ఏంటి ?

-ఎం పి అండదండలతో రెచ్చిపోతున్న టి జి ఎం డి సి పీఓ శంకర్ నాయక్.
-టి జి ఎం డి సి పీఓ ను ఇక్కడ నుండి ట్రాన్స్ఫర్ చేయాలి..?.
-తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి డిమాండ్..

మణుగూరు,సెప్టెంబర్ 21,తెలంగాణ పత్రిక.



భద్రాద్రి జిల్లాలో ఆదివాసి ఇసుక ర్యాంపుల్లో టి జి ఎం డి సి పిఓ శంకర్ నాయక్ గుత్తేదారులకు కొమ్ముకాస్తూ అమాయక ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతూ ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తూ, రైసింగ్ కాంట్రాక్టర్లు ఖనిజ సంపద దోచుకుపోతున్న చీమకుట్టినట్టు కూడా లేదని అలెం కోటి ఆదివారం ఒక ప్రకటనలో మండిపడ్డారు.రాయిగూడెం, కోడి ముత్తయ్య గుంపు ,అన్నారం తదితర రాంపులలో రైసింగ్ కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తూ అమాయక ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతూ కేసులు కట్టించుకొని పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిరుగుతూ వారి బంగారు భవిష్యత్తు ను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. టీజీఎండిసి పిఓ ను మరియు లంబాడీలను ఎస్ టి జాబితా నుండి లంబాడీలను తొలగించే వరకు, అమాయక ఆదివాసీలపై లంబాడిల ఆగడాలు నశించాలని కోరారు. ఈ విషయంలో నాయకులతో త్వరలో రౌండ్ సమావేశం ఏర్పాటు చేసి పిఓ శంకర్ నాయక్ ను, ఇక్కడి నుంచి ట్రాన్స్ఫర్ చేసే వరకు ఆదివాసీలందరిని ఏకం చేసి దశల వారీగా పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అదిలాబాద్ జోడెన్ ఘాట్ నుండి అశ్వరావుపేట వరకు తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమాలు ఉధృతం చేస్తాఉంటే లంబాడి సామాజిక వర్గానికి సంబంధించిన అధికారులు ఆదివాసీలపై పెత్తనం ఏంటని.. జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో హక్కులు సాధించుకుంటే ప్రక్కరాష్ట్రం నుండి దొడ్డిదారిలో వచ్చి ఆదివాసులకు చెందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు,రాజకీయ పదవులు ఉద్యోగాలు అన్ని అనుభవిస్తూ ఆదివాసులను అనగదొక్కుతూ ఆర్థికంగా బలపడుతూ కోట్లకు పడగలెత్తి ఆదివాసిల సర్వసంపదను దోచుకొని వెళు _న్నారని ఘాటుగా విమర్శించారు.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి ఆర్టికల్ 339(భారత రాజ్యాంగం 1950) ప్రకారం ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాల్సింది పోయి,9 ఇప్పటివరకు ఆర్టికల్ 339 గురించి ప్రస్తావనగాని పరిశీలనగానే లేదని అన్నారు..16 రాష్ట్రాల్లో 16 రకాల రిజర్వేషన్ అనుభవిస్తూ ఓసి, బీసీ ఎస్టీ ఎస్సీలుగా అన్ని రకాలుగా అనుభవిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఎస్టి రిజర్వేషన్లు అనుభవిస్తూ అమాయక ఆదివాసి చట్టాలకు తూట్లు పొడుస్తూ ఏజెన్సీ ప్రాంతాలకు వలస వచ్చి ఆదివాసి హక్కులను కాలరాస్తున్నారన్నారు.ఇట్టి సమస్య పై రౌండ్ టేబుల్ సమావేశం ఈనెల 28 వ తేదీన మణుగూరు వేదికగా నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పే విధంగా, గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం ఉంటుందని పేర్కొన్నారు.

# ఇద్దరి మధ్య నలుగుతిన్న “కమలాపురం”





-ప్రకృతికి చిహ్నాలు గ్రామ పంచాయతీలు.
-ఇసుక ర్యాంపుల పేరుతో చక్కటి రోడ్లు గుంతల మయం.
-ప్రశ్నించిన గ్రామ ప్రజల పైనే దాడులు చేస్తున్న ఇసుక కాంట్రాక్టర్లు.
-పట్టించుకోని టి ఎస్ ఎం డి సి,మైనింగ్, ఇరిగేషన్, అధికారులు, పలు పార్టీల నేతలు.

మణుగూరు సెప్టెంబర్ 21, తెలంగాణ పత్రిక.

గత కొన్ని నెలలుగా మణుగూరు కు చెందిన కమలాపురం గ్రామం నుండి చిన రాయిగూడెం,కోడి ముత్తయ్య గుంపు ఇసుక ర్యాంపు ల నుండి వెలువడే ఇసుక లారీలు వందల సంఖ్యలో కమలాపురం ప్రధాన రోడ్డు మీదుగా రవాణా కొనసాగుతుండడం తో రోడ్లన్నీ పాడై పోయి, గ్రామ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్న విషయం అందరికీ తెలిసిందే.ఐతే మళ్ళీ ఇరుకు రోడ్ల మీద నే ఇసుక లారీలు ఒకదాని వెనుక మొరొకటి రవాణా జరుగుతుండడం తో ఈసారి స్థానిక ప్రజలు లారీ డ్రైవర్లు,యజమానులను తీవ్రంగా మందలించి లారీలు వెళ్లకుండా స్తంభింప చేశారు.ఈ సందర్భంగా ఎక్కడి లారీలు అక్కడే నిలిచి పోవడం తో గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం పూర్తిగా స్తంభించి పోయింది. ఈనేపథ్యం లో వారం రోజులుగా విద్యార్థుల కోసం వచ్చే స్కూల్ బస్సులు కూడా రాకపోవడం తో విద్యార్థులు స్కూల్ కి వెళ్లకుండా ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాంట్రాక్టర్ల వ్యాపారం ఆగిపోవడంతో అక్కడి ప్రజలకు అరచేతులో వైకుంఠం చూపించి, టి ఎస్ ఎం డి సి,పీ వో, సి ఐ లను అక్కడికి పిలిపించి గ్రామ ప్రజలను ఏకం చేశారు. అనంతరం అక్కడి ప్రజలతో ఇసుక ర్యాంపు నడిచే విధంగా 15 రోజుల గడువు కోరడంతో, ప్రజలు స సే మీరా ఒప్పుకోకపోవడంతో అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి గ్రామ ప్రజలను ఎట్టకేలకు ఒప్పించారు.ప్రస్తుతం కోడి ముత్తయ్య గుంపు, చిన్నరావి గూడెం నుంచి వెలువడే ఇసుక లారీల రవాణాతో అక్కడ ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యనే ఇసుక లారీ టైర్ కింద పడి గొర్రె మృతి చెందడంతో గొర్రె యజమానికి లారీ యజమాని పది వేల రూపాయలు అందించారని, అలాగే 24 గంటలు కాకమునుపే మరొక మేక కాళ్లు ఇసుక లారీ తొక్కడం తో కాళ్లు విరిగిపోయాయి, అయితే 2500 రూపాయలు లారీ యజమాని బాధితునికి అందించినట్లు తెలుస్తోంది. పరిస్థితుల దృష్ట్యా ఎవరైనా గ్రామ ప్రజలు ఇసుక కాంట్రాక్టర్లను ప్రశ్నిస్తే వారిపై బెదిరింపులకు దిగుతూ భయాందోళన సృష్టిస్తున్నారని అక్కడ ప్రజలు వాపోతున్నారు. వార్త కవరేజ్ కోసం వెళ్లిన విలేకరులను సైతం అక్కడికి రానివ్వకపోవడం శోచనీయం. అక్రమ ఇసుక వందల కొలది లారీల ద్వారా రవాణా జరుగుతున్నదని వివిధ పత్రికలలో వార్త కథనాలు వస్తున్నప్పటికిని టీఎస్ఎండిసి, మైనింగ్, ఇరిగేషన్ అధికారులు కనీసం పట్టించుకోకుండా గమ్మున ఊరుకుండడం అనుమానాలకు తవిస్తోంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# పాముకాటుకి గురై రైతు మృతి

**-శోకసముద్రం లో కుటుంబ సభ్యులు.**

( తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





తిరుమలాయపాలెం మండలం లోని పైనంపల్లి గ్రామానికి చెందిన బొమ్మెనపల్లి. వీరన్న తండ్రి చంద్రయ్య వయసు 53 సంవత్సరాలు కులం కుమ్మరి ,తనకున్న స్వంత వ్యవసాయభూమి రెండు ఎకరాలు మాత్రమే కానీ ఆ కొద్ది భూమితో పంట తక్కువ పండటం తో ఇంకా బాగా కష్ట పడి ఎక్కువ పంట పండించు కోవాలని అదే గ్రామంలోని ఇద్దరు రైతుల వద్దనుండి పది ఎకరాలు కౌలుకి తీసుకొని కష్టపడి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు రోజులాగానే వ్యవసాయపనుల నిమిత్తమని ఈరోజు (ఆదివారం) ఉదయం సుమారు 9 గంటలకు అతను కౌలుకి తీసుకున్న వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి అతను వేసిన పత్తి చేనులో కలుపు మొక్కలు తొలగించేందుకు తనకున్న రెండు ఎద్దులతో గొర్రు కట్టుకొని పత్తి చేనును పాటు చేస్తుండగా ఆకస్మాత్తుగా అతని వైపుగా వచ్చిన విషపూరితమైన పెంజర పాముపై తను కాలు క్రిందతొక్కడంతో పాము తన కాలుకి కాటు వేసింది అట్టి విషయాన్ని అతను గమనించి నన్ను పాము కరిచిందని గమనించి. ఆ పామును చూసి వెంటనే చంపి చేత పట్టుకొని ఊర్లోకి వచ్చి తన కుటుంబీకులకు చెప్పి వారి సహాయంతో ఖమ్మం పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి వైద్యసేవల నిమిత్తం వెళుతుండగా విషం బాడీ లోకి వెళ్లి చల్లటి చెమటలు పట్టి కండ్లుతిరిగి స్పృహ తప్పి పడిపోగా ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్లగా అక్కడ ఇతనిని పరిశీలించిన వైద్యులు ఇతను చనిపోయినారని ఆసుపత్రి వైద్యులు తెలపడంతో , డెడ్ బాడీని వెంటనే తిరిగి పైనంపల్లి తన స్వగ్రామానికి తీసుకువచ్చిన బంధువులు. చనిపోయిన వ్యక్తికి భార్య. మల్లమ్మ., కుమారుడు మహేష్ , కుమార్తె హేమలత కలరు. కుమార్తెకి పెండ్లి చేశారు. కాగా కుమారుడు చదువుకొనుచున్నాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు భార్య , కుమారుడు, కుమార్తె. రోదిస్తూ ఇంటి యజమాని చనిపోవడంతో మా కుటుంబం అధోగతి పాలయిందని భార్య, కుమారుడు, కుమార్తె రోధిస్తున్న రోదనలు మిన్నంటాయి. పాము కాటు గురై మరణించిన ఓ యువ రైతు కుటుంబాన్ని గవర్నమెంట్ తక్షణమే స్పందించి ఆదుకోవాలని చనిపోయిన రైతు కుటుంబ సభ్యులు , గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు అదేవిధంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్న గ్రామ ప్రజలు.

# లోటుపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం







ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ఎస్ ఎస్ తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం ను మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సందర్శించనున్న నేపధ్యం లో చేపట్టవలసిన ఏర్పాట్ల ను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షభరిష్ లతో కలిసి పరిశీలించారు. సమ్మక్క సారలమ్మ దేవాలయం, కమాండ్ కంట్రోల్ రూమ్ తో పాటు పరిసర ప్రాంతాలను వీక్షించి ఏర్పాట్లను పకడ్బందిగా చేయాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 23 న మేడారంకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్నారని, ఛాపర్ ద్వారా మేడారం చేరుకుంటారని, సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం, మేడారం మహా జాతరకు సంబంధించిన పనులను శంకుస్థాపన, అధికారులు, పూజారులతో సమీక్ష సమావేశం, ప్రెస్ మీట్ అనంతరం గుడి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన, సమ్మక్క సారలమ్మ అభివృద్ధిపై డిజైన్లను విడుదల చేయనున్నరని వివరించారు. సమ్మక్క సారలమ్మ దేవతల పై ముఖ్య మంత్రి గారికి అపార నమ్మకం ఉన్నదని, మేడారం కు ముఖ్య మంత్రి రావడం చాలా సంతోషకరమని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా అధికారులకుపలు సూచనలు చేశారు. ఈ పర్యటనకు జిల్లా అధికార యంత్రాంగం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్ పి శబరిష్ ల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. అంతకు ముందు మేడారం ఐటీడీఏ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క రాష్ట్ర ముఖ్య మంత్రి గారి పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈ ఓ వీరస్వామి, ఏ పి ఓ వసంత రావు, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, జిల్లా అధికారులు, మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# “పేదల కన్నీళ్లతో పాలన సాగుతుందా?”

**-“ప్రభుత్వమే నిరుపేదలు నిరాశ్రయులవడానికి కారనమా?”**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21:



గాజులరామారం రెవెన్యూ డివిజన్ పరిధిలోని సర్వే నెంబర్ 307 వద్ద ఆదివారం చేపట్టిన కూల్చివేతలపై సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం కబ్జాదారుల నిర్మాణాలను నేలమట్టం చేయడం సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని, వారికి సహకరించిన అధికారులపైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

**“అధికారులు కూల్చడం – కబ్జాదారులు కట్టించడం”**

ఉమా మహేష్ వ్యాఖ్యానిస్తూ ు “ఈ కూల్చివేతలు గతంలో కూడా జరిగాయి. అప్పుడే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే నేడు ప్రజలు మోసపోయేవారు కాదని, కేవలం కూల్చివేతలతో సమస్య ముగియదన్నారు. విద్యుత్ మీటర్లు అమర్చిన విద్యుత్ అధికారులు, ఇంటి నెంబర్లు ఇచ్చిన మున్సిపల్ అధికారులు, రెవెన్యూ, ఎస్ఎఫ్సి అధికారులు%ా% వీరంతా ఈ కబ్జాలకు మార్గం సుగమం చేశారని, వారిపై అవినీతి నిరోధక శాఖ విచారణ జరిపి ఉద్యోగాల నుండి తొలగించాలి” అని ఘాటుగా విమర్శించారు. కేవలం సర్వే నెం.307 లోనే కాకుండా, సర్వే నెంబర్ 326, 329, 342 లలోనూ పూర్తి స్థాయిలో కూల్చివేతలు జరగాలని CPI డిమాండ్ చేసింది. కబ్జాదారుల నుండి వసూలు చేసిన డబ్బులను తిరిగి ప్రజలకు ఇప్పించాలన్నారు. “నిర్మాణాలను కూల్చడం కంటే, భవిష్యత్తులో ఇలాంటి కబ్జాలు జరగకుండా శాశ్వత పరిష్కారం తీసుకురావాలి” అని హెచ్చరించారు.

**ప్రజలతో ఆటలాడుతున్న కబ్జాదారులు**

కూల్చివేతలు జరగబోతున్నాయని ముందే తెలిసి కబ్జాదారులు కొంతమంది గదుల్లో ఓనర్లను లేదా సాధారణ ప్రజలను పెట్టడం ద్వారా తప్పించుకోవాలని ప్రయత్నించడం చాలా పెద్ద మోసమని ఉమా మహేష్ అన్నారు. “ఇది ఎలా అనుమతించారని? అధికారులు ఎందుకు ప్రశ్నించలేదని ఆయన విమర్శించారు.

**CPI భవిష్యత్ పోరాటం**

ప్రస్తుతం పార్టీ జాతీయ మహాసభలు పంజాబ్‌లోని చండీగఢ్‌లో జరుగుతున్నందున వెంటనే ఆందోళనలు చేపట్టలేకపోతున్నామని, మహాసభల అనంతరం CPI ఆధ్వర్యంలో గాజులరామారంలో పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని ఉమా మహేష్ స్పష్టం చేశారు. “ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకీ లొంగకుండా ప్రజా ప్రయోజనాల కోసం మాత్రమే పోరాడతాం” అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ

**-లక్ష్మణ్ సేవా సదన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గాదె అవినాష్**

వాంకిడి ,సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని మడావి దౌలత్ కాంప్లెక్స్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి ని లక్ష్మణ్ సేవా సదన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సొసైటీ సభ్యులు కొండ బాపూజీ లక్ష్మణ్ చిత్రపటానికి పూల మాలాలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సంస్థ అధ్యక్షులు గాదె అవినాష్ మాట్లాడుతూ.... కొండా బాపూజీ లక్ష్మణ్ ఒక మారుమూల గ్రామం నుండి ఎదిగిన ఒక మహా శక్తి అని ఆయన వాంకిడి మండల కేంద్రానికి చెందినవారిగా ఉండటం గర్వకారణమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థాపన కోసం బాపూజీ మూడు దశల పోరాటాలలో చురుకుగా పాల్గొన్నారని, తెలంగాణ ఉద్యమానికి తన మంత్రి పదవిని త్యాగం చేశారని ఆయన గుర్తు చేశారు. బ్రిటిష్ కాలంలో గాంధీజీ చేపట్టిన క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా పాల్గొన్నట్టు తెలిపారు.నిజాం, రజకారుల నిరంకుశత్వ పాలనకు వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలిచి ఎన్నో ఉద్యమాలు చేశారని తెలిపారు. మండల కేంద్రంలో లక్ష్మణ్ సేవా సదన్ వెల్ఫేర్ సొసైటీ పేరు మీద ఎన్నో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, 2010 నుండి ప్రతి గురువారం పేదలకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 27న జయంతి కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ సేవా సదన్ ప్రధాన కార్యదర్శి మడావి దౌలత్,కార్యక్రమ ఇంచార్జీ అరుణ్ మహుల్కర్, క్షేత్ర అధికారి మడావి రామచందర్, శాంతి లాల్ సోలంకి పాల్గొన్నారు.

## పెద్దలింగపూర్ లో పండుగ సాయన్న, ఫూలే, సావిత్రి బాయి పులే విగ్రహాల ఆవిష్కరణ



ఇల్లంతకుంట సెప్టెంబర్ 21 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం పెద్దలింగపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న, మహాత్మ జ్యోతిరావు పూలే మరియు సావిత్రి బాయి పులే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎలవేని రమేష్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, అంబర్ పేట శంకర్, బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, స్థానిక మాజీ సర్పంచ్ గొడిశేల జితేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి కరివేద స్వప్న కరుణాకర్ రెడ్డి, వివిధ పార్టీ నాయకులు, కుల సంఘాల నేతలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### మాడ్రన్ కబడ్డీ కరీంనగర్

## జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక

**-మాడ్రన్ కబడ్డీ జిల్లా అధ్యక్షుడిగా ఎర్రబెల్లి సంపత్ రావు.**



హుజురాబాద్ సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)



మాడ్రన్ కబడ్డీ రాష్ట అధ్యక్షులు కుంబం రాంరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం హుజూరాబాద్ లో కరీంనగర్ జిల్లా మాడ్రెన్ కబడ్డీ కార్యవర్గాన్ని రాష్ట్ర బాధ్యుడు,ఎన్నికల ఇన్చార్జి ఆరే తిరుపతి సమక్షంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎర్రబెల్లి సంపత్ రావు, ప్రధాన కార్యదర్శిగా మావునూరి అంజయ్య, ఉపాధ్యక్షులుగా సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ,ఆర్గనైజింగ్ సెక్రటరీ గా బానోతు పరశురామ్,జాయింట్ సెక్రటరీ గా బుర్ర అజయ్, కోశాధికారిగా యేముల రవి కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తిరుపతి తెలిపారు.జిల్లా ఆధ్యకుడిగా ఎన్నికైన సంపత్ రావు మాట్లాడుతూ జిల్లాలో మాడ్రన్ కబడ్డీని విస్తరించడానికి, క్రీడాకారుల అభ్యున్నతి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.నూతనంగా ఎన్నికైన కమిటీకి రాష్ట్ర అధ్యక్షులు (ఫౌండర్) కుంభం రామ్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతగింజల రాజారావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి సుమారు 100 మంది కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏన్కూర్ లో ట్రాఫిక్ సమస్యలు తీరేది ఎలా



ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21:

మండల పరిధిలో తిమ్మారావుపేట రోడ్డు ఎప్పుడు ఉదయం మరియు సాయంత్రం కాలంలో రద్దీ గా ఉంటుంది భారీ వాహనాలు మూలమలుపు దగ్గర ఇరుకు స్థలంలో వాహనాలు మలుపు తిప్పడానికి ఇబ్బందిగా మారింది.కొత్తగూడెం మరియు ఖమ్మం మెయిన్ రోడ్ నందు బస్టాండ్ లేక ఆర్టీసీ బస్సులు రోడ్డుపై ఆపడంతో ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయి.ఈ మూల మలుపు దగ్గర తిమ్మరావు పేట వైపు నుండి వచ్చే వాహనాలకు మెయిన్ రోడ్డుకు మలుపు తీసుకోవడానికి ట్రాఫిక్ సమస్య వల్ల ఇబ్బందిగా మారింది. ప్రజలు రోడ్లు వెడల్పు చేసి డివైడర్ ను నిర్మించి. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కోరుకుంటున్నారు.

# స్పెషల్ బస్సు సర్వీసులు

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 21 తెలంగాణ పత్రిక

సెప్టెంబర్ 26న కాకినాడ (రాజధాని), అమలాపురం (నాన్ ఎసీ స్లీపర్), విశాఖపట్నం (లహరి ఎసీ, సూపర్ లగ్జరీ)లకు టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనుంది. ఈ బస్సులు రామచంద్రాపురం, బీరంగుడ, లింగంపల్లి, గచ్చిబౌలి, ఓఆర్ఆర్ మీదుగా ప్రయాణించనున్నాయి. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని బిహెచ్ఈఎల్ డిపో మేనేజర్ సూచించారు. టికెట్లు ఆన్లైన్లో tgsrtcbus.in ద్వారా లభ్యమవుతాయి.ు

## సెంట్ మేరీస్ గ్రామర్ హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 21 తెలంగాణ పత్రిక

ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని సెంట్ మేరీస్ గ్రామర్ హైస్కూల్లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు విలియం జేమ్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో పాల్గొన్నారు. తెలంగాణ సాంప్రదాయాలను చిన్నారులకు పరిచయం చేస్తూ భవిష్యత్తు తరాలకు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం లక్ష్యమని ప్రధానోపాధ్యాయుడు విలియం జేమ్స్ తెలిపారు.

## తొమ్మిదిన్నర సంవత్సరాల్లో ఒక్క ఇల్లు కూడా ఇవ్వని వాళ్ళు రాజకీయాలగురించి మాట్లాడటం హాస్యాస్పదం



తెలంగాణ పత్రిక /సెప్టెంబర్ 21/ అడవిదేవులపల్లి:

బిఆర్ఎస్ గడచిన తొమ్మిదిన్నర సంవత్సరాల లో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదని అలాంటిది తాము అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని కొన్ని సాంకేతిక కారణాల వల్ల అది ఆలస్యమైందని మిగతా వారికి కూడా అర్హులైన అందరికీ తొందరలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు స్థానిక బి ఆర్ఎస్ నాయకుడి లాగా తెలంగాణలో ఒక ఇల్లు,ఆంధ్రాలో మూడు అంతస్తుల భవనం కట్టించుకోలేదని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీను ఆరోపించారు. తమ ప్రభుత్వం పేదలకు, మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. యూరియా కోసం మృతి చెందిన పాతులోతు దస్సి మృతిని కూడా రాజకీయంగా కుట్ర చేశారని ఆరోపించారు. ఇదే విషయమై మహిళా రైతు గురించి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం, తమ పార్టీ బాధిత రైతు కుటుంబానికి అండగా ఉంటుందని,, అని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాలు నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు, బండి నరసింహారావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వీరాంజనేయులు, కుర్ర అశోక్ నాయక్, పిల్లి చిరంజీవి, పసుపులేటి శ్రీనివాస్, పెద్దింటి రామ్మూర్తి, మరియు కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ముత్తంగి గ్రామంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా




పఠాన్ చెరువు నియోజకవర్గం సెప్టెంబర్ 21 తెలంగాణ పత్రిక




ముత్తంగి గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి భక్తిశ్రద్ధతో ఉత్సవాలను జరుపుకున్నారు. పసుపు-కుంకుమలతో గౌరమ్మను అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించగా, అనంతరం పాటలు పాడుతూ, బతుకమ్మ ఆడుతూ ఘనంగా వేడుకలు సాగాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. రాజేష్, ఉపాధ్యాయులు, సోదరీమణులు పాల్గొని విద్యార్థులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

# “నిర్లక్ష్యంతో నిండిన రాజకీయం: పేదలకు నిలువనీడ లేదు”

-“పేదల కన్నీళ్లతో పాలన సాగుతుందా?”

-“ప్రభుత్వమే నిరుపేదలు నిరాశ్రయులవడానికి కారనమా?”

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21:





గాజులరామారం రెవెన్యూ డివిజన్ పరిధిలోని సర్వే నెంబర్ 307 వద్ద ఆదివారం చేపట్టిన కూల్చివేతలపై సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం కబ్జాదారుల నిర్మాణాలను నేలమట్టం చేయడం సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని, వారికి సహకరించిన అధికారులపైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కూల్చివేతల్లో వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు ఉన్న కుటుంబాలు సైతం తక్షణమే రోడ్లపైకి వచ్చి ఆశ్రయం లేకుండా పడిపోయాయి. రెక్కాడితే కానీ డొక్కాడని, అమాయక ప్రజలను బలవంతంగా ఇళ్ల నుండి బయటకు పంపడం స్థానికుల జీవితాలను పూర్తిగా కలవరంలో ముంచివేసింది. ఇళ్లలోని వ్యక్తిగత వస్తువులు, గృహోపకరణాలు, ఆహారపదార్థాలు రోడ్లపై విస్తరించాయి.

“అధికారులు కూల్చడం – కబ్జాదారులు కట్టించడం”

ఉమా మహేష్ వ్యాఖ్యానిస్తూ ు “ఈ కూల్చివేతలు గతంలో కూడా జరిగాయి. అప్పుడే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే నేడు ప్రజలు మోసపోయేవారు కాదని, కేవలం కూల్చివేతలతో సమస్య ముగియదన్నారు. విద్యుత్ మీటర్లు అమర్చిన విద్యుత్ అధికారులు, ఇంటి నెంబర్లు ఇచ్చిన మున్సిపల్ అధికారులు, రెవెన్యూ, ఎస్ఎఫ్సి అధికారులు%ొ% వీరంతా ఈ కబ్జాలకు మార్గం సుగమం చేశారని, వారిపై అవినీతి నిరోధక శాఖ విచారణ జరిపి ఉద్యోగాల నుండి తొలగించాలి” అని ఘాటుగా విమర్శించారు. కేవలం సర్వే నెం.307 లోనే కాకుండా, సర్వే నెంబర్ 326, 329, 342 లలోనూ పూర్తి స్థాయిలో కూల్చివేతలు జరగాలని CPI డిమాండ్ చేసింది. కబ్జాదారుల నుండి వసూలు చేసిన డబ్బులను తిరిగి ప్రజలకు ఇప్పించాలన్నారు. “నిర్మాణాలను కూల్చడం కంటే, భవిష్యత్తులో ఇలాంటి కబ్జాలు జరగకుండా శాశ్వత పరిష్కారం తీసుకురావాలి” అని హెచ్చరించారు. ప్రజలతో ఆటలాడుతున్న కబ్జాదారులు కూల్చివేతలు జరగబోతున్నాయని ముందే తెలిసి కబ్జాదారులు కొంతమంది గదుల్లో ఓనర్లను లేదా సాధారణ ప్రజలను పెట్టడం ద్వారా తప్పించుకోవాలని ప్రయత్నించడం చాలా పెద్ద మోసమని ఉమా మహేష్ అన్నారు. “ఇది ఎలా అనుమతించారని? అధికారులు ఎందుకు ప్రశ్నించలేదని ఆయన విమర్శించారు.

CPI భవిష్యత్ పోరాటం

ప్రస్తుతం పార్టీ జాతీయ మహాసభలు పంజాబ్‌లోని చండీగఢ్‌లో జరుగుతున్నందున వెంటనే ఆందోళనలు చేపట్టలేకపోతున్నామని, మహాసభల అనంతరం CPI ఆధ్వర్యంలో గాజులరామారంలో పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని ఉమా మహేష్ స్పష్టం చేశారు. “ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకీ లొంగకుండా ప్రజా ప్రయోజనాల కోసం మాత్రమే పోరాడతాం” అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ తో మహిళలకు మరింత ఆరోగ్యం

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 21 తెలంగాణ పత్రిక





ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టిన రోజు సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రారంభమైన స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఎన్ ఎన్ ఎస్ పి లో భాగంగా ఇల్లంతకుంట మండలంలో మహిళలు, చిన్నారులు మరియు వృద్ధుల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవి, మండల వైద్యాధికారి డాక్టర్ ప్రేమ్ కుమార్ (ఎం.డి, పీడియాట్రిక్స్), డాక్టర్ గౌస్ పాషా, డాక్టర్ ప్రమోద, డాక్టర్ మౌనిక, డాక్టర్ రసజ్ఞ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మాధవి మాట్లాడుతూ,శిబిరాల ద్వారా మహిళలకు రక్తపోటు, డయాబెటిస్, కేన్సర్, రక్తహీనత, క్షయ వంటి వ్యాధుల స్క్రీనింగ్, పోషకాహార లోపాల నివారణ, వైద్య సలహాలు మరియు ఇతర ఆరోగ్య సేవలు అందుతున్నాయి అని తెలిపారు.దాచారం గ్రామంలో మహిళలకు ప్రత్యేక పరీక్షలు, సూచనలు, వైద్య సలహాలు అందించగా, స్థానిక ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది ప్రజలకు సేవలు అందించారు.గ్రామాల వారీగా డాక్టర్ బృందం సేవలు అందుబాటులో ఉండే తేదీలు:ఇల్లంతకుంట – 23వ తేదీ, పెద్దలింగాపూర్ – 23వ తేదీ.రహీంఖాన్ పేట – 25వ తేదీ,రేపాక – 26వ తేదీ, గాలి పెల్లి – 27వ తేదీజవార్ పేట – 29వ తేదీ,వల్లంపట్ల – 30వ తేదీ, కందికట్కూర్ – 1వ తేదీ అధికారులు స్థానిక మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఆయుష్ ఫార్మసిస్ట్ అనిల్ కుమార్, హెచ్ఇఓ వెంకటరమణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలను ఆడుకోవడమే ఫౌండేషన్ ధ్యేయం

– బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత.

– అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ఐ. తౌడ సత్యనారాయణ.

దుబ్బాక, సెప్టెంబర్21(తెలంగాణ పత్రిక):



అక్బర్ పేట భూంపల్లి మండలం ఖాజీపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి రాజు ఇటీవలే మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తౌడ సత్యనారాయణ ఆదివారం బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేసి, అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద, కుటుంబాలను ఆదుకోవడమే ధ్యేయంగా అఖిలరాజ్ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. మద్యానికి బానిసైన కొన్ని కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని, పేద కుటుంబాలు మద్యానికి బానిస కావద్దని కోరారు. పేద పిల్లల చదువులకు ఫౌండేషన్ ప్రోత్సహిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బండ చిన్న నర్సింలు, కంకణాల చంద్రం, లక్ష్మణ్, బిట్ల భాస్కర్, ఇనుప రవి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించిన

-పాండురంగపురం లోని ఖమ్మం పబ్లిక్ స్కూల్(లిటిల్ లేరనర్స్) ప్రిన్సిపాల్,ప్రియాంక వైస్ ప్రిన్సిపాల్,మురళి క్రిష్ణ

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక )





ఉమ్మడి ఖమ్మం జిల్లా. పాండురంగాపురం లోని. పబ్లిక్ స్కూల్, ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్మన్ కిషోర్, డైరెక్టర్ సాకేత్ ముఖ్య అతిథిలుగా హాజరై బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు, టీచర్లు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటలు ఆడారు. ఈ సంబురాలతో స్కూల్ లో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# వీధిదీపాలు లేక చీకటిగా మారిన వీధులు

-విధి దీపాలు ఏర్పాటు చేయాలి శివ్వంపేట గ్రామస్థుల డిమాండ్

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 21



శివ్వంపేట మండల కేంద్రంలో రాత్రివేళలలో చీకటి చుట్టుముట్టుతోంది. ప్రధాన వీధులు, కాలనీలు, రహదారులపై వీధిదీపాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు రాత్రి సమయంలో నడిచేందుకు భయపడుతున్న పరిస్థితి నెలకొంది. రామాలయం వద్ద ఉన్న ప్రమాదకరమైన కోనేరు వద్ద కూడా దీపాలు లేకపోవడంతో ప్రజలు వెళ్ళడానికి భయాందోళన చెందుతున్నారు. వర్షాకాలంలో రోడ్లపై పాములు, కీటకాలు తిరుగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు సమస్యను పట్టించుకోవడంలేదని ఆరోపించిన ప్రజలు, వెంటనే వీధిదీపాలను ఏర్పాటు చేసి గ్రామంలో సురక్షిత వాతావరణం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# జీఎస్టీ సంస్కరణలవల్ల జరిగిన నష్టమేంది?

-దమ్ముంటే మీడియా ముందు చెప్పండి
-ఇడ్లీ, దోశ, వడ అంటూ పనికిమాలిన మాటలు మాట్లాడమేంది?
-నిజంగా సమస్య ఉంటే ఆమె దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చు కదా?
-కొండా లక్ష్మణ్ బాపూజీ.....మీరే తెలంగాణ స్ఫూర్తి
-కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన బండి సంజయ్



కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21:

జీఎస్టీ సంస్కరణలవల్ల ప్రజలకు జరిగిన నష్టమేమిటో చెప్పకుండా ఇడ్లీ, దోశ, వడ అంటూ పనికిమాలిన మాటలు మాట్లాడటం సరికాదంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దక్షిణాది వ్యక్తేనని, నిజంగా జీఎస్టీ సంస్కరణలవల్ల ఏదైనా సమస్య ఉంటే ఆమె దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బండి సంజయ్ కరీంనగర్ లో జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు స్థానిక బీజేపీ నేతలతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పతాక... చేనేత సహకారోద్యమ నేత.... భరతమాత ఒంటిపై మెరిసే చేనేత వస్త్రం.... నిజాం నిరంకుశ పాలనపై తిరుగుబావుటా... తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక..... తిరుగుబాటుకు తొలి బావుటా కొమరం భీమ నడయాడిన ఆదివాసీ మట్టిపూల పరిమళాలు వెదజల్లే నేలపై మెరిసిన పతాక.... బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత.... నిజాయితీకు నిలువుటద్దం.... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ఇంటినే త్యాగం చేసిన జల దృశ్య ప్రదాత (కేసీఆర్ మొట్ట మొదట పార్టీ పెడతానంటే తన ఇంటినే టీఆర్ఎస్ ఆఫీస్ (జల దృశ్యం) గా మార్చి తెలంగాణ రాష్ట్ర అంకుర్పారణకు చేసిన మహనీయుడు మన కొండా లక్ష్మణ్ బాపూజీ. ఇయాళ ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ ఆయనను స్మరించుకునే అవకాశం వచ్చిందిఅన్నారు నమ్మిన సిద్ధాంతాల కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు బాపూజీ. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేసిన నాయకుడు. చేనేత, చేతివృత్తుల కార్మికుల కంచంలో అన్నం మెతుకుగా మారిన మానవతావాది కొండా లక్ష్మణ్ బాపూజీ. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ టోపీ పెట్టుకుని 'సిటిజన్ ప్రొటెక్షన్ కమిటీ' పేరుతో పౌర హక్కుల కోసం పోరాడి అనేక సార్లు జైలుకు వెళ్లిన యోధుడు బాపూజీ. ఆధిపత్యాన్ని సహించని వ్యక్తిత్వం బాపూజీ సొంతం. తన జీవితమంతా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం అనే లక్ష్యాల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. నిజాం రాజును అంతమొందిస్తే తప్ప హైదరాబాద్ సంస్థాన ప్రజలకు విముక్తి లేదని భావించిన బాపూజీ మీర్ ఉస్మాన్ అలీఖాన్‌పై బాంబు దాడికి వ్యూహం రచించి అమలు చేసిన వ్యూహకర్త. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిర్బంధించబడిన నాయకులకు పార్టీలతో నిమిత్తం లేకుండా ఉచిత న్యాయ సహాయం అందించిన గొప్ప న్యాయవాది బాపూజీ. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉపసభాపతిగా, మంత్రిగా, శాసనసభ్యునిగా మచ్చలేని నాయకుడిగా సేవలందిస్తూ ఈ తరం నాయకులకు స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ. తెలుగు నేలపై సైకిల్ యాత్ర, పాదయాత్రలకు శ్రీకారం చుట్టిన మొట్ట మొదటి వ్యక్తి. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన నాయకుడు కొండా లక్ష్మణ్. 'తెలంగాణ పీపుల్స్ పార్టీ' స్థాపించి ప్రత్యేక రాష్ట్ర కాంక్షను చాటిన బాపూజీ తన నివాసమైన 'జలదృశ్యం' లోనే తెలంగాణ రాష్ట్ర సమితికి పురుడు పోశారు. అంతే కాదు....తెలంగాణ తల్లికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం నినదించిన ప్రతి ఒక్కరికీ అండగా నిలిచిన మహనీయుడు మన బాపూజీ కొండా లక్ష్మణ్ జీ. 96 సంవత్సరాల పండు ప్రాయంలో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో తెలంగాణ కోసం దీక్ష చేశారంటే బాపూజీకి తెలంగాణపట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. బాపూజీ విలువలు, త్యాగం, పట్టుదల, నిజాయితీ, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం. ఈ సందర్భంగా నేను ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేదొక్కటే. మనం ఇయాళ ఉంటాం...రేపు పోతాం... కానీ మనం చేసే మంచి మాత్రం నిత్య నూతనం. ఎప్పటికీ బతికు ఉంటది. పది మందికి స్ఫూర్తినిస్తది. ఆ స్ఫూర్తే మన కొండా లక్ష్మణ్ బాపూజీ. ఆ మహనీయుడు చేసిన త్యాగాలను, నిజాయితీని నేటి తరానికే కాదు, భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. అందుకే కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతిని ఊరూవాడా అధికారికంగా జరుపుకునేలా కార్యక్రమాలు నిర్వహించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉంది. తద్వారా కొండా లక్ష్మణ్ బాపూజీ కలలు కన్న తెలంగాణ గ్రామ స్వరాజ్యాన్ని సాధించుకుందాం. ప్రధాని నరేంద్రమోదీ పుట్టినరోజును పురస్కరించుకుని ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవాలు నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా రేపటి నుండి 29 వరకు ప్రతి రోజు జీఎస్టీ సంస్కరణ వల్ల జరిగిన ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జీఎస్టీ కొనుగోలు దారులకు, అమ్మకం దారులను సన్మానిస్తామని అన్నారు.

# విన్నర్స్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు







కొడిమ్యాల సెప్టెంబర్ 21.తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండల కేంద్రంలోనీ విన్నర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో అందంగా అలంకరించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో వర్ణరంజితంగా సందడి చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రదర్శనలను ఆనందంగా వీక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల కారస్పాండెంట్ చిలివేరి అరవింద్ మాట్లాడుతూ,"సాంస్కృతిక వేడుకలు పిల్లలలో ఆనందాన్ని కలిగించడంతో పాటు, వారి వారసత్వం పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయి" అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు,ప్రోత్సాహకాలు అందజేయడం జరిగింది.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని భారీ ర్యాలీ

-తుడుందెబ్బ, ఏటిఎఫ్. ఆధ్వర్యంలో చట్ట బద్దత లేని లంబాడిలను ఎస్టి జాబితా నుంచి తొలిగించాలని డిమాండ్





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, ఆదివారం రోజున గంగారం మండలం, కామారం గ్రామం లో మూడు గుంపుల దొర, పటేలు, విద్యార్థి సంఘాలు, యూత్ సంఘాలు, మహిళా సంఘాలు, స్థానిక ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు అందరు కలసి ఐక్య ఉద్యమం చేయలనే అభిప్రాయంతో, కామారం లో ఆదివాసి వేల్పులు అయినా శ్రీ శ్రీ శ్రీ గాదెరాజు ఆశీస్సుల తో, చట్ట బద్దత లేని లంబాడిలను ఎస్టి జాబితా నుంచి తొలిగించాలనే డిమాండ్ తో, భారీ ర్యాలీ నిర్వహించి, సమావేశం అయ్యారు. ఈ సమావేశం ను ఉద్దేశించి తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి సిద్దబోయిన లక్ష్మి నారాయణ, ఏటిఎఫ్. రాష్ట్ర బాద్యులు చాట్ల నాగేశ్వర్ రావు, కల్తీ ఎల్లయ్య, ఏనుగు నారాయణ, బర్ల రవి, మొదలగు వారు సంభాషించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్-ఈసం కాంతారావు, ఉప సర్పంచ్ బర్ల రాంభూపాల్, మూడు గుంపుల దొరలు బర్ల మల్లయ్య, ఈసం రామారావు, సనప రమేష్, పటేలు ఈక లక్ష్మినారాయణ, గొగ్గల నర్సయ్య, ఈక జగ్గారావు, యూత్ అధ్యక్షుడు ఈక సతీష్, ఈక సుమన్, బర్ల సందీప్, బర్ల సాగర్, ఈక సమ్మయ్య, ఈసం సందీప్, సనప రంజిత్, పిసా మొబలైజర్ అలెం నరేష్, గ్రామ పెద్దలు - కౌలూరి అప్పయ్య, బర్ల జోగయ్య, బర్ల నర్సయ్య, ఈక రామచందర్, ఈక సత్యం , కల్తీ జగ్గారావు, సనప నాగేశ్వర్ రావు, మహిళా సంఘాలు ఈక సమ్మక్క, ఈక భారతి, వివో అధ్యక్షులు ఈక సరిత, ఈక అపర్ణ, ఈసం నిలమ్మ, కల్తీ వెంకటమ్మ, ఈసం స్రవంతి, ఈక వీరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసేడు గ్రామంలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్

-సరైన పత్రాలు లేని 72 వాహనాలను సీజ్

హుజురాబాద్ సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)





కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో ఆదివారం పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంతో పాటు కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సీపీ ఆదేశాల మేరకు ఏసీపీ మాధవి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 72 వాహనాలను సీజ్ చేసి, పెండింగ్ చలాన్లు తక్షణమే చెల్లించాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా సురక్షిత ప్రయాణం సాధ్యమని ఏసీపీ సూచించారు. దసరా సెలవుల సందర్భంలో తల్లిదండ్రులు తమ పిల్లలపై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ లతో పాటు సబ్ డివిజన్ ఫోర్స్, టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

# రేపు ప్రజావాణి రద్దు

-జిల్లా కలెక్టర్ జీతేస్ వి పాటిల్



కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కలెక్టరేట్:- రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా బతకమ్మ సంబరాలు జరుపుకుంటున్న సందర్భంగా జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించుకుంటున్న సందర్భంగా జిల్లా యంత్రాంగం మొత్తం ఏర్పట్లలో నిమగ్నమయ్యారు, ఈ కారణంగా రేపు అనగా 22/9/2025 న జరగవలసిన ప్రజావాణి కార్యక్రమం, రద్దు చేయడమైనది, జిల్లా కలెక్టర్ జీతిస్వి పాటలు ఒక ప్రకటన విడుదల చేశారు, జిల్లా ప్రజలు గమనించి. రేపు దరఖాస్తు చేసుకోవడానికి రావద్దని ఆయన అన్నారు, జిల్లా ప్రజలకి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా వాణి రద్దు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 21

జగిత్యాల కలెక్టరేట్లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ముఖ్యమంత్రి అన్ని జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తేదీ 22 వ రోజున సమావేశమును ఏర్పాటు చేసినందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో వెల్లడించారు.ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు.ం

# గన్నేరువరంలో ఆర్ఎస్ఎస్ టోలీ బైటెక్



కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21:

గన్నేరువరం మండల కేంద్రంలో ఆదివారం రోజున ఉప ప్రముఖ్ శ్రీధరా చారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపమండలం రాష్ట్రయ స్వయమ్ సేవక్ ఉత్సవ జాగరణ టోలి బైటక్ సమావేశానికి ముఖ్య అతిథులు గా జిల్లా సేవ ప్రముఖ్ మొగిలి సంపత్ జీ, జిల్లా కార్యవహా ఆవుల కుమార్ జీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1925 సంవత్సరం విజయదశమి రోజున డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవర్ స్థాపించిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఈ విజయదశమికీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని ఈ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా జరపాలని ప్రతి రోజు శాఖ జరగాలని, ఆ శాఖ వ్యక్తి నిర్మాణం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో స్వయం సేవకులు, విలసాగరం రామచంద్రం, బండి గంగయ్య, విలసాగరం రాము, పుల్లెల జగన్ మోహన్, మునిగంటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# " ప్రగతి నగర్ మహిళలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు"

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21:



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ ప్రాంతంలోని మహిళలకు టిఆర్ఎస్ సంయుక్త కార్యదర్శి దండుగుల స్వామి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళల అభ్యున్నతికి కృషి చేస్తుందని, వారి సామాజిక, ఆర్థిక హక్కుల పరిరక్షణలో పార్టీ ముందుంటుందని తెలిపారు. బతుకమ్మ పండుగ మహిళల సంస్కృతీ, ఆనందం, కుటుంబ బంధాలను ప్రతిబింబించే పండుగ అని, ప్రతి మహిళ ఈ ఉత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. బిఆర్ఎస్ నాయకత్వం మహిళల శక్తి, ప్రతిభను గుర్తించి, వారి సంకల్పాన్ని మద్దతుగా నిలబెట్టే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కూడా ఆయన తెలియజేశారు.

# హనుమాన్ చాలీసా పారాయణం

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21:




కొండగట్టులో కోటి హనుమాన్ చాలీసా పారాయణం లో భాగంగా హనుమాన్ ధ్యాన మందిరంలో హనుమాన్ నగర్ శ్రీరామ దూత భక్తమండలి వారిచే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణంచేశారు. చాలీసాలో పార పారాయణంలో పాల్గొన్న భక్తులు సభ్యులు ఆనందంగా తన్మయంతో చాలీసా పారాయణం చేశారు.

# పూలను పూజించే సాంప్రదాయం మనది

- కమలాపురం లో బతుకమ్మ సంబరాలు
- బతుకమ్మ ఆట,పాటలలో పాల్గొన్న మహిళలు



మంగపేట,సెప్టెంబర్ 21( తెలంగాణ పత్రిక ) :

మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో పూలను పూజించే సంస్కృతి, సాంప్రదాయం ఉట్టిపడేలా బుధవారం కమలాపురం బొడ్రాయి ప్రాంగణంలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించగా, మహిళలు ఆటపాటలతో అలరించారు.గ్రామపంచాయతీ కార్యదర్శి రంజిత్ కుమార్ మాట్లాడుతూ పూలతో రంగు, రంగుల బతుకమ్మను అలంకరించి, ఎంతో భక్తి శ్రద్ధలతో పూలను పూజించే ఆచారం, సంస్కృతి, సాంప్రదాయమని ఆయన అన్నారు.బతుకమ్మ సంబరాల్లో గ్రామ మహిళలు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లారెడ్డిపల్లి లో దుర్గామాత సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక



వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 21 ( తెలంగాణ పత్రిక).

వీణవంకమండలంమల్లారెడ్డిపల్లి గ్రామంలో గత 17 సంవత్సరాలుగా దుర్గాదేవి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం దుర్గాదేవి 17వ శరన్నవరాత్రులు నిర్వహించడానికిగాను దుర్గామాత సేవా సమితి నూతన కార్యవర్గాన్ని సభ్యులందరు కలిసి మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల రామాంజనేయ దేవాలయంలో తేది:21-9-2025 ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగాఅర్షం పోచయ్య, అధ్యక్షులుగా రాజోజుల అంజయ్య, ఉపాధ్యక్షులుగా నల్లవెల్లి శంకర్, ప్రధాన కార్యదర్శిగా ముద్దసాని శ్రీనివాస్ , కోశాధికారిగా ఎలువాక రవీందర్, సంయుక్త కార్యదర్శిగా ముమ్మాడి సాంబమూర్తి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంరెండుసంవత్సరాలుగా బాధ్యతలు నిర్వహిస్తారని తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన రాజోజుల అంజయ్య మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఎన్నుకున్న మా దుర్గా మాత సేవా సమితి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు బహుమతి అందజేత

-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాత్రంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో విన్నర్ గా నిలిచిన కాంత్ కు రన్నర్ గా నిలిచిన సాయికి బహుమతులు ప్రధానం చేశారు ఇట్టి బహుమతులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి చేతులమీదుగా ప్రధానం చేశారు ఇట్టి విజేతలకు బహుమతల స్పాన్సర్ గా చాయ్ ధునియా ఫ్రాంచెస్ మేనేజర్ బండ సుదర్శన్ అందించారు ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఆంజనేయులు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పాక ధర్మపురి అధ్యాపకులు శ్రవణ్ ఆదివిష్ణు బిక్షమయ్య కృష్ణ పసాద్ సూచరన్ మనోహర్ జగన్నాథం మహేష్ శ్రీనివాస్ రవి శైలజ దీపిక భార్గవి రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సత్కారం

గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)



నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఎంబిబిఎస్ లో సీట్ పొందిన గుండాల మండలం లోని మరిపడి గ్రామానికి చెందిన సింగారం సునీత - ఉప్పలయ్య ల కుమార్తె సింగారం అర్చనకు ఎంపీ యుపిఎస్ మరిపడిగా , పివిఆర్ స్కూల్ ఆధ్వర్యంలో తనను అభినందిస్తూ ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ దుంపల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోనే ఎంబిబిఎస్ సీట్ సాధించిన మొట్టమొదటి వ్యక్తిఅని ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే ప్రాథమిక స్థాయే పునాది అని భవిష్యత్తులో ఘన విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గూడెపు కుమార్, అనంతుల శేఖర్, వడ్లకొండ రమేష్, తోట సతీష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం పాలనపై అలుపెరగని పోరాటం చేసిన తెలంగాణ ఉక్కు మనిషి కొండా లక్ష్మణ్ బాపూజీ

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు: గుర్నులే నారాయణ

వాంకిడి, సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి ని నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ సాధారణ వ్యక్తి నుంచి మంత్రి స్థాయికి ఎదిగిన నేతగా గుర్తు చేశారు.



1952లో ఆసిఫాబాద్ నియోజకవర్గం నుంచి తొలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలిచారని తెలిపారు.ఆయన వాంకిడి మండలంలో పుట్టి, అక్కడే ఎదిగారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మూడు దశల ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. విశాలాంధ్రకు ఆయన తీవ్రంగా వ్యతిరేకించారని తెలిపారు. నిజాం పాలనపై అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల కోరిక మేరకు మంత్రి పదవికి రాజీనామా చేశారని తెలిపారు. కార్యక్రమంలో మండోకర్ దాదాజీ, మండోకర్ అనిల్, జబోరె గణేష్ ,ఉప్రే ధర్మ ,సామల రమేష్ పాల్గొన్నారు.

# మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ ప్రారంభం

-బతుకమ్మ పండుగ మన తెలంగాణ సంస్కృతికి ప్రతీక

-ప్రతి ఊరులో రంగురంగుల పూలతో బతుకమ్మ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ ప్రారంభం అయింది ప్రపంచమంతా పూలతో పూజిస్తే.. పూలనే పూజించే గొప్ప సంస్కృతి మనది. ప్రకృతిని ఆరాధించే మహోన్నత వారసత్వానికి ప్రతీక మన బతుకమ్మ పండుగ. అమావాస్య మొదలు దుర్గాష్టమి వరకు జరిగే మహోన్నత వేడుక. మొదటి రోజైన అమావాస్య నాడు 'ఎంగిలిపూల' బతుకమ్మను ఈరోజు పేరుస్తారు...సాధారణంగా మహాలయ అమావాస్య నాడు ఎంగిలి పూల బతుకమ్మ మొదలవుతుంది. ఈ రోజున ఇంటి యజమాని పితృదేవతలకు తర్పణాలు విడుస్తారు పెద్దల పేరిట బ్రాహ్మణుడికి సాయిత్యం (వంట సామగ్రి)





ఇస్తారు..ఈ సందర్భంగా పెద్దలకు ప్రీతిగా పెసరపప్పు గారెలు, పాయసం నైవేద్యంగా సమర్పిస్తారు. సాయంత్రం గుమ్మంలో నీళ్లు చల్లి, ముగ్గులుపెడతారు. ఉదయాన తెచ్చుకున్న తంగేడు పూలు, గుమ్మడి పూలు, గునుగు పూలతో తల్లి బతుకమ్మ, పిల్ల బతుకమ్మ పేర్చుతారు. వీధిలోని వారంతా బతుకమ్మ ఆడతారు. ఉదయం నానబెట్టిన (మిగిలిన వడపప్పు) పెసరపప్పు, దోసకాయ ముక్కలు నైవేద్యంగా పెడతారు. పెద్దలకు పెట్టగా మిగిలింది కనుక ఎంగిలి (వాడిన) పప్పుగా, భోజనాలయ్యాక పేర్చే బతుకమ్మ కనుక దీనిని ఎంగిలి పూల బతుకమ్మ అని పిలుస్తుంటారు. ఇవాళ్టి నుంచి మొదలయ్యే బతుకమ్మ సందడి తెలంగాణ వైభవాన్ని తొమ్మిది రోజులు చాటుతుంది...ఇక రెండోరోజు అటుకుల బతుకమ్మ, మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగోరోజు నాన బియ్యం బతుకమ్మ, ఐదోరోజు అట్ల బియ్యం బతుకమ్మ, ఆరో రోజున అలిగిన బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదోరోజు సద్దుల బతుకమ్మ అని పిలుచుకుంటారు తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ ఒక పెద్ద పండగల జరుపుకుంటారు.

# వీణవంక లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

-శివాలయాలలో బతుకమ్మను ఆడి పాడిన అక్క చెల్లెలు...

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 21 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా ఆదివారం గ్రామ గ్రామాన మొదటి రోజున ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు గ్రామ శివాలయాలలో కన్నుల పండుగగా సాగాయి. గ్రామాలలో చిన్న బతుకమ్మ వేడుకలు మొదటిరోజు శివాలయాలలో అక్క చెల్లెలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, సాయంత్రం సమయాన గ్రామంలోని శివాలయం, సమీప దేవాలయాల





ఆవరణలో బతుకమ్మలను పెట్టి, అక్క చెల్లెలు సంతోష సంబరాలతో బతుకమ్మ పాటలు ఆడుతూ, సంతోషంగా గడిపారు. అనంతరం వెంట తెచ్చుకున్న సత్తులను ప్రక్కనటువంటి అక్కాచెల్లెళ్లకు వాయినం అందజేస్తూ, సంతోషంగా గడిపారు. గ్రామాలలో ఒకవైపు బతుకమ్మ ఆటపాట సంబరాలు, మరోవైపు చిన్నారుల కేరింతలు, టపాసుల మోతలతో గ్రామాలలో బతుకమ్మ సంబరాలతో దద్దరిల్లాయి.వీణవంక శివాలయంలో ఆలయ చైర్మన్ రామిడి శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ ఏర్పాట్లను చేశారు.

# ఆర్ఎస్ఎస్ ప్రారంభమై 100 సంవత్సరాలు

-తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి...

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21:

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభమై వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభసందర్భంలో ఉన్నామని తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి అన్నారు. ఆదివారం రోజున అయోధ్యపురి మండలం గణేష్ నగర్ బస్తీ విజయదశమి ఉత్సవం కరీంనగర్ లోని అతిథి బాంకెట్ హాల్లో జరిగింది. ఈ ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆదరణీయ బూర్ల దక్షిణామూర్తి జీ మాట్లాడుతూ సంఘం ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. , డాక్టర్ హెగ్డేవార్ 16 మంది బాలలతో నాగపూర్ కేంద్రంగా సంఘం ప్రారంభించి పెద్ద పెద్ద నగరంలో 50 శాఖల వరకు విస్తరించి దేశంలో అన్ని ప్రాంతాల్లో



ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయన్నారు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ స్థాపన జరిగిన 15 సంవత్సరాల తరువాత మాధవరావు సదాశివ గోల్వాల్కర్ తర్వాత బాధ్యతలతో దేశంలోని అన్ని జిల్లాల స్థాయి వరకు సంఘ శాఖలు విస్తరించాయన్నారు. అందరినీ ఏకీకృతం చేయడమే లక్ష సాధనగా ఈ వంద సంవత్సరములలో భాగంగా పంచ పరివర్తన్ దేశానికి ఎంతో అవసరమని భావించి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మొదటగా సామాజిక సమరసత, ప్రకృతి పర్యావరణ, కుటుంబ ప్రబోధన్, పౌర విధులు, స్వదేశీ వివరిస్తూ హిందువులకు సంస్కృతి, సంస్కారాలు తెలియజేసేలా ప్రోగ్రాములు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి పౌరుడు దేశ బాధ్యతలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం అందరికీ "షమ్మీ బంగారం" అందించి ప్రసాద వితరణ చేపట్టారు. .. ఈ ఉత్సవములో మాననీయ జిల్లా సంఘచాలక్ సీఏ నిరంజనా చారి తో పాటు ఘనవేష ధారి 56 స్వయం సేవకులు . మాతలు, బాలలు, దాదాపు145 మంది పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలు మొదలుకొని పట్టణాల వరకు ఆనందోత్సవాలు బతుకమ్మ పండగ

సంగారెడ్డి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

గ్రామీణ ప్రాంతం మొదలుకొని పట్టణాల వరకు ఆనందోత్సవాలు చిన్నారులు, మహిళలు తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులు ఘనంగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగ వచ్చేసింది. చిన్నారులు, మహిళలు ఆనందోత్సవాలు మునిగిపోయారు మొదటి రోజు ఎంగిలి బతుకమ్మతో ప్రారంభమైన సద్దుల బతుకమ్మతో ఈ బతుకమ్మ ఉత్సవాలు ముగిస్తాయి. తొమ్మిది రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాలు పట్టణాల్లో గ్రామాలలో ఆధ్యాత్మిక శుభాకాంక్షలు. ఇప్పటికే ప్రభుత్వం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో బాల బాలికలు ఊర్లలకు వెళ్లి వారి యొక్క బతుకమ్మ సంబరాల్లో మునిగిపోయారు. తొమ్మిది రోజుల బతుకమ్మ



పండుగ తో పెద్దలు చిన్నలు తేడా లేకుండా. అందరి కలిసికట్టుగా ఆడుకునే పండుగ బతుకమ్మ పండుగ ప్రతి సంవత్సరం జరుపుకునే ఈ యొక్క పండగకు పర్వదినం ఉంటుందని తెలంగాణ ప్రభుత్వం పండగను ఆధ్యాత్మిక శోభతో ఉత్సవాలు నిర్వహించాలని ప్రకటించడంతో అన్ని వర్గాల్లో ఉత్సవాలు మొదలయ్యాయి. ఇలాంటి అప్పుడు పట్టణాలు గానీ గ్రామీణ ప్రాంతాలు గాని ఎక్కడ ఉన్న నీటి అధికంగా ఉన్న ప్రదేశాల్లో బతుకమ్మలు జాగ్రత్తగా చేసుకోవాలని తెలిపారు. వివిధ జిల్లాలను బట్టి తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ ఉత్సవాల్లో గ్రామీణ ప్రాంతాల వారు ఎప్పటికప్పుడు ఉత్సవాల్లో పాల్గొని సరిపెట్టుకోవాలని సూచిస్తున్నారు. ఆయా జిల్లాల్లో ఉన్నటువంటి అధికారులు వారికి ఇదివరకే చెప్పి ఉంటారు కాబట్టి ఎవరైనా బతుకమ్మ పండుగ అంటే చెరువు దగ్గరికి వెళ్లకుండా మహిళలు దూరంగా ఉండాలని సూచించారు.

# మాలల ఆత్మగౌరవం కోసం ఏకతాటిపైకి రావాలి

**-ముదుసు జాకబ్ ప్రతాప్**

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)




ఖమ్మం:మాలల వర్గీకరణ విషయంలో అన్యాయం జరగకుండా కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకబ్ ప్రతాప్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “మాలలు ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు. అయినా కూడా నేడు వర్గీకరణ పేరుతో మాలల భవిష్యత్తు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. ఇది మన సమాజానికి తగినది కాదు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మాలలు అంతా ఏకమై, మన అభ్యర్థులకు మద్దతు ఇస్తూ మన సత్తా చాటుకోవాలి” అని పిలుపునిచ్చారు. అలాగే, మాలల ఆత్మగౌరవం కాపాడుకోవడమే కాకుండా, భవిష్యత్తులో మరింత బలంగా నిలబడేలా ఐక్యత అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోగారు భాస్కర్, మలమహానాడు మాలవారి యర్స్ కొర్లపాటి చిరంజీవి, జిల్లా అధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య, నగర అధ్యక్షుడు తలారి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి డోతుల వెంకన్న, యువజన జిల్లా అధ్యక్షుడు పోతురాజు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడు గజ్జెల తిరుపతి అరెస్ట్

**-రెబ్బెన సీఐ ఎం.సంజయ్**

తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి



భార్యను చంపిన కేసులో నిందితుడు గజ్జల తిరుపతిని అరెస్ట్ చేసి రిమాండ్కు పంపినట్లు సీఐ ఎం సంజయ్ తెలిపారు. రెబ్బేన మండలం ఈనెల 21న నారాయణపూర్ గ్రామానికి చెందిన గజ్జెల తిరుపతి టాటా ఏసి డ్రైవర్ అను అతను తన భార్య అయిన గజ్జెల స్రవంతి వయసు 38 సంవత్సరాలు అను ఆమెను అతి కిరాతకంగా తన ఇంటి వద్ద గొడ్డలితో ఆమె మెడపై దారుణంగా నరికి చంపినాడు. నిందితుడికి మృతురాలికి 21 సంవత్సరాల క్రితం పెళ్లి కాగా వారికి ఒక కూతురు ఒక కొడుకు ఉన్నారు. నిందితుడు గత కొంతకాలంగా మద్యానికి బానిసై తరచుగా భార్యతో గొడవ పడేవాడు. ఇందులో భాగంగా ఆమెను ఎలాగైనా వదిలించుకోవాలి అని పథకం ప్రకారం చంపినాడని మృతురాలి సోదరుడు టేకుమట్ల సంజయ్ వరుణ్ దరఖాస్తు ఇవ్వగా వెంటనే రెబ్బెన పోలీసులు అతనిని హత్య నేరం కింద క్రైమ్ నెంబర్ 286/2025 ప్రకారం కేసు నమోదు చేసినారు. హత్య జరిగిన సమాచారం రాగా వెంటనే సంఘటన స్థలాన్ని అసిఫాబాద్ ఏ ఎస్ పి చిత్తరంజన్ ఐపీఎస్ రెబ్బెన సీఐ సంజయ్ ఎస్సై వెంకట్ క్రిష్ణ సంబందిత సంఘటన స్థలాన్ని చేరుకొని ఏఎస్పీ ఆదేశాల మేరకు క్లూ స్ టీం ద్వారా అన్ని సాక్షాలు సేకరించి శాస్త్రీయ కోణంలో దర్యాప్తు చేసి మృతదేహాన్ని పోస్ట్ మార్టం అనంతరం బందువులకు అప్పచెప్పారు. ఆ తరువాత నిందితుడు తిరుపతి పోలీసు వారికి దొరకకుండా పారిపోవడానికి రెబ్బెన రైల్వే స్టేషన్ కి రాగా రెబ్బెన సీఐ నిన్న రాత్రి 8:30 ప్రాంతంలో పట్టుకొని అతనిని విదారించి అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నారు .

# కొండ లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా గుర్తించాలి

- బాపూజీ చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి
- ప్రాంతమా పదవ అంటే.. ప్రాంతానికే ప్రాధాన్యమన్నారు
- జాతిపితగా ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలిపా
- దశాబ్దాల పోరాటానికి ..నిలువెత్తు నిదర్శనం
- తెలంగాణ ఉద్యమానికి నాంది పలికింది బాపూజీ యే
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి

రాయికల్ సెప్టెంబర్ 21(తెలంగాణ ప్రతిక):



తెలంగాణ తొలి దశ ఉద్యమం నుండి పదవి కాంక్ష లేకుండా ఉద్యమానికి స్పూర్తిగా నిలిచిన కొండ లక్ష్మణ్ బాపూజీ పోరాటాన్ని పాఠ్యాంశంలో చేర్చడంతో పాటు తెలంగాణ జాతిపితగా గుర్తించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించినట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజలకు విముక్తి దొరకాలంటే ప్రత్యేక రాష్ట్రం తప్ప మరో దారి లేదనుకున్న బాపూజీ తెలంగాణ ఉద్యమానికి నాంది పలికారన్నారు.తొలి దశ తెలంగాణ ఉద్యమంలో బాపూజీది కీలక పాత్ర అని తెలంగాణ గౌరవం దెబ్బతిన్న ప్రతిసారి ఆయన తన నిరసన స్వరం వినిపించారని తెలిపారు.90 ఏళ్ల వయస్సులో ఎముకలు కొరికే చలిలో ఢిల్లీలో దీక్ష చేశారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే తన ధ్యేయమని చెప్పి మాటకు కట్టుబడి చివరి నిమిషం వరకు చిత్తశుద్ధితో ఉద్యమించారని గుర్తు చేసారు.నిజం వ్యతిరేక పోరాటం, వెనుకబడిన కులాల ఉద్యమం,చేనేత సహకార ఉద్యమం,1969 లో తొలి దశ తెలంగాణ ఉద్యమం లాంటి నాలుగు రకాల ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఉద్యమ స్పూర్తి ప్రదాత కొండ లక్ష్మణ్ బాపూజీ అని ఉద్ఘాటించారు.అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవడంలో ప్రధాన పాత్ర పోషించింది కొండ లక్ష్మణ్ బాపూజీ అని వివరించారు.కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి ఆరంభంలో ఉద్యమానికి మద్దతుగా కేంద్ర కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ తన భవనాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు.బాపూజీ నికార్సైన గాంధీయవాది అని కాంగ్రెస్ రాజకీయాల్లో ఎదిగినప్పటికీ తెలంగాణ ఆకాంక్ష కోసం మంత్రి పదవిని లెక్క చేయలేదని నైజం స్టేట్ లో తెలంగాణ పద్మశాలి సంఘం స్థాపించి ఉద్యమించారని తెలిపారు.క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న కొండా లక్ష్మణ్ బాపూజీ 1952 నాన్ ముల్కీ ఆధీన ఉద్యమంలో పోరాటం చేశారన్నారు.ప్రాంతమా.. పదవ అంటే.. ప్రాంతానికే తన ప్రాధాన్యమని చాటిచెప్పిన గొప్ప మహెూన్నత వ్యక్తి అన్నారు. గాంధీజీ మాదిరిగా శాంతియుత పోరాటంలో తెలంగాణ బాపూజీ గా గుర్తింపు పొందారని అందుకే కొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల వారికి వారధిగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం,ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి ఆడెపు నర్సయ్య,యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,పోపా సంఘం దాసరి రామస్వామి,మండల అధ్యక్షులు గాజేంగి అశోక్, యువజన సంఘం ఉపాధ్యక్షులు సింగని సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,కోశాధికారి బొమ్మ కంటి నవీన్,మాజీ అధ్యక్షులు మ్యాకల కాంతారావు,ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,సంఘం సభ్యులు మ్యాకల రమేష్,వాసం దిలీప్,గుట్ట సత్యనారాయణ,మచ్చ శేఖర్ భూమేశ్వర్,రాజేశం,లక్ష్మీనారాయణ , మధు, శ్యాం, మారుతి,ఆనందం, అశోక్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల బస్సు యాత్ర

- స్వాగతం పలికిన ఉద్యమకారులు ఇరుసడ్ల సదానందం , ఎండిబాబు మియా( చిరు)

ఆత్మకూరు సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ ఉద్యమకారుల బస్సు యాత్రలో భాగంగా ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రం లో ఉద్యమకారులు స్వాగతం పలికి జై జై ధ్వనాలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం మాట్లాడుతూ అప్పటి కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉద్యమకారులకు ఇచ్చిన హామీల డిమాండ్ సాధనకై పోరాడుదాం 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మెనిఫేస్టోలో పెట్టిన దాన్ని ప్రెస్ మీట్ లో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలము మరియు నెలకు రూపాయలు 25000 పెన్షన్ అందజేస్తామని హామీ ఇచ్చింది అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల హామీలను విశ్వసించడమే కాకుండా తెలంగాణ ఉద్యమకారులకు యోగక్షేమాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల ఉద్యమకారులలో తీవ్రమైన అసంతృప్తి నెలకొని ఉంది ఈ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేయడం కోసం తెలంగాణ ఉద్యమకారుల పోరమ్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు మార్లు మెమోరాండం లు సమర్పించడం జరిగింది ప్రతి జిల్లాలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అయినా ప్రభుత్వం నుంచి తగిన స్పందన లేకపోవడంతో ఉద్యమకారులు మరింత బలంగా తమ హక్కుల కోసం పోరాడే నిర్ణయం తీసుకున్నారు ఈ నేపథ్యంలో ఈనెల 21 2025 ఆదివారం బస్సు యాత్రలో భాగంగా 584 మండలాలు తిరుగుటకు నిర్ణయించినారు అందులో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గారి బృందం ఆత్మకూరు మండల కేంద్రంకు నాలుగు గంటలకు వస్తున్నందున తెలంగాణ ఉద్యమకారులు విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం ఈబస్సు యాత్రలో తెలంగాణ ఉద్యమకారులు అందరు పెద్ద సంఖ్యలో పాల్గొని మన గలాన్ని మన నినాదాన్ని ప్రభుత్వం వరకు తీసుకెళ్లాలని మన హక్కుల కోసం సమైక్యంగా నిలవాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం పిలుపునిస్తుంది తెలంగాణ రాష్ట్రంకోసం పోరాడినఉద్యమ కారులందరూ రావాల్సిందిగా కోరుచున్నాము మండల అధ్యక్షుడు ఎండి బాబు మియా (చిరు) జిల్లా నాయకులు రాయరాకుల రవీందర్ తెలంగాణ ఉద్యమకారులు ఆత్మకూరు మాజీ సర్పంచ్ నాగేలు సామెల్ జల్లెల రాజు జిల్లపెల్లి చిన్న సారయ్య వంగేటి ప్రభాకర్ లక్కర్సు లింగమూర్తి తోట గణపతి నాగేల్లి స్వామి జన్నారపు బిక్షపతి పులి చేరి పైడి పెరుమళ్ళ స్వామి తనుగుల ప్రభాకర్ తనుగుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమైన మహితాపూర్ కనక దుర్గ దేవి ఆలయం



రాయికల్ సెప్టెంబర్ 21(తెలంగాణ ప్రతిక):



ఉత్తర తెలంగాణలో అత్యంత మహిమగల దేవాలయాలలో ఒకటైన జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మహితాపూర్ శ్రీగిరి పర్వతంపై కొలువుదీరిన శ్రీ కనక దుర్గ దేవి ఆలయం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా ముస్తాబైంది. నేటి నుండి 11 రోజులపాటు అమ్మవారు ప్రతిరోజు ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనమివ్వనున్నారు.నేడు శ్రీ బాల త్రిపురసుందరి దేవి అలంకరణలో దర్శనమీయనున్న అమ్మవారు,23న గాయత్రీ దేవి, 24న అన్నపూర్ణ దేవి, 25న కాత్యాయని దేవి, 26న మహాలక్ష్మి దేవి, 27న లలిత త్రిపురసుందరి దేవి, 28న మహా చండి దేవి, 29న సరస్వతి దేవి, 30న దుర్గ దేవి, అక్టోబర్ 1న మహిషాసురమర్దినీ దేవి, 2న రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమీయనున్నారు. ఉత్సవాల్లో భాగంగా నిత్య కుంకుమార్చన, అభిషేకాలు, చండీ హెూమం, సరస్వతి పూజ, బోనాలు వంటి కార్యక్రమాలు జరుగనున్నాయి. భక్తులు అమ్మవారి సన్నిధిలో ముడుపులు కట్టి కోర్కెలు తీర్చుకుంటారని,ఈ ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని దుర్గాదేవి కరుణాకటాక్షాలు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# విజేత యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 22వ దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలు.



రాయికల్ సెప్టెంబర్ 21(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా గత 21 సంవత్సరాల నుండి శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు విజేత వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. 22వ దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని విజేత అధ్యక్షుడు సోమ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ నాయకులు విజేత సభ్యుల సమక్షంలో దేవి నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చీకట్లో ఉప్పు గడ్డ

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి:



15 రోజుల నుంచి ఉప్పుగడ్డ చీకట్లో ఉంటుంది.వారం రోజుల్లో దసరా పండుగ ఉన్న ఉప్పు గడ్డను పట్టించుకునే నాధుడు లేడు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో ముదిరాజు సంఘం ఉప్పు గడ్డ సైడు 15 రోజులుగా వీధి లైట్లు వెలగడం లేదు. ఈ విషయంపై అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. వారం రోజుల్లో దసరా పండుగ ఉన్నప్పటికీ గ్రామానికి పట్టణాల నుండి గ్రామాలకు ప్రజలు వస్తూ ఉంటారు. ఇన్ని రోజులుగా పట్టణంలో ఉండి గ్రామానికి వచ్చి ఇండ్లు శుభ్రం చేసుకుని పండుగ చేసుకుందామంటే వీధులు మొత్తం రాత్రి సమయంలో లైట్లు లేకుండా చిమ్మును చీకటి గా తయారయింది. పాఠశాలలకు సెలవులు రావడంతో గ్రామానికి విద్యార్థులు అధిక సంఖ్యలో వచ్చారు రాత్రి సమయంలో ఇండ్లలో పండుకోవాలంటే భయంగా ఉంటుందని విద్యార్థులు చెబుతున్నారు. అసలే వర్షాకాలం పాములు తేలు ఎక్కువగా తిరుగుతుంటాయి. నెల రోజుల కింద అధికారులకు కాలనీవాసులు చెప్పిన పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని ఉప్పుగడ్డ సైడ్ ఉండే ముదిరాజ్ సంఘం వీధిలో వీధిలైట్లు ఏర్పాటుచేసి కాలనీవాసుల కష్టాలు తీర్చాలి.

# మండలం లో 2 రోజులు మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్

**-మిషన్ భగీరథ ఆర్ బ్ల్యూఎస్ శాఖ ప్రకటన**

వాంకిడి, సెప్టెంబర్ (తెలంగాణ పత్రిక):

జిల్లా కేంద్రంలోని 115 యంఎల్ డి డబ్ల్యూటీపి దగ్గరప్రధాన పైప్లైన్ లీకేజీ పనులు మరియు క్లియర్ వాటర్ పంప్ హౌస్ మోటార్ మరమ్మతు పనులలో భాగంగా,వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ మాణిక్గూడ (అడ) వద్ద మరమ్మతు పనుల నిమిత్తం,వాంకిడి మండలంలో నీటి సరఫరా 22-09-2025 ఉదయం 05:00 నుండి23-09-2025 రాత్రి 11:00 వరకు నిలిపివేయబడుతుంది. మండల ప్రజలు సహకరించాలని మిషన్ భగీరథ ఆసిఫాబాద్ ఈఈ ఆర్ .రాకేష్ బాబు ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# బతుకమ్మ దసరా పండుగకి ఊరేళ్తున్నారా జర ఇల్లు భద్రం

**-ఎస్ ఐ రావుల రణధీర్ రెడ్డి**

**నర్సంపేట సెప్టెంబర్ 21 తెలంగాణ పత్రిక**

బతుకమ్మ దసరా సెలవులకు ఊరు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా వుండాలని దుగ్గొండి ఎస్సై రావుల రణధీర్ రెడ్డి ప్రజలను అప్రమత్తం చేశారు. బతుకమ్మ దసరా సెలవులను పురస్కరించుకొని తమ స్వగ్రామాలు, విహార యాత్రలకు తరలి వెళు ్తుండడంతో ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు సైతం తమ వంతు భాధ్యత పోలీసులు తెలిపిన ఈ క్రింది సూచనలను పాటించాల్సిందిగా దుగ్గొండి ఎస్సై రావుల రణధీర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోవడం మంచిది.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి.వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్




లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి,మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి.ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి.ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి.ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని ఎస్ ఐ తెలిపారు..

# కొల్లూరులో కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పరిధిలోని కొల్లూరు గ్రామంలో ఆదివారం ఘనంగా జరిగిన కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత్ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్యాజ్గిరి దయానంద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం నేతృత్వంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్,జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహించబడ్డాయి.మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్,కో కన్వీనర్ జివిలికపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు గంగాధరి సత్తయ్య,గంగాధరి పరమేశ్వర్,గంగాధరి శ్రావణ్ కుమార్,గుండ్లగూడెం శాఖ అధ్యక్షుడు గంగాధరి శ్రీనివాస్ సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఎన్నికల ఫలితంగా కట్కూరి రవి అధ్యక్షుడిగా కట్కూరి కృష్ణ మూర్తి,ఉపాధ్యక్షుడిగా కట్కూరి గోపి,ప్రధాన కార్యదర్శిగా కట్కూరి కరుణాకర్,కోశాధికారిగా కట్కూరి బిక్షపతి, సభ్యులు గా కట్కూరి పాపయ్య,కట్కూరి ఉప్పలయ్య,కట్కూరి చంద్రయ్య,కట్కూరి యాదగిరి,కట్కూరి రాములు,కట్కూరి స్వామి,కట్కూరి నరసింహులు,కట్కూరి అశోక్,కట్కూరి సిద్ధులు,కట్కూరి శ్యామ్,కట్కూరి రాజు,కట్కూరి బాలరాజు,కట్కూరి భాను ప్రసాద్, ఏదునూరి బాల్ రాజ్, ఏదునూరి భాను వంటి కార్యవర్గ సభ్యులు ఎంపికయ్యారు.గ్రామంలోని కుమ్మర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 21, తెలంగాణ పత్రిక:**

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు 66 వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక ఐబీ విశ్రాంత భవన్ లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేస్తూ సేవల%శీ%దిస్తున్నారని కొనియాడారు. అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ తోనే సాధ్యమని, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేస్తున్నటువంటి అభివృద్ధి, సంక్షేమమే ఇందుకు నిదర్శనమన్నారు. విద్య, వైద్యానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతనిస్తుందని వివరించారు. ఎమ్మెల్యే ఆరోగ్యంగా ఉండాలని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చల్లా నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఆరీఫ్, మండలాధ్యక్షులు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, నాయకులు రవీందర్ రావు, మాజీ కౌన్సిలర్ రాందేని వెంకటేష్, కంది మోహన్, గుత్తికొండ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.ం

# కొడిమ్యాలలో ప్రీమియర్ లీగ్.కె.పి.ఎల్.- 2-2025 క్రికెట్ టోర్ని టీం.గ్రాండ్ గా ప్రారంభం



**కోడిమ్యాల,సెప్టెంబర్.21:తెలంగాణ. పత్రిక.**

కొడిమ్యాల మండల కేంద్రంలో క్రీడాకారులకు నూతన ఉత్సాహాన్ని అందించేందుకు కోడిమ్యాల ప్రీమియర్ లీగ్ – 2–2025. ఈరోజు మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ లీగ్‌లో మొత్తం 200 మంది క్రీడాకారులు, మొత్తం 10 జట్లు పాల్గొనడం విశేషం.ఈ సందర్భంగా కే.సి.ఆర్. బి.ఆర్.ఎస్ టీం కు ప్రత్యేకంగా టీషర్టులు అందజేయడం జరిగింది. ఈ టీషర్టులను స్పాన్సర్ చేసిన పునుగోటి కృష్ణారావు క్రీడాప్రియుల నుండి ప్రశంసలు అందుకున్నారు.ఈ టీషర్టులను క్రీడాకారులకు అందజేసిన వారిలో.బి.ఆర్.ఎస్. మండల అధ్యక్షుడు పులి వెంకటేష్.కోడిమ్యాల టౌన్ ప్రెసిడెంట్ కొత్తూరు స్వామి.నాయకులు పాదం శ్రీనివాస్.కందుల రమణారెడ్డి.ఎంద్రికాయల శ్రీనివాస్ ఉన్నారు.మండల స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు యువతలో స్ఫూర్తిని నింపుతాయని, మరిన్ని క్రీడలద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రావాలనే ఆకాంక్ష వ్యక్తమైంది.

# ఆలేరులో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కొండ లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణంలో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సహకార ఉద్యమ పితామహుడు, తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు భారత స్వతంత్ర ఉద్యమ కాగడ లక్ష్మణ్ బాపూజీ అన్నారు వారి సేవలను స్మరించుకోవడం ఇంకో గర్వంగా ఉందన్నారు. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్లో చేరి తన



రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి సమాజానికి ఎన్నో రకాల సేవలను అందించినారు అన్నారు. శాసన సభ్యునిగా డిప్యూటీ స్పీకర్ గా మంత్రిగా ఎన్నో రాజకీయ పదవులు అనుభవించిన అతనికి తృప్తిని ఇవ్వలేకపోయింది అందుచేత తెలంగాణ తొలి మలిదశ ఉద్యమ కాగడై తెలంగాణ ఆత్మాభిమానం దెబ్బతిన్న ప్రతిసారి తన నిరసన గలాన్ని వినిపిస్తూ ప్రాంతమ పదవ అనే ప్రస్తావన వచ్చినప్పుడు నిస్సందేహంగా తన పదవులను వదిలేసి తెలంగాణ ఉద్యమానికి ఊపిరి అందించినారు అన్నారు. ఇంతటి మహానుభావుడు మన పద్మశాలి ముద్దుబిడ్డ అయినందుకు గర్వపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బేతి రాములు, బింగి నరసింహులు, గుజ్జ అశోకు, మెరుగు శ్రీధర్, భోగ సంతోష్, బొంతపల్లి మధు, వెంకటేష్ ,సిద్దుల వెంకటేష్, కృష్ణ ,నాగరాజు , చందు ఉమేష్ ఆంజనేయులు, శ్రీశైలం, గణేష్ ,గిరిప్రసాద్, యాకూబ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక దొంగలుగా మారిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్..**

**చిట్యాల, తెలంగాణ పత్రిక :**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దొంగలుగా మారి అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు ఇసుక అక్రమ రవాణాపై ప్రజలను తప్పుదోవ పట్టించడాన్ని, అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఆదివారం టేకుమట్ల మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా దొంగల రాజేందర్ హాజరై



మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేస్తానని చెప్పి, దోపిడీకి సహకరిస్తున్నట్టుగా కనపడుతుందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు టేకుమట్ల మండలంతో పాటు,రాష్ట్రమంతటా అక్రమ ఇసుక రవాణాతో వేల కోట్ల ప్రజా ధనం దోచుకున్నారని తెలిపారు.నేరెళ్లలో అడ్డుపడిన దళిత కుటుంబాలను రోజుల తరబడి చిత్ర హింసలు పెట్టిన నీచపు చరిత్ర బీఆర్ఎస్ పార్టీదన్నారు.ఇప్పటికైనా అక్రమ ఇసుక దందాపై పోలీసు,రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో జిల్లా,రాష్ట్ర పార్టీ నాయకుల నేతృత్వంలో ఆందోళనను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాజుల అజయ్,బండారి సమ్మయ్య,కూర సురేందర్ రెడ్డి,శ్రీపతి రవి, అంకల స్వామి,చాట్లకోళ్ల తిరుపతి,సంధ్య ప్రభాకర్,పంజాల కుమార్ గౌడ్ శక్తి,దేశెట్టి మహేందర్,చిలుక మహేందర్,దేశెట్టి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు

**– ఒకచోట చేర్చే పండుగ బతుకమ్మ**

**హుజురాబాద్ సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)**

జమ్మికుంటలో మొదలైన బతుకమ్మ సంబరాలు తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగ రాష్ట్రవ్యాప్తంగా అంగరంగ వైభవంగా మొదలైంది. పూల పండుగగా పిలవబడే ఈ ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు ప్రజలను అలరించనున్నాయి. తొలి రోజు "ఎంగిలి పూల బతుకమ్మ"తో మహిళలు సంబరాలను ప్రారంభించారు. తంగేడు, గునుగు, బంతి వంటి పూలను జాగ్రత్తగా పేర్చి అందమైన బతుకమ్మలను తయారు చేశారు. సాయంత్రం వేళ,



బతుకమ్మలను ఒకచోట చేర్చి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. ఈ పండుగ ఆడపడుచులకు ఆనందాన్ని, ఉత్సాహాన్ని పంచిపెట్టింది. నవరాత్రుల చివరి రోజు సద్దుల



బతుకమ్మతో ఈ ఉత్సవాలు ముగుస్తాయి. రంగురంగుల పూలను పేర్చి, బతుకమ్మలను సిద్ధం చేసి, సాంప్రదాయ పాటలతో ఆడిపాడారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఆరోపణలు

**– దొడ్డి కిష్టయ్య..**

**చిట్యాల, తెలంగాణ పత్రిక :**

అభివృద్ధి చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యేపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నారని భూపాలపల్లి జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, బిజెపి పార్టీల నిరసన కార్యక్రమాలను చూస్తే నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ఓరలేకపోతున్నారని ప్రజలకు అర్థమవుతుందన్నారు. ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి స్వలాభం కోసం పార్టీ మారి నియోజవర్గానికి ఎనలేని అన్యాయం చేశారన్నారు. ఐదేళ్ల పాలనలో



శూన్యంగా పనిచేసే గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణ రావు గెలుపు పొంది, 18 గంటలు అహర్నిశలు కష్టపడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని తెలిపారు. ఇప్పటికైనా విమర్శలు మానుకొని అభివృద్ధి కోసం కలిసిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సరిగోముల సది, గుర్రం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విజయదశమి ఉత్సవం



-ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ కేశవ్ బాలిరామ్ హెడ్గేవార్..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్21 తెలంగాణ పత్రిక :

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ న్యూ బోయిన్ పల్లి ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం నేతాజీ నగర్ యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అధ్యక్షుడు టిఎన్ మురారి హాజరయ్యారు. ఈ సందర్భంగా టిఎన్ మురారి ఉత్సవంలో పాల్గొని ధ్వజ ప్రణామం చేశారు. ఈ సందర్భంగా విజయదశమి మహాత్మ్యాన్ని గురించి మురారి మాట్లాడుతూ రాష్ట్ర స్వయంసేవక్ సంఘ్ స్థాపకుడు డాక్టర్ కేశవ్ బాలిరాం హెడ్గేవార్ 1925లో ప్రారంభించిన ఈ మహోన్నత సేవా యజ్ఞం నేటికీ 100 ఏళ్ల దిశగా అడుగులు వేస్తూ సమాజంలో జాతీయ అభిమానాన్ని పెంపొందిస్తూ,యువతను సన్మార్గంలో నడిపిస్తోంది. ఇలాంటి ఉత్సవాల ద్వారా సాంస్కృతిక



విలువలు,ధర్మపరమైన ఆచారాలు, జాతీయత భావం మరింత బలపడతాయి అన్నిమురారి తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ కె.వి ఉపాధ్యాయులు ఏ.సుబ్రహ్మణ్యం,టి కేశవ రావు,బోయిన్ పల్లి స్వయం సేవకులు,ప్రాంతీయ నాయకులు, సాంఘిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు..

# జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణకు భూసేకరణ వేగవంతం చేయాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

-జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.

సంగారెడ్డి సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల కోసం అవసరమైన భూసేకరణ ను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో భూసేకరణ అంశంపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అదనపు కలెక్టర్ , మాధురి లతో కలిసి పాల్గొన్నారు. జాతీయ రహదారి పనులకు అవసరమైన భూసేకరణకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అంశాలను ఆయా జిల్లాల వారీగా చర్చించారు. భూములు కోల్పోయిన వారికి అందించాల్సిన పరిహారం, ఇప్పటికే పూర్తయిన పరిహారం చెల్లింపులు, మార్కెట్ రేటు, భూమి అప్పగించడంలో జాప్యం జరుగుతున్న చోట అందుకు గల కారణాల గురించి సీ.ఎస్ కలెక్టర్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలు, విస్తరణ పనులపై రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో, భూసేకరణ అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సీ.ఎస్ సూచించారు. ఇప్పటికే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని, అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి భూసేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు. భూసేకరణ విషయంలో నెలకొని ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, జాతీయ రహదారి సంస్థకు భూములు స్వాధీనం చేయాలని ఆదేశించారు. భూసేకరణ కోసం అవసరమైన నిధులు సిద్ధంగా ఉన్నాయని, పనులు చేపట్టేందుకు కాంట్రాక్ట్ ఏజెన్సీలు కూడా సమాయత్తం అయి ఉన్నందున భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చొరవ చూపాలని సూచించారు. ఆయా సెక్షన్ల పరిధిలో ఎంత పని




పూర్తయ్యింది, ఇంకా ఎంత మిగిలి ఉంది, ఎక్కడ పెండింగ్ ఉంది అన్నది పరిశీలన జరుపుతూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేందుకు వీలుగా అవసరమైన భూమిని సేకరించి నేషనల్ హైవే అథారిటీకి అప్పగించాలని అన్నారు. అటవీ భూముల సేకరణకు సత్వర అనుమతుల విషయంలో ప్రత్యేక చొరవ కనబర్చాలని సూచించారు. భూ సేకరణ ఇబ్బందులను అధిగమించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలు, పాఠశాలలు, ప్రభుత్వ నిబంధనలను పాటించాలని

## బోధన్ తెలంగాణ విద్యార్థి పరిషత్ ప్రెస్ మీట్

సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక)

బోధన్ పట్టణంలోని ఆదివారం రోజున టీజీవీపీ ఆధ్వర్యంలో ప్రైవేట్ భవనం లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మిసాలే నాగేష్ మట్లాడుతు రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు ఈ నెల 21 నుంచి అక్టోబరు 3 వరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు దసరా సెలవులు ప్రకటించారు. విద్యా సంస్థలు 13 రోజుల సెలవుల అనంతరం అక్టోబరు 4న బదులు పున ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే జూనియర్ కళాశాలలకు ఈ నెల 28 నుంచి అక్టోబరు 5 వరకు ఎనిమిది రోజుల దసరా సెలవులు ప్రకటించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బోధన్ పట్టణంలోని ప్రవేట్ విద్యాసంస్థలు దసరా సెలవులు ప్రకటన చేయాలి. కానీ స్టడీ క్లాసులని అదనపు క్లాసులని



విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇలా ప్రైవేట్ విద్యా సంస్థలు దసరా సెలవులలో అదనపు క్లాస్లులు నిర్వహిస్తే ప్రైవేట్ విద్యాసంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారికి కంప్లైంట్ చేయడం జరుగుతుంది , తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మిసాలే నాగేష్ అన్నారు. ప్రభుత్వం సెలవులు ప్రకటించినప్పటికీ ప్రైవేటు పాఠశాలలు ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వ నిబ్బందులను అతిక్రమిస్తే , స్థానిక తెలంగాణ విద్యార్థి పరిషత్



బోధన్ లో ఉన్న ప్రైవేటు విద్యా సంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు పిర్యాదు చేసి ప్రైవేట్ పాఠశాల విద్యా సంస్థల ముందట ధర్నా నిర్వహించి ఆ సంస్థ గుర్తింపు రద్దు అయ్యే వరకు పోరాటం కొనసగిస్తాం అని బోధన్ టీజీవీపీ డివిజన్ అధ్యక్షులు మిసాలే నాగేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బోధన్ పట్టణ కార్యదర్శి వీరేష్, మరియు పీరాజీ, ఈర్నా, కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమంలో అన్నదానం







-సామాజిక సేవలో ఆర్టీఐ కార్యకర్త మిడిసినమెట్ల సతీష్

నేరేడుచర్ల: సెప్టెంబర్ 21 తెలంగాణ పత్రిక

మహనీయుల స్ఫూర్తితో యువత సమాజ సేవలో ముందుకు రావాలని ఆర్టీఐ కార్యకర్త, జర్నలిస్ట్ మిడిసినమెట్ల సతీష్ అన్నారు. కోదాడ లో శనిగల రాధాకృష్ణ అమ్మానాన్న అనాధ ఆశ్రమం లో ఆదివారం సామాజిక కార్యకర్త ఆర్టిఐ నేరేడుచర్ల మండలం అధ్యక్షులు మిడిసినమెట్ల సతీష్, సోదరుడు వేణు తో కలిసి అనాధ పిల్లలకు మరియు పెద్దలు కు తన వంతు సహకారం తో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సామాజిక కార్యకర్త సతీష్ మాట్లాడుతూ యువత మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో తమ వంతు సహాయం చేయాలని అన్నారు. ప్రభుత్వం ఉచిత వైద్యం పేదలకు అందించాలన్నారు. యువత సామాజిక సేవలల్లో పాల్గొనాలని, పుట్టినరోజు కార్యక్రమాలు,వివిధ కార్యక్రమాలు అనాధ ఆశ్రమాలలో చేసుకుంటే పేదలకు సహాయం చేసినవారమవుతామ్మన్నారు. యువత ఈ రోజుల్లో చెడు వ్యసనాలకు దుష్ట ఆలోచన నేరాలు డ్రగ్స్ బానిస అవుతున్నారని యువత సమాజసేవ కార్యక్రమాలవైపు మరలాలని కోరారు. అనాధ ఆశ్రమాలకు ప్రభుత్వం సహకారంతో అభివృద్ధి చేసి వారికి సరైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలకి ముందుకు వచ్చి ఎవరైనా ఆశ్రమంలోని దివ్యాంగులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తే బాగుంటుందన్నారు. అన్నదాన కార్యక్రమం చేసిన మిడిసినమెట్ల బ్రదర్ కు దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆశ్రమం తరఫున అందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి సాంప్రదాయానికి పెద్ద పీట. బతుకమ్మ పండుగ.

-సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ -

కోదాడ : సెప్టెంబర్ 21 ( తెలంగాణ పత్రిక )



తెలంగాణ రాష్ట్ర సంస్కృతికి సాంప్రదాయానికి పెద్దపీట బతుకమ్మ పండుగ మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. తమ గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా బతుకమ్మ పండుగ నిర్వహిస్తున్నారు. అలాగే తమ కుటుంబం 45, సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఈ బతుకమ్మ పండుగ కార్యక్రమం లో పాల్గొంటున్నామన్నారు. ఈ సందర్భంగా మహిళలు యువతులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామంలో శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ మండపం ప్రాంగణంలో కోలాహలంగా సాంప్రదాయ పద్ధతిలో భక్తి శ్రద్ధలతో పాటలు పాడుతూ బతుకమ్మ విశిష్టత నేటి తరం యువతులకు కొత్త గా వచ్చిన కోడళ్లకు తెలుపుతూ. నేడు మొదటి రోజు అయిన ఎంగిలి పువ్వు బతుకమ్మ ను తయారు చేసి. మిగిలిన వారికి ఆదర్శంగా నిలవడం సంతోషమని ఇంకా ఈ కార్యక్రమంలో సత్యనారాయణ కుటుంబ సభ్యులు వేమూరి రమాదేవి, సోదరీమణులు కన్మంత వెంకటకుమారి దాములూరి క్రిష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21 (తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లాలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలోని పట్టణ ప్రాంతంలో, గ్రామీణ ప్రాంతాల్లో సంబరాలు ముమ్మరంగా సాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వగ్రామమైన సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదివారం గ్రామానికి చేరుకున్నారు. ఈ మేరకు గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున కవితకు ఘన స్వాగతం పలికారు. జాగృతి విభాగంలో పనిచేస్తున్న నాయకులను, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

తలకొండపల్లి మండలంలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో మమ్మద్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకురు ప్రభాకర్ రెడ్డి మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె రేణు రెడ్డి, మిన్నాల డేవిడ్, మాజీ వార్డ్ సభ్యులు ముకురాల నరేందర్ గౌడ్, మట్ట అంజయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్, శెట్టి రాజశేఖర్, మాజీ ఉపసర్పంచ్ చంద్రమౌళి, ఏదుల మచ్చేందర్, సయ్యద్ రఫిక్, వరుణ్ రాజ్ గౌడ్, శ్యామల రాహుల్, నవీన్ గౌడ్, కోళ్ల సురేష్, పవన్, అప్సర్, ఖాదర్, తదితరులు ఉన్నారు.

# తోట సాగర్ ను పరామర్శించిన కేంద్రమంత్రి బండి సంజయ్...

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 21:



బిజెపి నాయకుడు , ఏడవ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ ఇటీవల మైల్డ్ హార్ట్ స్ట్రోక్ తో అనారోగ్య బారిన పడ్డారు. ఆ సమయంలో ఢిల్లీలో ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ తోట సాగర్ అనారోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని ఫోన్లో మాట్లాడిఆందోళన చెందవద్దని , ధైర్యంగా ఉండాలని నేనున్నాననే భరోసాను తోట సాగర్ కు కల్పించారు. అయితే ఆదివారం రోజున తోట సాగర్ ఇంటికి నేరుగా కేంద్రమంత్రి బండి సంజయ్ వెళ్లి పరామర్శించారు. వారి వెంట జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , మాజి మేయర్ సునీల్ రావు , బిజెపి ఈస్ట్ జోన్ నాయకులు , హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రముఖులు , తదితరులు కార్యకర్తలు ఉన్నారు.

## ఎస్సీ ఎస్టీ పిపి దయాకర్ గౌడ్ తో సంపత్ భేటీ

నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 21, (తెలంగాణ పత్రిక)



నిజామాబాద్ కోర్టులో ఎస్సీ ఎస్టీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీపీ గా దయాకర్ గౌడ్ ఎంపికయ్యారు.. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నేత సంపత్ పీపీ దయాకర్ గౌడ్ తో భేటీ అయ్యారు.. ఎస్సీలకు న్యాయం చేకూరుస్తానని ఈ సందర్భంగా పీపీ దయాకర్ గౌడ్ తెలిపారు.. ఎస్సీలకు పేద ప్రజలకు అండగా ఉంటానని దయాకర్ గౌడ్ హామీ ఇచ్చారు.. దయాకర్ గౌడ్ కు పీపీ బాధ్యతలు తీసుకోవడం పట్ల సంపత్ హర్షం పట్ల హర్షం వ్యక్తం చేశారు.. ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసినందుకు సంపత్ ఆనందం వ్యక్తం చేశారు..

## రక్తదానం చేయండి. ప్రాణాలను కాపాడండి

-జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ దీపక్



తెలంగాణ పత్రిక, మంచిర్యాల జిల్లా ఆర్సి, సెప్టెంబర్ 21:

రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడవచ్చు అని జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక కళ్యాణ మండపంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో సొసైటీ జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా గర్భిణులకు ప్రసవ సమయంలో, రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి అత్యవసర పరిస్థితులలో, సికిల్ సెల్ తల సేమియా వ్యాధిగ్రస్తుల ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని, శరీరంలో నూతన రక్తం పెంపొంది ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సికిల్ సెల్ తల సేమియా బాధితులకు రక్తం అవసరం ఎప్పటికీ ఉంటుందని, యువత రక్తదాన శిబిరాలలో స్వచ్ఛందంగా పాల్గొని ప్రజల ప్రాణ రక్షణలో భాగస్వాములు కావాలని తెలిపారు. పోలీస్, ఇతర శాఖల వారీగా స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో రక్తదాన శిబిరాలు నిర్వహించి యూనిట్లను సేకరించి ప్రజల ప్రాణ రక్షణలో వినియోగించడం జరుగుతుందని తెలిపారు. మెగా రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేయడం అభినందనీయమని తెలిపారు. అనంతరం రక్తదాతలకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



నేరేడుచర్ల సెప్టెంబర్ 21 తెలంగాణ పత్రిక

నేరేడుచర్ల పట్టణ మరియు మండల పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలోని మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను 72 లక్షల 115 పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీ సైదులు గారు మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ పట్టణ అధ్యక్షులు నూకలసందీప్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తల సురేష్ రెడ్డి మాజి కౌన్సిలర్ రణపాంగ్ నాగయ్య పాల్వా ఎ కృష్ణమూర్తి జానల్దిన గ్రామ శాఖ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ రామకృష్ణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



నేరేడుచర్ల: సెప్టెంబర్ 21 తెలంగాణ పత్రిక

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శివాజీ నగర్ కి చెందిన ఇంజమూరి చంద్రయ్య ఇటీవల మరణించిన విషయం తెలిసి మత్స్యశాఖ అధ్యక్షులు యామిని వీరయ్య అధ్యక్షతన మత్స్యశాఖ సభ్యులు ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి,సంతాపం వ్యక్తం చేసి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ మాజీ కౌన్సిలర్ రెడపంగ నాగయ్య నందిపాటి నరసింహ కాసాని సైదులు ఇంజమూరు సైదులు,ఇంజమూర్ శ్రీను వడ్డె గాని సైదులు మృతుని కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి..... ఈ కల్వర్టు సంగతి జర చూడండి

-సిపిఐ ధనుంజయ నాయుడు సూచన

నేరేడుచర్ల: సెప్టెంబర్ 21 తెలంగాణ పత్రిక

అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ఈ కల్వర్టు గురించి జర పట్టించుకోండి అని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు మంత్రికి విన్నవించారు ఆదివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లోని జాన్ పహాడ్ రోడ్డులో పొంగిపొర్లుతున్న కల్వర్టురును సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... చిన్నపాటి వర్షానికి కూడా పొంగిపొర్లుతూ వాహనదారులతోపాటు ప్రజలను కూడా తీవ్ర ఇబ్బందులు పాలు చేస్తున్న ఈ కల్వర్టు వల్ల దక్కన్ సిమెంట్స్ లాంటి ఫ్యాక్టరీలకు వెళ్లే భారీ వాహనాలు సైతం కల్వర్టు కనిపించక ప్రమాదం పాలయ్యే



పరిస్థితి నెలకొని ఉన్నదని తక్షణమే నిధులు మంజూరు చేసి ఈ కల్వర్టును నిర్మాణం చేయాలని ఇటీవలనే జిల్లా కలెక్టర్ కూడా సందర్శించాడని అందువల్ల తమరు తక్షణం నిధులు మంజూరు చేసి ఈ కల్వర్టు నిర్మాణం చేయకపోతే ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నదన్న విషయాన్ని గమనించాలని ఆయన మంత్రికి విన్నవించారు. ఉత్తంకుమార్ రెడ్డి అంటేనే అభివృద్ధి అని అభివృద్ధి అంటేనే ఉత్తంకుమార్ రెడ్డి అనే పేరు ఈ ప్రాంత ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న మీరు ఈ చిన్న కల్వర్టు కోసం దృష్టి పెట్టాలని అలాగే స్థానిక కాంగ్రెస్ నేతలు కూడా ఈ కల్వర్టు సందర్శించి ప్రజల ఈతి బాధలను గమనించి వారి ఇబ్బందులు తొలగించేందుకు దృష్టి సారించాలని సిపిఐ పార్టీ ప్రధానంగా సూచిస్తుందని సమస్య ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి సంబంధిత అధికారులకు ప్రజాప్రతనిధులకు సిపిఐ పార్టీ సమస్య పరిష్కార కోసం కృషి చేస్తున్న విషయాన్ని అందరూ గమనించాలని ఇది ప్రజలందరి సమస్య కాబట్టి తక్షణమే స్పందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంట ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ యువజన విభాగం నాయకులు చంద మళ్ల నవీన్ మైనార్టీ విభాగం ఇన్సాఫ్ నాయకుడు ఫుల్లీ సాహెబ్ ఉన్నారు.

# ఆడబిడ్డలు బతుకమ్మను తీసుకెళ్లేది ఎలా

-బురద మయంగా రోడ్లు
-మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యమే కారణం.
-తెలంగాణలో ఆడబిడ్డల అతిపెద్ద ఆత్మగౌరవ పండుగ బతుకమ్మ పండుగ.
-భద్రపద మాంసం అమావాస్య నుంచి మొదలై 9రోజుల ఘనమైన పండగ సింగిడి పూల పండగ.
-రెండు రోజుల వ్యవధిలోని చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా పండుగ.
-తెలంగాణ రాష్ట్ర పుష్పం తంగేడు పువ్వు.
-మన రాష్ట్ర పక్షి పాలపిట్ట.
-భారతదేశంలో తెలంగాణ బతుకమ్మ సాంప్రదాయానికి ప్రత్యేక గౌరవం.
-మన తెలంగాణకు ఇంతటి విశిష్టత ఉంది.
- తెలంగాణ ఆత్మగౌరవన్ని దెబ్బతీసేలా అధికారుల నిర్లక్ష్యదోరణి.
-కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం

నర్సంపేట సెప్టెంబర్ 21 తెలంగాణ పత్రిక

నర్సంపేట మున్సిపాలిటీ.1వ వార్డు పరిధిలోనీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమాన్ ప్రధాన రహదారి పై నిలిచిన వర్షపు నీరు..తెలంగాణ రాష్ట్ర పుష్పం తంగేడు పువ్వు భద్రపద మాస అమావాస్య నుంచి మొదలు మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బతుకమ్మ ఆడేందుకు.. మహిళలు అక్క చెల్లెలు అధిక సంఖ్యలో రావడం జరుగుతుంది... తెలంగాణలో ఆడబిడ్డల ఆత్మగౌరవ అతిపెద్ద పండుగ బతుకమ్మ ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభం , బతుకమ్మ అంటే ప్రకృతి పండుగ పువ్వు లాంటి ఆడబిడ్డలు పకృతి ఒడిలో పూసిన పూలతో చేసుకునే సంబరం బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ తెలంగాణ సమాజం సంబరంగా జరుపుకునే పండుగల్లో ప్రముఖమైనది బతుకమ్మ పండుగ ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన



సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది ఈ పండుగ బతుకమ్మ పండుగను భద్ర పద మాసం అమావాస్య నుంచి మొదలై 9 రోజులపాటు జరుపుకుంటారు సద్దుల బతుకమ్మ పండుగ తోడుగా, రెండు రోజుల అవధిలోనే దసరా పండుగ జరుపుకుంటాం.దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. ఈ పండుగలో, 9 రాత్రుల నవరాత్రుల తర్వాత వచ్చే పదవ రోజున, అమ్మవారు దుర్గారాధన పూర్తవుతుంది, ఇది మహిషాసుర మర్దినిగా మహిషాసురుడిని ఓడించినందుకు గౌరవిస్తుంది. అలాగే, రాముడు రావణుడిని ఓడించడం కూడా దసరాలో ముఖ్యమైంది. దసరా రోజున రావణ, కుంభకర్ణ, మేఘనాథుల దిష్టిబొమ్మలను తగలబెడతారు, ఇది చెడును నాశనం చేసేందుకు చిహ్నంగా ఉంటుంది. ఇంత పెద్ద రాష్ట్ర పండుగకు ప్రతి గ్రామాలలో అలాగే మున్సిపాలిటీ వార్డులలో పండుగ 10 రోజుల ముందే రోడ్డు వీధి లైట్లు బతుకమ్మ ఆట స్థలం శుభ్రపరచి పండుగ సందడి తలపిస్తాయి, అటువంటిది నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ఒకటో వార్డు లో బురదమయంతో మారిన రోడ్లు మున్సిపాలిటీ అధికారికి ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం శూన్యం, ఇప్పటికైనా అధికారులు స్పందించి బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు ఇబ్బంది కలగకుండా చూడాలని మున్సిపాలిటీ కౌన్సిలర్ దేవజు తిరుమల సదానందం వేడుకుంటున్నారు.

# ఈ డబ్లు ఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలి

-తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి

ఆత్మకూరు సెప్టెంబర్ 21, (తెలంగాణ పత్రిక ):

అక్టోబర్ నెలలో వరంగల్ పట్టణంలో జరిగే అగ్రకుల పేదల సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రెడ్డిసంఘం రాష్ట్ర అధ్య క్షులు గోపు జై పాల్ రెడ్డి అన్నారు ఆత్మకూరు గ్రామ రెడ్డి ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కేంద్రం లో గ్రామ శాఖ అధ్య క్షులు వంగాల భగవాన్ రెడ్డి అధ్యక్షత జరగగా ముఖ్య అతిథి గా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘ అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి, మాట్లాడుతూ ఓ సి లు అందరూ ఐక్యంగా ఉండాలని, ఓసి ఉద్యమాల ద్వారానే మన



హక్కులను కాపాడుకోగలుగుతామని, మన పోరాటాల ఫలితంగా సాధించుకున్న 10% ఈ డబ్లు ఎస్ రిజర్వేషన్లపై జరుగుతున్న కుట్రలను తిప్పి కొట్టాలని, ఈ డబ్లు ఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలనే సమస్యలపై అక్టోబర్ నెలలో రెండవ వారం వరంగల్ పట్టణంలో అగ్రకుల పేదల సదస్సు జరిపి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిద్దామని కావున ఈ సమావేశానికి ఓసి కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి రెడ్డి సంఘం మండల అధ్యక్షులు రేగూరి సంపత్ రెడ్డి నాయకులు బి మల్లా రెడ్డి ఆర్ సుధాకర్ రెడ్డి కే విజేందర్ రెడ్డి జిన్నా భూపాల్ రెడ్డి రేగూరి జై పాల్ రెడ్డి జనార్దన్ రెడ్డి ఎర్ర తిరుపతి రెడ్డి జై పాల్ రెడ్డి దొనపాటి మల్లా రెడ్డి పలకల బుచ్చి రెడ్డి బి రమణ రెడ్డి సత్యనారాయణ రెడ్డి రేగూరి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు గ్రామ అధ్యక్ష కార్యదర్శులు వంగాల భగవాన్ రెడ్డి కట్కూరి విజేందర్ రెడ్డి లను రాష్ట్ర అధ్యక్షులు గోపు జై పాల్ రెడ్డి సన్మానించారు.

# రోడ్డుపైన ఉన్న ఇసుక మట్టిని శ్రమదానం చేసిన యువ సబర్మతి సభ్యులు







గొల్లపల్లి సెప్టెంబర్ 21 తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద కొద్ది రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు రోడ్డుకు ఇరువైపులా నల్లగుట్ట ప్రాంతం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు డ్రైనేజీ నిర్మాణం ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీల్లో మట్టి కూడుకపోయి ఉండడంతో డ్రైనేజీలోకి మట్టి నిండి, గుట్ట నుంచి వచ్చే వరద నీరు డ్రైనేజీ గుండా వెళ్ళక రోడ్డుపైనే ప్రవహిస్తూ వరద తాకిడికి ఇసుకమేటలు వేయడంతో వచ్చి పోయే వాహనదారులకు, పాదాచారులకు ప్రమాదాలు జరిగి ఆస్పత్రుల పాలయ్యారు ఎన్ని ప్రమాదాలు జరిగిన ఆర్ అండ్ బి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ చూసి చూడనట్టుగా వ్యవహరించారు. దీంతో యువ సబర్మతి యూత్ సభ్యులు స్వయంగా ముందుకు వచ్చి శ్రమదానం చేసి ఇసుక మేటలు వేసిన ఇసుకను తొలగించడం చేపట్టారు. ఇప్పటికైనా అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి డ్రైనేజీ గుండా వర్షపు నీరు వెళ్లే విధంగా గ్రామపంచాయతీ కార్యదర్శి చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.